APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | గురువారం | 25 డిసెంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 108 | పేజీలు : 12 | వెల : 5/-



వణికిస్తున్న చలి 2లో..



నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా 2లో..

## డీజీపీ నియామకంపై సవాల్



- శివధర్‌రెడ్డి నియామకం చెల్లదంటూ సోషల్ వర్కర్ దావా
- ప్రభుత్వ ఉత్తర్వుల రద్దుకు హైకోర్టు నిరాకరణ
- జాబితాను యూపీఎస్సీకి సమర్పించాలని ఆదేశం
- తదుపరి విచారణ జనవరి 20కి వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్- నీలగిరివార్త :** రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. రెండు వారాల్లోగా డీజీపీల ప్యానెల్ లిస్టును యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)కి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా డీజీపీ ఎంపిక ఉండాలని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ప్యానెల్ లిస్టును యూపీఎస్సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో తదుపరి

మిగతా 2వ పేజీలో..

## ఇస్రో.. హిస్టరీ

- మరో మైలురాయిని అందుకున్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ
- బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం
- అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామన్న ఇస్రో చైర్మన్



**హైదరాబాద్ -నీలగిరివార్త :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరో మైలురాయిని చేరింది. శ్రీహరి కోటలో బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం అయ్యింది. అమెరికాకు చెందిన భారీ కమ్యూనికేషన్ శాటిలైట్ బ్లూ బర్డ్ బ్లాక్-2ను ఈ రాకెట్ విజయవంతంగా నింగిలోకి తీసుకెళ్లింది. తొలిసారిగా ఇంతటి భారీ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపింది. కేవలం 15 నిమిషాల్లోనే బ్లూబర్డ్ ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో ఈ ప్రయోగం నిర్వహించింది. ప్రపంచంలో ఎక్కడి నుంచైనా 4.జి, 5జి సేవలను బ్లూ బార్డ్ బ్లాక్-2 అందించనుంది. ఎల్‌వీఎం 3 రాకెట్ సిరీస్‌లో ఇది 9వ ప్రయోగం. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ నారాయణన్ మాట్లాడుతూ బాహుబలి ప్రయోగం విజయవంతమైందన్నారు. ఎల్‌వీఎం ప్రయోగాల్లో సంపూర్ణ విజయాలు సాధిస్తున్నామని తెలిపారు. అతి తక్కువ సమయంలో రాకెట్ రూపొందించి విజయవంతం చేశామన్నారు. అమెరికన్ కస్టమర్ కోసం ప్రయోగం చేపట్టామని చెప్పారు. ప్రపంచంలో అత్యుత్తమ ప్రయోగాల్లో ఇది ఒకటన్నారు. 34 దేశాలకు ఇస్రో

మిగతా 2వ పేజీలో..



### బాప్‌రే.. యాప్!

- యాప్ సక్సెస్ అయ్యిందన్న మరునాడే వెతలు
- చల్లటి చలిలో యూరియా కోసం క్యూలు
- నర్సింహులపేట మండలంలో రైతులకు కష్టాలు

2లో..



### ఎఐ సాయంతో హైటెక్ కాపీయింగ్

- ఎట్టకేలకు పట్టుబడ్డ ఇద్దరు యువకులు
- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

2లో..



### గుజరాత్ నుంచి హైదరాబాద్‌కు..

- పిల్లలను తీసుకు వచ్చి అక్రమంగా విక్రయం
- 20మంది ముఠా సభ్యులను పట్టుకున్నాం
- మాదాపూర్ డీసీపీ రితు రాజ్ వెల్లడి

2లో..

## కేంద్రం నిధులిస్తే.. పంచాయతీలకు

- మార్చిలోగా 3వేల కోట్లు తీసుకొస్తానన్న సీఎం రేవంత్
- పంచాయతీలకు 10లక్షలు, 5లక్షలు నజరానా ప్రకటన
- నేరుగా విడుదల చేస్తానని ముఖ్యమంత్రి ప్రకటన
- గ్రామాల అభివృద్ధికి నడుం బిగించాలని పిలుపు
- గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని సూచన
- కేంద్రం నుంచి మార్చిలోగా 3వేల కోట్లు వస్తాయని వెల్లడి
- కొడంగల్‌లో సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో రేవంత్ వెల్లడి



**మహబూబ్‌నగర్- నీలగిరివార్త :** గ్రామాల అభివృద్ధికి కొత్త సర్పంచ్‌లు తమ వంతుగా కృషి చేయాలని, వారికి ప్రభుత్వం తోడ్పాటుగా ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గం పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. సర్పంచ్‌లకు శుభవార్త చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని చెప్పారు. పెద్ద గ్రామాలకు రూ.10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ. 5లక్షలు చొప్పున ఇస్తామన్నారు. సర్పంచ్‌లకు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద నిధులు ఇస్తామని సీఎం తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు సంబంధం లేకుండా నిధులు ఇస్తామని తెలిపారు. అలాగే గ్రామాల్లో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తాని సీఎం ప్రకటించారు. కేంద్రం నుంచి 3వేల కోట్లు రావాల్సి ఉందని, మార్చిలోగా వాటిని తెచ్చే బాధ్యత తనదని, వాటిని నేరుగా గ్రామాలకు అందచేస్తామని అన్నారు. ఈ నిధులతో గ్రామాల్లో పనులు మొదలు పెట్టాలన్నారు. మీ సహకారం వల్లే నేను ఇంతటివాడిని అయ్యాను. 2009 నుంచి నన్ను మీ భుజాలపై మోశారు. కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతా. గ్రామాలు బాగుంటేనే దేశం

మిగతా 2వ పేజీలో..

### కిందిస్థాయి నుంచి వచ్చి సిఎం అయ్యా

- నేనున్నంత కాలం.. ఎవరినీ అధికారంలోకి రానివ్వను!
- రాష్ట్రంలో బిఆర్ఎస్, కెసిఆర్ ఇక గత చరిత్రే
- నన్నూ..నా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టినా పట్టించుకోలే
- కేసులు పెట్టి జైలుకు తోసినా లాభం లేదని మిన్నకున్నా
- నా జీవితంలో చాలామందిని చూసా..గుర్తుంచుకో
- కొడంగల్ సభలో ఘాటు వ్యాఖ్యలు చేసిన రేవంత్

2లో..

## నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక నికృష్టపు మాటలు

- రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా చలనం లేని సిఎం
- ఎక్స్ వేదికగా మండిపడ్డ కెటిఆర్



**హైదరాబాద్ - నీలగిరివార్త :** 2028లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కోస్గి సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ మండిపడ్డారు. నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక నికృష్టపు మాటలు మాట్లాడుతున్నారని 'ఎక్స్' వేదికగా ధ్వజమెత్తారు. 'జల హక్కులను కాపాడటం రేవంత్‌రెడ్డికి చేతకాదు. పాలమూరు ప్రాజెక్టు గొంతుకోసి.. సొంత జిల్లానే దగా చేస్తున్నారు. తెలంగాణ సోయి లేని.. రాష్ట్ర ప్రయోజనాలు రక్షించలేని వ్యక్తి రేవంత్‌రెడ్డి. శాసన సభలో.. జనసభలో ప్రతి చోటా కాంగ్రెస్ జలద్రోహాన్ని ఎండగడతాం. జనం అన్నీ గమనిస్తున్నారు.. సందర్భం వచ్చినప్పుడు తొక్కి నారతీస్తారు' అని కేటీఆర్ అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో 750 మందికి పైగా రైతులు మరణించినా సీఎం రేవంత్ రెడ్డికి కనీసం చీమ కుట్టినట్టు కూడా లేదని కేటీఆర్ విమర్శించారు. పంట కొనే దిక్కులేక కొనుగోలు కేంద్రం వద్దే జమ్మన్న అనే రైతు గుండెపోటుతో కుప్పకూలి మరణించడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. గద్వాల జిల్లా మానవపాడు మండలంలోని కలుకుంట్ల మొక్కజొన్న కేంద్రం వద్ద జరిగిన ఈ ఘటనకు పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిదే అని చెప్పారు. నాలుగు రోజులుగా పడిగాపులు పడుతున్నా కూడా మొక్కజొన్న పంట కొనకుండా

మిగతా 2వ పేజీలో..

## పంచాయితీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

- లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక



**కరీంనగర్- నీలగిరివార్త :** గ్రామ పంచాయతీలకు నెలరోజుల్లోగా నిధులు విడుదల చేయాలని.. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. రెండేళ్లుగా రాష్ట్రంలోని పంచాయతీలకు నిధులు ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ పంచాయితీలకు ఇచ్చిన నిధులన్నీ కేంద్రానివే అని స్పష్టం చేశారు. పంచాయతీలకు ఇచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల

మిగతా 2వ పేజీలో..

## పిల్లాడి ప్రాణం తీసిన పెన్సిల్

- ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకన్‌గూడెంలో ఘటన
- గొంతులో గుచ్చుకుని యూకేజీ విద్యార్థి మృతి
- పరిగెడుతుండగా చోటుచేసుకున్న ప్రమాదం
- గ్రామంలో అలుముకున్న తీవ్ర విషాదం
- కన్నీరుమున్నీరుగా విలపించిన కుటుంబ సభ్యులు, బంధువులు



2లో..



## పేదలకు నాణ్యమైన వైద్యంలో రాజీలేదు

- పిపిపి విధానం దేశవ్యాప్తంగా అమలవుతోంది
- అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు స్పష్టీకరణ

**అమరావతి - నీలగిరివార్త :** పేదలకునాణ్యమైన వైద్యంలో రాజీ లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖపైసమీక్ష నిర్వహించిన సీఎం పీపీపీ విధానంపై ముందుకేనని తేల్చి చెప్పారు. తప్పుడు

మిగతా 2వ పేజీలో..

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారు

- రేవంత్ రెడ్డి ఊరూరా ప్రచారం చేసినా ఫలితం రాలే
- బిఆర్ఎస్ సర్పంచ్‌ల అభినందనలో హరీష్ రావు



**మెదక్- నీలగిరివార్త :** సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ దెబ్బకు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలంటేనే గడగడ వణుకుతున్నడని మాజీ మంత్రి హరీశ్ రావు ఎద్దేవా చేశారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన నర్సపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గెలిచిన వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. రేవంత్‌రెడ్డిని ఏకిపారేశారు. 'సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన వారికి నా పక్షాన, బీఆర్ఎస్ పార్టీ పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు. ఈ గెలుపు మామూలు గెలుపు కాదు, అద్భుతమైన గెలుపు. ఓటమి భయంతో రేవంత్‌రెడ్డి కాలికి బలపం కట్టుకుని తిరిగినా ఫలితం దక్కలేదు. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రచారం చేయరు. కానీ ఓడిపోతామనే భయంతో రేవంత్‌రెడ్డి ఊరూరు తిరిగిండు. 'అందిరికీ బతుకమ్మ చీరలు ఇచ్చిన, ఆ చీరలు కట్టుకుని వచ్చి కాంగ్రెపోళ్లకు ఓటేయాలె' చిల్లర మాటలు మాట్లాడిండు. అయినా కూడా కాంగ్రెస్ పార్టీ భంగపడింది. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి 90 శాతం, వీలైతే 100శాతం విజయాలు దక్కాలి. కానీ కాంగ్రెస్‌కు 64 శాతం ఫలితాలే వచ్చాయి. కాంగ్రెస్ 6వేల సర్పంచ్ పదవులు గెలిస్తే, బీఆర్ఎస్ 4 వేల సర్పంచ్ పదవులు గెలుచుకుంది' అన్నారు. 'బీఆర్ఎస్ హయాంలో 32 జిల్లాపరిషత్‌లు మనమే గెలిచినం. 10 డీసీసీబీలు, 10 డీసీఎంఎస్‌లు ఉంటే వంద శాతం మనమే

మిగతా 2వ పేజీలో..

## ఎఐ సాయంతో హైటెక్ కాపీయంగ్

- ఎట్టకేలకు పట్టుబడ్డ ఇద్దరు యువకులు
- ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన



**హైదరాబాద్- నీలగిరివార్త** : ఎఐ సాయంతో నకలు కొట్టబోయి దొరికిన ఓ యువకుడి వ్యవహారం ఆలస్యంగా వెలుగుచూసింది. ఈ ఘటన గత ఆదివారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరిగింది. సెంట్రల్ యూనివర్సిటీ నాన్- టీచింగ్ విభాగంలో జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగ నియామకాల కోసం ఇటీవల నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఈ మేరకు ఈ నెల 21వ తేదీన యూనివర్సిటీ క్యాంపస్‌లో రాత పరీక్ష నిర్వహించారు. హర్యానాకి చెందిన అనిల్ (30) పరీక్ష రాస్తున్న సమయంలో అతని చెవిలో ఉన్న బ్లూటూత్ డివైస్ నుంచి పదేపదే బీప్ సౌండ్ రావడంతో ఇన్విజిలేటర్‌కు అనుమానం వచ్చి వెంటనే తనిఖీ చేశారు.ఆ సోదాలో అనిల్ షర్ట్‌కు అమర్చిన స్కానర్ డివైస్ బయటపడింది. అనిల్ క్వశ్చన్ పేపర్‌ను ఆ స్కానర్ ద్వారా స్కాన్ చేసి, బాత్‌రూంకు వెళ్లి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో సమాధానాలు తెలుసుకుని, చెవిలో ఉన్న బ్లూటూత్ ద్వారా వాటిని వింటూ జవాబులు రాస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనతో అప్రమత్తమైన యూనివర్సిటీ అధికారులు పరీక్ష హాలులోని ఇతర అభ్యర్థులను కూడా నిశితంగా పరిశీలించారు. హర్యానాకు చెందిన మరో యువకుడు సతీష్ కూడా ఇదే తరహాలో హైటెక్ పద్ధతిలో కాపీ చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్న వర్సిటీ అధికారులు, గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. హెచ్‌సీయూ రిజిస్ట్రార్ దేవేష్ నిగమ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు.

## పిల్లాడి ప్రాణం తీసిన పెన్సిల్

- ఖమ్మం జిల్లా నాయకన్‌గూడెంలో ఘటన
- గొంతులో గుచ్చుకుని యూకేజీ విద్యార్థి మృతి
- పరిగెడుతుండగా చోటుచేసుకున్న ప్రమాదం

**ఖమ్మం- నీలగిరివార్త :** తను రాసుకునే పెన్సిల్ విద్యార్థి ప్రాణం తీసింది. ఈ ఘటన ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెంలో బుధవారం జరిగింది. విహార్ (6) స్థానిక ప్రైవేటు పాఠశాలలో యూకేజీ చదువుతున్నాడు. బుధవారం మధ్యాహ్నం పాఠశాల విరామ సమయంలో మూత్రశాలకు వెళ్లి తిరిగి పరుగెత్తుకుంటూ తరగతి గదికి వస్తుండగా.. అదుపు తప్పి కింద పడిపోయాడు. అదే సమయంలో చిన్నారి చేతిలో ఉన్న పెన్సిల్ గొంతులో గుచ్చుకుంది. దీంతో తీవ్ర రక్తస్రావం కావడంతో 108 వాహనంలో కూసుమంచి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే విద్యార్థి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. చిన్నారి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## యాప్ సక్సెస్ అయ్యిందన్న మరునాడే వెతలు

- నర్సింహులపేట మండలంలో రైతులకు కష్టాలు

**వరంగల్- నీలగిరివార్త :** యూరియా యాప్ సక్సెస్ అని ప్రకటించుకున్న ప్రభుత్వానికి సవాల్ విసిరేలా రైతులు మళ్లీ క్యూ కట్టారు. యూరియా కోసం బారులు తీరారు. ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టిన యాప్ విజయవంతం అయ్యిందని ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. మరునాడే రైతుల అగచాట్లు కనిపించాయి. యాప్‌తో పంపిణీ ఇప్పుడు లేదనడంతో బుధవారం నర్సింహులు పేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన పీఏసీఎస్ కార్యాలయాలకు 1150 బస్తాలు యూరియా వచ్చాయి. విషయం తెలుసుకున్న 500 మందికి పైగా రైతులు చలికి వణుకుతూ యూరియా కోసం బారులు తీరారు. క్యూలైన్ల వద్ద తోపుతాట జరగడంతో పలువురు రైతులు కిందపడ్డారు. విషయం తెలుసుకున్న ఎస్సై మాలోతు సురేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసి ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశారు. ఒక్కో రైతుకు పంటల ఆధారంగా యూరియాను పంపిణీ చేశారు. కొంతమందికి యూరియా రాకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు.

## గుజరాత్ నుంచి తీసుకు వచ్చి పిల్లల విక్రయం

**20మంది ముఠా సభ్యులను పట్టుకున్న మాదాపూర్ పోలీసులు**

**హైదరాబాద్-నీలగిరివార్త :** చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడు తున్న ముఠాను మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు అరెస్టు చేశారు. వివరాలను మాదాపూర్ డీసీపీ రితు రాజ్ మీడియా సమావేశంలో వెల్లడించారు. గుజరాత్ నుంచి చిన్నారులను తీసుకొచ్చి హైదరాబాద్, మంచిర్యాలలో విక్రయించారు. దాదాపు 20 మంది ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నాం. ముఠాలో సృష్టి ఫెర్టిలిటీ కేసుకు సంబంధించిన నిందితులు ఉన్నట్టు గుర్తించాం. సృష్టి కేసులో బెయిల్‌పై వచ్చి చిన్నారులను విక్రయిస్తున్నారు. ఒక్కో చిన్నారిని రూ.4లక్షల నుంచి రూ.5 లక్షలకు విక్రయిస్తున్నట్టు దర్యాప్తులో తేలిందని డీసీపీ తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పిల్లలను తెచ్చి అమ్ముతున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లో దాదాపు 15 మంది పిల్లలను అమ్మిన ముఠాను సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు పట్టుకున్నారు. పక్కా ప్రణాళికతో శిశువులను విక్రయిస్తున్న 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరంతా నగరంలోని ఎనిమిది ఆస్పత్రులకు ఏజెంట్లుగా పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ముఠా నుంచి ఇద్దరు బాలలను ఎస్వోటీ పోలీసులు కాపాడారు. అంతేకాకుండా ఒక్కొక్క శిశువు అమ్మకం వెనకాల 15 లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు పోలీసుల విచారణలో బయటపడింది.

## వణికిస్తున్న చలి

**హైదరాబాద్- నీలగిరివార్త** : తెలుగు రాష్ట్రాలను చలి పులి భయపెడుతోంది. ఎముకలు కొరికే చలితో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వైరల్ రోగాలు పెచ్చు మీరి విలయతాండవం చేస్తున్నాయి. జలుబు, దగ్గు, జ్వరాలతో జనం అల్లాడిపోతున్నారు. రాత్రి పూట పరిస్థితి దారుణంగా తయారు అవుతోంది. ఉష్ణోగ్రతలు అత్యల్పంగా 3 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతున్నాయి. రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. మరో రెండు, మూడు రోజులు అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని వెల్లడించింది.

## నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా

**ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్**

**హైదరాబాద్- నీలగిరివార్త** : తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. మిగతా ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎవరు, ఏ పార్టీలో ఉన్నారో తనకు తెలియదని వ్యాఖ్యానించారు. 'నేను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ గెలుస్తుంది. జీహెచ్‌ఎంసీలో కాంగ్రెస్, ఎంఐఎం కలిపి మొత్తం 300 డివిజన్లు గెలుస్తాయి. గ్రేటర్ హైదరాబాద్ అంతటా ప్రచారం చేస్తా.. కాంగ్రెస్ పథకాలను వివరిస్తా అని దానం నాగేందర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో గెలిచిన 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు దిశగా గులాబీ పార్టీ పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దానం నాగేందర్ మాత్రం తాను కాంగ్రెస్‌లో ఉన్నానని ఒప్పుకున్నారు.

# కింది నుంచి వచ్చి సీఎం అయ్యా..

- నేనున్నంత కాలం.. ఎవరినీ అధికారంలోకి రానివ్వను!
- రాష్ట్రంలో బిఆర్ఎస్, కెసిఆర్ ఇక గత చరిత్రే
- నన్నూ..నా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టినా పట్టించుకోలే
- కేసులు పెట్టి జైలుకు తోసినా లాభం లేదని మిన్నకున్నా
- నా జీవితంలో చాలామందిని చూసా..
- కొడంగల్ సభలో రేవంత్ ఘాటు వ్యాఖ్యలు



**మహబూబ్‌నగర్- నీలగిరివార్త :**

తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం కేసీఆర్, ఆయన కుటుంబానికి అధికారం దక్కనివ్వనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శపథం చేశారు. మంత్రిగా, కేంద్రమంత్రిగా, సిఎంగా పదేళ్లు పనిచేసిన కెసిఆర్ నాలుగు మంచి మాటలు చెప్పకుండా తోలు తీస్తానంటూ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. నీలాగా తిట్టుడు మొదలు పెడితే తట్టుకోలేవు కెసిఆర్ అంటూ హెచ్చరికలు చేశారు. నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన సర్పంచ్‌ల సన్మాన సభలో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'రెండేళ్ల తర్వాత కేసీఆర్ బయటకు వచ్చి తోలు తీస్తానంటున్నారు. కేసీఆర్‌వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు. గతంలో నన్ను, నా కుటుంబాన్ని ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టారు. పగ సాధించడం మొదలుపెడితే రాష్ట్రానికి నష్టం జరుగుతుందని వదిలిపెట్టా. నేను ప్రమాణం చేసినప్పుడే కూలబడ్డారు.. ఇంతకంటే పెద్ద శిక్ష ఇంకేం ఉంటుంది. ఫాంహౌస్‌ను కేసీఆర్ బందీఖానాగా మార్చుకుని చుట్టూ పోలీసులున్నారు. చర్లపల్లికైనా, చంచల్‌గూడ జైలుకు పంపినా అదే పరిస్థితి ఉంటుంది కదా. నన్ను గెలకవద్దు.. మర్యాదగా ఉండదని మాట్లాడటం లేదు. నల్లమల నుంచి వచ్చి జడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ తర్వాత సీఎం అయ్యా అంటూ ఘాటైన విమర్శలు చేశారు. పాలమూరు రంగారెడ్డి, ఎస్ఎల్‌బిసి వంటి ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడవని విమర్శించారు. స్థిరాస్తి వ్యాపారం దందా చేస్తున్నానని కేసీఆర్ ఆరోపిస్తున్నారు. ఇదేం పాస్‌పోర్టు బ్రోకర్ వ్యవహారం కాదు. దుబాయ్ పంపుతామని ఎవరినీ మోసం చేయలేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారంతో రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. మరో వైపు.. హైదరాబాద్‌లో స్థిరాస్తి వ్యాపారం పడిపోయిందని కేటీఆర్ చెబుతున్నారు. కక్ష సాధింపు రాజకీయాలు చేయం.. ఎవరి పాపాన వారు పోతారని వదిలేశాం. మైకు ముందుకు రావట్లేదు.. దాక్కున్నానని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. నువ్వెంత.. నీ స్థాయి ఎంత? తండ్రి పేరు చెప్పుకొని బతుకుతున్నావు. ఏపీలో చదువుకున్న కేటీఆర్‌కు తెలంగాణ గురించి ఏం తెలుసు? మా ఊరికొస్తావా? మీ ఊరికి రావాలా? ఎవరు భయపడుతున్నారో తెలుస్తుంది. గజ్వేల్‌లో లక్షలాది మంది కార్యకర్తలతో నిరసన చేపడితో పాతాళానికి వెళ్లారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 119 సీట్లు అయితే.. 2/3 వంతు మెజార్టీతో 80కి పైగా సీట్లతో మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం. ఒకవేళ 153 సీట్లయితే.. 100కి పైగా స్థానాల్లో విజయం సాధించి రెండో సారి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు రాసి పెట్టుకోండి.. ఇదే నా సవాల్. అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## కేంద్రం నిధులిస్తే.. పంచాయతీలకు

మొదటిపేజీ తరువాయి..

బాగుంటుంది. గ్రామాల్లో వివక్ష లేకుండా పరిపాలన సాగాలి. పార్టీలు.. పంతాలకు పోకుండా కలిసికట్టుగా పనిచేయాలి. గ్రామాల అభివృద్ధికి పాటుపడేలా సర్పంచ్‌లు ఉండాలి. ప్రజలకు ఉన్నతమైన, నాణ్యమైన సేవలు అందించాలి. పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివృద్ధి కావాలని నూతన సర్పంచ్‌లకు సీఎం రేవంత్ సూచించారు. నూతన సంవత్సరంలో గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పంచాయతీలకు యథావిధిగా వచ్చే నిధులు కాకుండా చిన్న గ్రామాలకు రూ.5లక్షలు, పెద్ద గ్రామాలకు రూ.10లక్షలు చొప్పున ముఖ్యమంత్రి నిధి నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టు కునేందుకు గ్రామాల్లో సదుపాయాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచ్‌లకు సూచించారు. గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు ఉపయోగించాలన్నారు.కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. ప్రతి గ్రామం, తండాకు రోడ్లు పూర్తి చేస్తాం. గుడి, బడి, తాగునీరు, పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు అందిస్తాం. నిరుద్యోగుల కోసం ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తాం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు.. గ్రామాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రజా సేవ చేయాలి. దేశ



పునాదులు గ్రామాల్లో ఉన్నాయని గాంధీజీ చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. పేదలకు పథకాలు చేరినప్పుడే నిజమైన పాలన అందుబాటులోకి వస్తుంది. కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా నిలబెట్టిన నాయకులను అభినందిస్తున్నా. ఇక్కడి సమస్యల పరిష్కారానికి మా సోదరుడు తిరుపతిరెడ్డిని అందుబాటులో ఉంచా. ఎన్నికలు ముగిశాయి.. ఇక ఎలాంటి రాజకీయాలు లేవు. ఎన్నికల్లో పోటీ చేసినప్పుడే పార్టీలు, పంథాలు ఉండాలి. రాష్ట్రానికి నాయకత్వ వహిస్తున్న మనం అందరినీ కలుపుకొని పోదాం అని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో ఎలాంటి సమస్యలు ఉండకూడదని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

## డీజీపీ నియామకంపై సవాల్

మొదటిపేజీ తరువాయి..

విచారణను జనవరి 20వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ నియామకాన్ని హైదరాబాద్‌కు చెందిన సోషల్ వర్కర్ టి. మధన్ గోపాల్ రావు హైకోర్టులో సవాల్ చేశారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ప్రభుత్వం జారీ చేసిన డీజీపీ నియామక ఉత్తర్వులు 2018 నాటి సుప్రీంకోర్టు జారీ చేసిన గైడ్ లైన్స్‌కు పూర్తి వ్యతిరేకమంటూ పిటిషనర్ వ్యక్తిగతం హాజరై ఈ కేసును హైకోర్టులో వాదించారు. డీజీపీ పదవి విరమణకు కనీసం 3 నెలల ముందుగానే యూపీఎస్సీకి రాష్ట్ర ప్రభుత్వం డీజీపీ భర్తీ వివరాలను సమర్పించాల్సి ఉందన్నారు. అర్హులైన ఐపీఎస్ అధికారుల జాబితాను యూపీఎస్సీకి పంపడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దాంతో శాశ్వత నియామక ప్రక్రియ ఆగిందని వివరించారు. అనంతరం ఈ పిటిషన్‌పై హైకోర్టు పలుమార్లు విచారణ జరిపింది. తాజాగా డీజీపీ నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది.



## ఇస్రో.. హిస్టరీ

మొదటిపేజీ తరువాయి..

సేవలందిస్తోందని అన్నారు. గగన్‌యాన్ కోసం ఈ ప్రయోగం మరింత ఆత్మవిశ్వాసం కలిగిస్తోందని తెలిపారు. ఇస్రోపై అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామని ఇస్రో చైర్మన్ తెలిపారు.ఈ ప్రయోగం ఇస్రోకి చారిత్రాత్మకమైన విజయమన్నారు. వాణిజ్య ప్రయోగాలలో మరోసారి సత్తా చాటామని తెలిపారు. అత్యంత కీలకమైన ఈ ప్రయోగం 52 రోజుల్లోనే సిద్ధం చేసి ప్రయోగం చేపట్టామని చెప్పారు. మన శాస్త్రవేత్తల సమిష్టి విజయం.. ఎల్‌వీఎం 3 -ఎం6 రాకెట్ ప్రయోగం అని చెప్పుకొచ్చారు. ఈ ప్రయోగ విజయం తమకు అత్యంత ధైర్యాన్ని కల్పించిందన్నారు. ఎల్‌వీఎం ప్రయోగాలలో ఈ ప్రయోగం మూడవ వాణిజ్య ప్రయోగమని వెల్లడించారు. ఎల్‌వీఎం రాకెట్లనే చంద్రయాన్ 4,5కు ఉపయోగిస్తున్నామన్నారు.భవిష్యత్తులో మానవ రహిత ప్రయోగాలని చేపట్టబోతున్నామని ప్రకటించారు. వాణిజ్య ప్రయోగ ఒప్పందాలు పూర్తయిన వెంటనే వరస వాణిజ్య ప్రయోగాలని చేపడుతున్నామన్నారు. భవిష్యత్తులో నావిగేషన్ ప్రయోగాలు,అంతరిక్షంలో స్పేస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఇస్రో చైర్మన్ నారాయణన్ పేర్కొన్నారు.

## పేదలకు నాణ్యమైన వైద్యంలో రాజీలేదు

మొదటిపేజీ తరువాయి..

ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. కేంద్రం మార్గదర్శకాల మేరకు వీజీఎఫ్‌కు నిర్ణయం తీసుకున్నామన్నారు. వీజీఎఫ్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 30 శాతం చొప్పున ఆర్థిక మద్దతు ఉంటుందని తెలిపారు. టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీల వ్యవహారం కూటమి సర్కార్, వైసీపీ మధ్య తీవ్రమైన యుద్ధానికే తెరలేపింది.. పీపీపీ మోడ్‌ను వ్యతిరేకిస్తూ వైసీపీ పెద్ద ఎత్తున ఆందోళన, నిరసన కార్యక్రమాలు నిర్వహించి.. చివరకు కోటికి పైగా సంతకాలను గవర్నర్‌కు అందజేసిన విషయం విదితమే కాగా.. ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా నిర్మించనున్న మెడికల్ కాలేజీల టెండర్ల ప్రక్రియపై సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో వైద్య విద్య, వైద్య మౌలిక సదుపాయాల కల్పన విషయంలో వెనక్కి తగ్గేదే లేదని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. టెండర్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అంతేకాదు, బిడ్డర్స్‌తో నేరుగా సంప్రదింపులు జరపాలన్న సూచన కూడా చేశారు. ఆదోని మెడికల్ కాలేజీ విషయంలో ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం ఖరారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కాలేజీ నిర్మాణం త్వరగా ప్రారంభమయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా పీపీపీ విధానం విజయవంతంగా అమలులో ఉందని గుర్తుచేసిన చంద్రబాబు ఏపీలో కూడా మెడికల్ కాలేజీలను అదే విధానంలో నిర్మించి, ప్రజలకు భారంలేకుండా మెరుగైన వైద్య విద్య అందిస్తామని తెలిపారు. మెడికల్ కాలేజీల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధిలో కీలకం. ఇందులో రాజీ లేదు. ఆలస్యం లేకుండా ముందుకు వెళ్లాలి అని తేల్చి చెప్పారు సీఎం చంద్రబాబు నాయుడు.. సీఎం వ్యాఖ్యలతో టెండర్ల ప్రక్రియ మరింత వేగం పుంజుకునే అవకాశం కనిపిస్తోంది. వైద్య రంగ విస్తరణలో ప్రభుత్వం దూకుడుగా ముందుకెళ్తుందన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారు

మొదటిపేజీ తరువాయి..

గెలిచినం. సర్పంచ్ ఎన్నికల్లో 80 నుంచి 90 శాతం మనమే గెలిచినం. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా 35 నుంచి 40 శాతం బీఆర్ఎస్ సర్పంచ్‌లను గెలిపించింండ్రు ప్రజలు. కాంగ్రెసోళ్లు పైసలు పంచి, సారా పంచి, గూండాగిరి చేసినా గూడా బీఆర్ఎస్ పార్టీనుంచి 4వేల మంది సర్పంచ్‌లుగా గెలువడం మామూలు విషయం కాదు.రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ లేదు సచ్చిపోయింది అంటడు. కానీ నిద్రల గూడా బీఆర్ఎస్ పార్టీ గురించే కలువరిస్తడు. బీఆర్ఎస్ పార్టీ పేరు తీయకుండా, కేసీఆర్ పేరు తీయకుండా ఎప్పుడన్న మాట్లడుతడా రేవంత్‌రెడ్డి..? మల్ల మీదికెళ్లి మేకపోతు గాంభీర్యం. ఓసారి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..ఇగ బీఆర్ఎస్ పని అయిపోయింది. ఇక నుంచి ఆ పార్టీ విత్తనం కూడా మొలకెత్తనియ్యను అని శపథం చేసిండు. కానీ ఇప్పుడు రేవంత్‌రెడ్డి గుండెల నుంచి 4 వేల మంది బీఆర్ఎస్ సర్పంచులు మొలకెత్తిండ్రు' అని వ్యాఖ్యానించారు. 'నీకు దమ్ముంటే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టు. కారు గుర్తులేని సర్పంచ్ ఎన్నికలల్లనే 4 వేల మంది గెలిచిండ్రు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెడితే అండ్ల కారు గుర్తు ఉంటది. కారు గుర్తు అంటే కేసీఆర్ గుర్తు. జనం కారు గుర్తు మీద ఓట్లు గుద్దిగుద్ది సంపుతరు నిన్ను ఏమనుకుంటున్నవో. కారు గుర్తు ఉండే ఎన్నికలు పెట్టాలంటే కాంగ్రెస్ పార్టీకి భయం పట్టుకుంది. ఎన్నికలంటేనే రేవం త్‌రెడ్డి గడగడ వణుకుతున్నడు' అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.

## పంచాయితీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి..

కోడ్ రాకముందే.. నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. ఇటీవల తెలంగాణలో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక గ్రామ పంచాయతీలను గెలుచుకుంది. గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు.. మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అయితే ఈ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్.. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదీకాక.. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు సర్కార్ కసరత్తు చేస్తుంది. వీటిని సంక్రాంతి పండగ వెళ్లిన తర్వాత చేపట్టాలని భావిస్తుంది. ఒకవేళ ఈ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే.. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఇది నిధుల విడుదలకు అడ్డంకిగా మారుతోంది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక నికృష్టపు మాటలు

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ సర్కారు అన్నదాత నిండు ప్రాణాన్ని బలితీసుకుందన్నారు. ఓ వైపు పెట్టుబడి సాయం అందక అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, మరోవైపు భారీ వర్షాలతో పంట నష్టపోయినా కూడా కనీసం పరిహారం అందక కౌలు రైతులు సైతం బలవన్మరణాలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఇంకోవైపు పనికిరాని యాప్‌లతో యూరియా అందక అన్నదాతలు మళ్లీ ఈ సీజన్‌లోనూ అష్టకష్టాలు పడుతున్నారన్నారు. దేళ్లపాటు సంతోషంగా సాగిన సాగును కన్నీటి సేద్యంగా మార్చి.. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టిన ఈ పాపం ఊరికే పోదని చెప్పారు. కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు పడుతున్న రైతుల కష్టాలు తీర్చేందుకు ఇప్పటికైనా రేవంత్ సర్కార్ మొద్దు నిద్ర వీడాలని అన్నారు. ముఖ్యమంత్రి నిర్వాకంతో ఇవాళ గుండె పగిలి మరణించిన జమ్మన్న కుటుంబానికి రూ.25లక్షల పరిహారం అందిచాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
గురువారం
25.12.2025

## తెలుగు రాష్ట్రాల్లో చలి కొరికేస్తోంది

**- రాత్రిపూట గణనీయంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు**

హైదరాబాద్,డిసెంబర్24 నీలగిరివార్త

తెలుగు రాష్ట్రాలను చలి పులి భయపెడుతోంది. ఎముకలు కొరికే చలితో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వైరల్ రోగాలు పెచ్చు మీరి విలయతాండవం చేస్తున్నాయి. జలుబు, దగ్గు, జ్వరాలతో జనం అల్లాడిపోతున్నారు. రాత్రి పూట పరిస్థితి దారుణంగా తయారు అవుతోంది. ఉష్ణోగ్రతలు అత్యల్పంగా 3 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతున్నాయి. రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. మరో రెండు, మూడు రోజులు అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని వెల్లడించింది. తెలంగాణలోని అదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్ధిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ నెల 26వ తేదీ వరకు పలు జిల్లాల్లో 5 నుంచి 10 డిగ్రీల సెల్సియస్ మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని తెలిపింది. గత కొన్ని రోజుల నుంచి హైదరాబాద్‌లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి.

# 300 కోట్ల సిఎస్సార్ నిధుల దవాఖాన కు

# డాక్టర్ కిషన్ రావు పేరు పెట్టాలి

- మేధావుల ఫోరమ్ కన్వీనర్ సీనియర్ జర్నలిస్ట్ కస్బాశంకర్రావు
- దివంగత డాక్టర్ కిషన్ రావు పేరు పెట్టి, విగ్రహం ఏర్పాటు చేయాలి
- డాక్టర్ కిషన్ రావు యాదిలో పటాన్ చెరువు300 కోట్లసిఎస్ఆర్ దవాఖానా
- రాజకీయ మార్పుల దృష్ట్యా కేసీఆర్ ఎన్నికలలో ఓటమి
- రేవంత్ రెడ్డి అధికారంలోకి రావటంతో
- స్వార్థపూరిత ఆలోచనలకు శ్రీకారం

చెన్నూరిఅన్వేషి
(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

అది1978 -1980 దేశంలో ఎమర్జెన్సీ రోజులను మర్చిపోతున్న చీకటి రోజులు ఇప్పటి తరానికి తెలియదు చెప్పకతప్పదని మేధావుల ఫోరం కన్వీనర్ కస్బాశంకర్రావు తెలిపారు అప్పుడే మెదక్ పార్లమెంట్"కు జరిగిన లోక్ సభఎన్నికలలోకాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి,గెలిచి ప్రధానమంత్రి అయిన ఇందిరాగాంధీ ఆంధ్రులకుబహుమానం గా ఆసియా ఖండంలోని అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతం పటాన్ చెరువు ప్రాంతాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు అప్పటి ఇందిరాగాంధీ కేంద్ర ప్రభుత్వం ప్రకటనతోజాతీయ,అంతర్జాతీయంగా ఎన్నోబహుళజాతి కంపెనీలు ఏర్పాటు కావడం ఈ ప్రాంత ప్రజలందరికీ తెలిసిన విషయమని కస్బా శంకర్రావు అన్నారు కేంద్ర ప్రభుత్వం పరిశ్రమలకు ఇచ్చే రాయితీల వల్ల పేరు మోసిన ఎన్నోబహుళజాతి కంపెనీలు బీహెచ్ఈఎల్ బీడీఎల్ ఓడీఎల్ డీడీఎఫ్ హెచ్ఎఫ్ఎల్ హిందుస్థాన్ ఫ్లోరో కార్బైన్స్ (అతి పెద్ద ప్రమాదకర పరిశ్రమ), రిలయన్స్, అంబుజా పెట్రోల్ కెమికల్స్, ఏపీ స్కూటర్స్ సీకో గడియారాల,(ఆల్విన్) కంపెనీ,హెచ్ ఎఎల్,( ఆరిస్టో ) కెమికల్స్, అఖిల్ ఫార్మా, స్టాండర్డ్ ఆర్గానిక్స్ (ఎస్ఓఎల్) గ్రూప్స్, బయోలాజికల్ కెమికల్స్, ప్రతాప్ స్టీల్, నాగార్జున స్టీల్స్, విద్యుత్ స్టీల్, రుద్రారం లో మూగ జీవులను చంపి, వాటి మాంసాన్ని ఎగుమతులు చేసే అంతర్జాతీయ అల్కాబీర్ పరిశ్రమ సిజాకి, ఏషియన్ పెయింట్స్, నోవాపాన్, లాంటి ఎన్నో పరిశ్రమలు పటాన్ చెరువు పారిశ్రామిక ప్రాంతంలో ఏర్పాటు కావడంతో ఒక్కసారిగా పటాన్ చెరువు ప్రాంతం అంతర్జాతీయ దేశాల పఠములో మినీ ఇండియా గా పేరు తెచ్చుకొని విరాజిల్లుతున్న రోజులని అన్నారు ఉపాధి, విద్య అవకాశాలు, వృత్తి అవకాశాలు, పటాన్ చెరువు పారిశ్రామిక ప్రాంతాలలో కేంద్రీకృతం కావడంతో దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు ఉద్యోగ,ఉపాధిరీత్యా పటాన్ చెరువు ప్రాంతానికివలస వచ్చి, స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకోవడంతో, ప్రాంతం మొత్తం విభిన్నమతాల,భాషల,కులాల రకాల వస్త్రధారణలతో పటాన్ చెరువు పారిశ్రామిక ప్రాంతం మినీ ఇండియా గా" ఏర్పడి భిన్నత్వంలో ఏకత్వంగా పారిశ్రామిక ప్రాంతం అంతర్జాతీయ గుర్తింపు తెచ్చుకుని,శాంతిభద్రతల సమస్యలు రాకుండా సోదర, సోదరీ భావాలతో కలిసి జీవించడంతో పరిశ్రమల పెట్టుబడి దారులకు భరోసా రావడం, అందుకు తగ్గట్టు కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చి, పరిశ్రమల పెట్టుబడిదారులకు కావలసినభూమి, విద్యుత్తు, నీరు లాంటి రాయితీలు ఇవ్వడంతో పటాన్ చెరువు ప్రాంతం లో పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పడి, ఉత్పత్తులు ప్రారంభించడంతో పటాన్ చెరువు పారిశ్రామిక ప్రాంతం మొత్తం జనవాసాలతో కిక్కిరిసిపోయి, కిటకిట లాడుతున్నప్రాంతంగా పటాన్ చెరువు కు అంతర్జాతీయ గుర్తింపు రావడం హర్షించదగ్గ పరిణామం ఐనప్పటికీ, ప్రమాదకర కాలుష్యం వెదజల్లే రసాయన పరిశ్రమలు సైతం పఠాన్ చెరువు పారిశ్రామిక ప్రాంతంలో నెలకొల్పి,రాత్రివేళలలో భయంకర విష వాయువులువదులుతూ,పారిశ్రామిక ప్రాంతాల ప్రజలఆరోగ్య సమస్యలు ప్రశ్నార్థకం అయ్యే పరిస్థితులు రావడందురదృష్టకరమని కస్బాశంకర్రావు అన్నారు.ఇతర దేశాల ప్రజలు తమదేశాలకు హానికరమైన పరిశ్రమలు అని వాటిని తిరస్కరించిన రసాయన పరిశ్రమలు పటాన్ చెరువు పారిశ్రామిక ప్రాంతాలలో నెలకొల్పడం తో, భయంకర రసాయన పరిశ్రమలు వెదజల్లే వ్యర్థాల వల్ల ప్రాంతాలలోని కుంటలు, చెరువులు కాలుష్య వ్యర్థ రసాయనాలతో నిండి పోయి, రైతుల వ్యవసాయానికి, త్రాగునీటికి ఆధారమైన నక్క వాగు కాలుష్య రసాయన జలాలతో నిండి, విష వాగుగా తయారయ్యింది. నక్క వాగు లోని నీటిని, విషజలాలుగా తయారైన చెరువుల, కుంటలనీటిని మూగజీవాలు త్రాగి వేలకొద్ది మూగజీవాలు, చేపలు చనిపోవడంసర్వసాధారణం అయింది. పారిశ్రామిక ప్రాంతాలలోని ప్రజలు ఒకవైపు విష వాయువులను పీల్చడంతో, రెండవ వైపు కలుషిత త్రాగునీరు త్రాగడంతో ప్రజలకు అతి భయంకరమైన చర్మ వ్యాధులతో పాటు శ్వాసకోస వ్యాధులు ఏర్పడి వైద్యశాస్త్రానికే అంతుచిక్కని రోగాల బాధనపడి ప్రజలు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్న రోజులవి. వృత్తి రీత్యా డాక్టర్ అయిన డాక్టర్ కిషన్ రావు పటాన్ చెరువులో లో స్థానికంగా ఉంటూ "ఉషా క్లినిక్" పేరుతో చిన్న ప్రైవేట్ హాస్పటల్ నడిపిస్తూ ప్రజలకు వైద్య సేవలను అందిస్తున్న సమయం లో భయంకర రోగాల పారిన పడిన ప్రజలు పెద్ద ఎత్తున వైద్య సహాయం కొరకు డాక్టర్ కిషన్ రావు ను ఆశ్రయించడంతో అసలు నిజాలు బయటకు రావడంతో వీటన్నిటికీ మూల సూత్రం భయంకరమైన రసాయనవ్యర్థాల్ని, విష వాయులను వెదజల్లే రసాయన పరిశ్రమలును మూసివేయడమే సరైన పరిష్కారమని మార్గమని భావించి, ఉత్తర భారత సామాజికసేవ కార్యకర్త మేధాపాట్కర్, పర్యావరణవేత్త నిజాంకాలేజ్ ప్రొఫెసర్ కే.పురుషోత్తం రెడ్డి ఇతర పర్యావరణ వేత్తలతో మరియు పటాన్ చెరువు పారిశ్రామిక ప్రాంతాలలోని కాలుష్య బాధిత గ్రామాల ప్రజలతో కలిసి, భయంకరమైన జల, వాయు కాలుష్యాలను వెదజల్లే రసాయన పరిశ్రమలు మూసివేయాలని, బాధిత రైతు కుటుంబాలకు న్యాయం అందించాలని ప్రజలతో కలిసి" కాలుష్య వ్యతిరేక పోరాట సమితిని ఏర్పాటు చేసి, ఎన్నో చారిత్రక ముఖమైన ఉద్యమాలు నిర్వహించి, పోలీసుల లాఠీ దెబ్బలకు గురై, అరెస్టులు అయ్యి, జైలు జీవితం గడిపిన డాక్టర్ కిషన్ రావు ఒక్కసారిగా ప్రపంచ దేశాల పర్యావరణవేత్తల సరసన ప్రపంచ దేశాల ప్రజల నోటీసులో మన డాక్టర్ కిషన్ రావు చేరడం మనకు ప్రపంచ ఖ్యాతి దక్కడం గొప్ప వరంగా భావించాలి. ప్రపంచ దేశాలు పటాన్ చెరువు వైపు చూసే విధంగా వినూత్నంగా ఎన్నో పోరాటాలు చేసి, కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాల కళ్ళు తెరిపించినప్పటికీ అప్పటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమల యాజమాన్యల తాయులాలకు తలవగ్గి, పరిశ్రమల యాజమాన్యాలకు అండగా నిలవడంతో దిక్కు తోచని స్థితిలో డాక్టర్ కిషన్ రావు భారత సుప్రీంకోర్టు ధర్మసనాన్ని ఆశ్రయించి, బాధితుల పక్షాన సుప్రీంకోర్టులో కేసు వేసి పారిశ్రామిక బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని పలుమార్లు విన్నవించడంతో సుప్రీంకోర్టు ధర్మాసనం లోతుగా ఆలోచించి ఎంతవరకు ఇందులో నిజా నిజాలు ఉన్నాయని తెలుసుకోవడానికి 12 మంది సుప్రీంకోర్టు న్యాయవాదుల బృందంతో "నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసి" ఢిల్లీ నుంచి పటాన్ చెరువు పారిశ్రామిక ప్రాంతాలలోని కాలుష్య గ్రామాలను పర్యటించి ప్రజలను ప్రత్యక్షంగా కలిసి వివరాలు అడిగి తెలుసుకుని ప్రాంతాలలోని చెరువులో కుంటలను పరిశీలించి,"శాంపిల్స్" ను తీసుకొని సుప్రీంకోర్టు న్యాయవాదుల బృందం ధర్మాసనానికి నిజ నిర్ధారణ కమిటీ రిపోర్టును అందివ్వడంతో సుప్రీంకోర్టు ధర్మసనం భయంకరమైన నిజాలను చూసి, కాలుష్యం వెదజల్లే రసాయన పరిశ్రమల యజమానులపై కన్నెర్ర చేసి వెంటనే కాలుష్యపాధిత, ప్రాంతాల కుటుంబాల రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రసాయన పరిశ్రమల యాజమాన్యాలను ఆదేశించడంతో "567 కోట్ల సీఎస్ఆర్ నిధులను మద్రాస్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టులో డిపాజిట్ చేయాలని ఆదేశించడంతో అట్టి నిధులను రసాయన పరిశ్రమ యజమానులు డిపాజిట్ చేయడంతో డాక్టర్ కిషన్ రావు సాధించిన మొదటి విజయంగా చూడవచ్చు. అంతేకాకుండా పారిశ్రామిక ప్రాంతాలలోని చెరువులు, కుంటలు కాలుష్యం జలాలతో, స్వచ్ఛమైన తాగునీరు కాలుష్య బారిన పడడంతో అట్టి పారిశ్రామిక ప్రాంతాల ప్రజలకు ఉచిత స్వచ్ఛమైన మంజీరా మీరు పారిశ్రామిక ప్రాంత యాజమాన్యాలు అందివ్వాలని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశించడం తో ఇప్పటికీ పారిశ్రామిక ప్రాంత, గ్రామాల ప్రజలు ఉచిత మంచినీరు త్రాగుతున్నారు అంటే దానికి కారణం డాక్టర్ కిషన్ రావు పుణ్యం అన్న విషయం మనం గుర్తించాలని మద్రాస్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టులో డిపాజిట్ అయిన 567 కోట్ల సి ఎస్ ఆర్ నిధుల నుంచి బాధితుల రైతు కుటుంబాలకు చెక్కులు ఇప్పించిన ఘనత డాక్టర్ కిషన్ రావు దని అప్పటి ఉమ్మడి మెదక్ జిల్లా, ఇప్పటి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ దగ్గర వందల కోట్ల సిఎస్ఆర్ నిధులు నిల్వ ఉండడంతో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పెద్ద మనసుతో పటాన్ చెరువు పారిశ్రామిక ప్రాంతాల ప్రజానీకానికి సిఎస్ఆర్ నిధులను ఆయా ప్రాంతాల ప్రజలకు ఖర్చు చేయాలనే ఉద్దేశంతో 300 కోట్లతో సిఎస్ఆర్ నిధుల సూపర్ స్పెషాలిటీ దవాఖానను ఏర్పాటు చేయాలని నిర్ణయించి , శంకుస్థాపన చేయడం జరిగిందని మేధావులఫోరం కన్వీనర్ కస్బాశంకర్రావు వివరించారు











### రేవంత్ రెడ్డి అధికారంలోకి రావటంతో స్వార్థపూరితఆలోచనలకు శ్రీకారం

రాజకీయ మార్పుల దృష్ట్యా కేసీఆర్ ఎన్నికలలో ఓడిపోవడం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం పూర్తి అవ్వడం, అతి తొందరలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తో ప్రారంభోత్సవం చేసేందుకు సిద్ధంగా ఉన్న ఇట్టి పెద్ద దవఖానకు పెద్దాయన డాక్టర్ కిషన్ రావు పేరు పెట్టాలని పారిశ్రామిక ప్రాంతం మేధావులు, స్థానికులు, పౌర సమాజం, డాక్టర్ కిషన్ రావు పేరుతో పాటు, నిలువెత్తు డాక్టర్ కిషన్ రావు విగ్రహ ఏర్పాటును చేయాలని పటాన్ చెరువులో "నూతన పెద్ద దవాఖాన పెద్దాయన డాక్టర్ దివంగత కిషన్ రావు పేరు పెట్టి నిలువెత్తు విగ్రహ ఏర్పాటు చేస్తే డాక్టర్ కిషన్ రావుకు మనము నిజమైన నివాళి అర్పించిన వాళ్ళం అవుతామని, పర్యావరణ ప్రేమికులు, కాలుష్య వ్యతిరేక పోరాట ఉద్యమం లో పాల్గొన్న మేధావులు, ప్రజాస్వామిక వాదులు, డాక్టర్ కిషన్ రావు వల్ల లబ్ది పొందిన, పారిశ్రామిక ప్రాంత గ్రామాల రైతు కుటుంబాలు, 7 అసెంబ్లీ నియోజకవర్గాలపై ప్రభావం చూపే డాక్టర్ కిషన్ రావు పేరు అనివార్యమని ప్రభుత్వం భావించి సత్వరమే పటాన్ చెరువులో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న 300 కోట్ల సిఎస్ఆర్ నిధుల దవాఖానాకు డాక్టర్ కిషన్ రావు పేరు పెట్టి, నిలువెత్తు విగ్ర ప్రతిష్ట చేస్తేనే పర్యావరణ ప్రేమికులకు, కాలుష్యం వ్యతిరేక పోరాట ఉద్యమ కారులకు సరియైన న్యాయం ప్రభుత్వం చేసినట్టు అవుతున్నదని ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారని ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం డాక్టర్ కిషన్ రావు పేరు పైన, సమాలోచనచేసి న్యాయ సమ్మతమైన ధర్మసమ్మతమైన విశయంగా భావించి, డాక్టర్ కిషన్ రావు ఆశయాలను, పేరును ముందుకు తీసుకుపోయే దానిలో ప్రభుత్వపరంగా నిర్ణయం తీసుకోవాలని ముక్తకంఠంతో పారిశ్రామిక ప్రాంత ప్రజలు సీఎం రేవంత్ రెడ్డిని కోరుతూ, హాస్పటల్ కు డాక్టర్ కిషన్ రావు పేరు పెట్టాలని ప్రజల నుంచి మంచి స్పందన వస్తుండడం గుర్తించాలని.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే స్పందించి డాక్టర్ కిషన్ రావు పేరు నూతన దవాఖానకు పెట్టినట్లయితే పటాన్ చెరువు నియోజకవర్గం ఆనుకొని ఉన్న 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో డాక్టర్ కిషన్ రావు పేరు ప్రభావం ఉన్నదని కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి వెంటనే సమాలోచనలు చేసి, నూతన దవాఖానాకు డాక్టర్ కిషన్ రావు పేరు పెట్టాలని పటాన్ చెరువు పారిశ్రామిక ప్రాంత ప్రజలు ముక్తకంఠంతో అభ్యర్థిస్తున్నారని ప్రభుత్వానికి మేధావుల ఫోరం కన్వీనర్ కస్బాశంకర్రావు ప్రభుత్వాన్ని కోరారు.

## మౌనమునిమాజీప్రధాని పీవీనరసింహా రావువర్ధంతిసందర్భంగాఘననివాళి

- తెలంగాణబ్రాహ్మణసంఘసమాఖ్య రాష్ట్రఅధ్యక్షులుపోచంపల్లి రమణారావు
- పీవీస్మారకంగాచేపట్టినపనులుపూర్తి - కాకపోవటంఆశ్చర్యకర పరిణామం
- బ్రాహ్మణసంఘసమాఖ్యవర్కింగ్ - ప్రెసిడెంట్ చెన్నూరిలక్ష్మీనరసింహరావు
- నాగోల్ లోపీవీవిగ్రహంవద్ద బ్రాహ్మణ - సంఘసమాఖ్యనేతలఘననివాళులు

ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త

మౌనముని,తెలంగాణలోజన్మించి దేశానికిప్రధానమంత్రిఅయిరాష్ట్ర కీర్తి ప్రతిష్టలుచాటిచెప్పిన గొప్పవ్యక్తి పీవీ నరసింహారావుఅని ఆయనచేపట్టిన సంస్కరణలుసంక్షోభంలోఉన్న భారత ఆర్థిక వ్యవస్థను కాపాడిన నాయకుడు అలాంటి వ్యక్తి పేరిట తక్షణమే ఒక జిల్లాలనుఏర్పాటు చేయాలని అదే ఆయనకుఘనమైన నివాళి అని తెలంగాణ బ్రాహ్మణసంఘ సమాఖ్య రాష్ట్రఅధ్యక్షులుపోచంపల్లి రమణారావు అన్నారు. నగరంలోని నాగోల్ లోఉన్న పీవీ నరసింహారావు విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరిలక్ష్మీనరసింహారావు మాట్లాడుతూపీవీనరసింహారావు స్మారకంగా తలపెట్టిన పనులు కాంగ్రెస్ ప్రభుత్వంలోకూడా పూర్తి కాకపోవడం ఆశ్చర్యకరపరిణామమని,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి లక్ష్మీ నరసింహారావు ఆవేదన చెందారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరిట ఆయన జన్మించిన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర గ్రామంలో చేపట్టిన పీవీ విజ్ఞాన వేదిక పనులు నిధులకొరత కారణంగా అసంపూర్తిగా మిగిలిపోయాయని కాంగ్రెస్ తరపున ప్రధానమంత్రి పదవిని చేపట్టిన పీవీ పట్ల ఆ పార్టీ వివక్ష చూపిందని తెలంగాణకు చెందిన పీవీకి తాము తగిన గౌరవం కల్పిస్తామంటూ 2021 లో పీవీ నరసింహారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారని అందులో భాగంగా పీవీ స్వగ్రామం వంగర అభివృద్ధి చేస్తామని విజ్ఞాన వేదికను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు కానీ ఈ అభివృద్ధి పనుల కోసం గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 15 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసింది కానీ నిధులు కొన్ని విడుదల చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోక పోవటంపట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఆయన పేరును ఒక జిల్లాకు పీవీ పేరు పెట్టాలని ఉపాధ్యక్షుడుదేవులపల్లి రంగారావు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు చెన్నూరి రాధాకిషన్ రావు రాష్ట్ర కోశాధికారి వూరె ప్రసాదరావు రాష్ట్ర ఉపకోశాధికారి కూడా రాజేశ్వరరావు సహాయ కార్యదర్శి దేవులపల్లి అశోక్ కుమార్ అక్కిరాజు దుర్గాప్రసాద్ గంప రామారావు ప్రచార కార్యదర్శి గూడ జయరామరావు సంయుక్త కార్యదర్శి మల్యాల వెంకటేశ్వరరావు తాతాచార్యులు అనిల్ కుమార్ తదితర బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ఇంకెంత మంది ప్రాణాలు పోతే షాద్‌నగర్ చౌరస్తా విస్తీర్ణం చేస్తారు

- మా ప్రాణాలను కాపాడండి మహాప్రభూ..
- ఫ్లాప్ కార్డులతో వినూత్న నిరసన చేపట్టిన స్థానిక వాసి రాము..

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

**24/12/2025**

మా ప్రాణాలను కాపాడండి మహాప్రభూ.. షాద్‌నగర్ చౌరస్తాను వెంటనే విస్తీర్ణం చేయండి అంటూ చౌరస్తాలో సామాన్యుడు రాము వినూత్న రీతిలో ఫ్లాప్ కార్డులతో నిరసనకు దిగారు. లక్షల సంఖ్యలో వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉండే షాద్‌నగర్ ప్రధాన చౌరస్తా ప్రమాదాలకు అడ్డాగా మారింది. ఈ చౌరస్తా వద్ద ఇప్పటివరకు పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటు చేసుకున్నాయి. గతంలో ఇదే ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి- కూతురు మృతి చెందిన ఘటన ప్రజలను కలిచివేసింది. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి చౌరస్తా విస్తీర్ణం చేయాలని రాము డిమాండ్ చేశారు. ఇప్పటివరకు మున్సిపల్ అధికారులకు ఐదు సార్లు ఫిర్యాదు చేశాను. ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి కూడా సమస్యను తీసుకెళ్లాను. కానీ ఫలితం మాత్రం శూన్యం. కోర్టు వివాదాలు ఉన్నాయంటూ తప్పించుకుంటున్నారు. ప్రజల ప్రాణాలు పోతున్నా అధికారుల్లో చలనం కనిపించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. చౌరస్తా వద్ద రోడ్డు విస్తీర్ణం, స్పీడ్ బ్రేకర్లు, సిగ్నల్స్, డివైడర్లు సరైన రీతిలో ఏర్పాటు చేయకపోవడం వల్లే ఈ దుర్ఘటనలు జరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకొని, మరిన్ని ప్రాణాలు పోకుండా విస్తరణ చేపట్టి ప్రజల రవాణా భద్రతను కాపాడాలని షాద్‌నగర్ ప్రజలు గళమెత్తుతున్నారు..




# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

## - చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పామెన భీమ్ భారత్

**కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరుతున్నారని చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ అన్నారు.**
**రుద్రారం గ్రామంలో పురాతనమైన శ్రీ శ్రీ సంగమేశ్వర ఆలయా పునర్నిర్మాణ దేవాలయం కి శంకుస్థాపన చేసిన చల్ల నరసింహ రెడ్డి తో పాటుగా భీమ్ భరత్ ప్రత్యేక పూజలు చేసి శంకుస్థాపన చేశారు.**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

షాబాద్ మండలం రుద్రారం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి మరియు గ్రామ మాజీ సర్పంచ్ స్వర్ణలత సతీష్ కుమార్ బిఆర్ఎస్ విలేజ్ యూత్ ప్రెసిడెంట్ కావాలి రమేష్ ముదిరాజ్ గారితో సహా గ్రామ నాయకులు 100 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు భీమ్ భరత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి రంగా రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్ల నరసింహా రెడ్డి వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు జరుగుతున్న అభివృద్ధి చూసి ఆకర్షితులవుతున్నారు అన్నారు కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచిస్తూ ... . పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీకి అండగా ఉన్న కార్యకర్తలు కడుపులో పెట్టుకొని చూసుకుంటామని అన్నారు. పార్టీలోకి వస్తున్న నాయకులు ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులు గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయం చేసుకుంటూ పార్టీ కోసం పనిచేయాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొ న్న టీ పి సి సి కార్యదర్శులు రామ్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , టీ పి సి సి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ అశ్వాక్ అలీ , జిల్లా ప్రధాన కార్యదర్శి భార్గవ్ రామ్ , చేవెళ్ళ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంట రెడ్డి , షాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య , మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బాల కృష్ణ రెడ్డి , మండల నూతన పాలక వర్గం సర్పంచ్ లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీరామ్ రెడ్డి , మద్దూరు మల్లేష్ , సహా జిల్లా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు...



# సురేందర్ రెడ్డి అకాల మరణం పట్ల తీవ్ర విచారణ వ్యక్తం చేసిన మధుయాష్కి గౌడ్

- నాగోల్ స్నేహపురి కాలనీలోని వారి నివాసంలో కుటుంబ సభ్యులకు పరామర్శ..

**ఎల్బీనగర్ నీలగిరి వార్త :**

కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతుల సురేందర్ రెడ్డి అకాల మరణం పట్ల టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సురేందర్ రెడ్డి మరణ వార్త తెలుసుకున్న మధుయాష్కి బుధవారం నాగోల్ స్నేహపురి కాలనీలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సురేందర్ రెడ్డి గారి తల్లి లక్ష్మీదేవి , సతీమణి ఉమాదేవి, కుమారుడు దీక్షిత్ రెడ్డి లను ఓదార్చి ధైర్యం చెప్పారు. సురేందర్ రెడ్డి మరణం కుటుంబానికి తీరనిలోటని ఆయన పేర్కొన్నారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కాంగ్రెస్ పార్టీకి సురేందర్ రెడ్డి అందించిన సేవలు మర్చిపోలేనివని, ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. పార్టీ అన్ని విధాలుగా వారి కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొత్తపేట డివిజన్ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్ , బి.ఎన్.రెడ్డి నగర్, వనస్థలిపురం డివిజన్ల అధ్యక్షులు మకుటం సదాశివుడు కుట్ల నరసింహా యాదవ్ , మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు స్వర్ణ మాధవి , నాయకులు కొండోజు శ్రీనివాస్, శ్రీనాథ్, ఉరిపక్క రవికుమార్, రిజ్వాన్, సాములేటి సాయి, అజీజ్ తదితరులు ఉన్నారు.



# కొండమల్లేపల్లి సర్పంచ్ యుగంధర్ రెడ్డి గారికి సన్మానం

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

కొండమల్లేపల్లి లోని భరత్ నగర్ కాలనీ వారి ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి నూతన సర్పంచ్ పసునూరి యుగంధర్ రెడ్డి గారికి, ఉప సర్పంచ్ కోడిదల పద్మా వెంకటయ్య, అలాగే వార్డు మెంబర్ బత్తుల మమత విజయ్ గారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన సర్పంచిగా ఎన్నికైన పసునూరు యుగంధర్ రెడ్డి గారు మాట్లాడుతూ కొండమల్లేపల్లి ప్రజలు మరియు అలాగే నా విజయంలో పాలుపంచుకున్న భరత్ నగర్ కాలనీ వాసులందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అలాగే మీరందరూ నాపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు నేను మల్లేపల్లి గ్రామపంచాయతీ ను అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల యాదగిరి, ఊటుకూరి శ్రీనివాస్ రెడ్డి, కర్నాటి శ్రీనివాస్, ఈదయ్య, శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, కాలనీ వాస్తవ్యులు అందరూ పాల్గొన్నారు.



# అనాధ చిన్నారుల వృద్ధాశ్రమంలో పండ్లు బిస్కెట్లు భోజనం పంపిణీ

**నాగార్జునసాగర్ దేవరకొండ నీలగిరి వార్త**

నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నెల్లికలు గ్రామానికి చెందిన యుగేందర్ చారి జన్మదినం బుధవారం స్నేహితులు శ్రేయోభిలాషులు సమక్షంలో ఘనంగా జరిగింది . ఈ జన్మదిన కార్యక్రమానికి నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నెల్లికలు గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ హాజరైనారు ఈ సందర్భంగా కొత్తపేట కుట్లూరు లో గల ఆశ్రమంలోని చిన్నారులకు పండ్లు బిస్కెట్లు వృద్ధులకు భోజనాన్ని అందించారు. ఈ సందర్భంగా నెల్లికలు సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆశ్రమంలోని విద్యార్థి చిన్నారులకు వృద్ధులకు చారి జన్మదినం సందర్భంగా పండ్లు భోజనాన్ని అందించడం చాలా గొప్ప విషయమని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఐదవవార్డు సభ్యుడు పూల శ్రీకాంత్, ఒకటవ వార్డు సభ్యుడు యుగేందర్ ,దేవరకొండ పట్టణంలోని చెందిన బివిఎన్ఆర్ కాలనీ కి చెందిన వనం విశ్వ సాయి,మోహన్, రామకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.



# నెల్లికలు సర్పంచిని సన్మానించిన వనం విశ్వ సాయి

- భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించిన బీఎన్ఆర్ కాలనీ వనం విశ్వ సాయి

**నాగార్జునసాగర్ దేవరకొండ నీలగిరి వార్త**

నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నెల్లికలు గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన శ్రీనివాస్ గౌడ్ ను దేవరకొండ పట్టణానికి చెందిన బి ఎన్ ఆర్ కాలనీకి చెందిన వనం విశ్వ సాయి , పూల శ్రీకాంత్ లు బుధవారం శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విశ్వ సాయి పూల శ్రీకాంత్ మాట్లాడుతూ అన్నగారైన శ్రీనివాస్ గౌడ్ ప్రజా అభిమానాన్ని చురగొని సర్పంచిగా ఎన్నికైనరని తెలిపారు. భవిష్యత్తులో సైతం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనం విశ్వ సాయి , పూల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రియదర్శిని మోడల్ హై స్కూల్, ప్రకాశం పంతులు నగర్ నగర్లో సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించి, సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో తమ ప్రతిభను కనపర్చిన పిల్లలను అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, వీరు దేశ భవిష్యత్తుకు నాంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం ప్రిన్సిపల్ సమీర్, మరియు అధ్యాపకులు, మరియు కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ ,నారాయణ, షాకీర్, మల్లం శ్రీనివాస్, తోకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు




# డాక్టర్ ముశిని ఆంజనేయులు అధ్యాపకుడికి అసోసియేటెడ్ ఫెల్లోషిప్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణానికి చెందిన డాక్టర్ ముశిని ఆంజనేయులుకు తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అసోసియేట్ ఫెలో దక్కింది. జేఎన్టీయూ పరిధిలో డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ విభాగాలో పనిచేస్తే అధ్యాపకుడు డాక్టర్ ముశిని ఆంజనేయులుకి తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అసోసియేట్ ఆఫ్ జేఎన్టీయూ పరిధిలో డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ భాగంలో పనిచేసే అధ్యాపకుడు డాక్టర్ ముశిని ఆంజనేయులు తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ డే వన్ ఎ యూనివర్సిటీ వారు ప్రతి సంవత్సరం ఈ అవార్డును ప్రధానం చేయడం జరుగుతుంది. ఈసారి జెఎన్టియు విద్యాలయం హైదరాబాదులో పని చేసే అధ్యాపకుడు బయోటెక్నాలజీలో పనిచేస్తున్న డాక్టర్ ముశిని ఆంజనేయులుకి అసోసియేట్ ఫెలోషిప్ అవార్డు దక్కడం జరిగింది. ఈ ఫెల్లో అవార్డును సైన్స్ అండ్ టెక్నాలజీలో వివిధ పరిశోధన రంగంలో పనిచేసే వారికి ఏటా ఇవ్వడం జరుగును. ఈసారి ఈ అవార్డు జేఎన్టీయూలో పనిచేస్తున్న డాక్టర్ ముశిని ఆంజనేయులకు దక్కింది ఈ అవార్డును సిఎస్ఐఆర్–ఎం జి ఆర్ ఐ ఆడిటోరియంలో ఈనెల 24 బుధవారం అవార్డును ప్రముఖుల చేత తీసుకోబడ్డారు. ఈ అవార్డు రావడం వల్ల విశ్వ విద్యాలయంలో అధ్యాపకులు ప్రిన్సిపాల్ రిజిస్టర్ వైస్ ఛాన్సర్ అభినందనలతో తెలియజేశారు.




# అయ్యప్ప స్వామి సేవలో తరించిన సాయిరాం గౌడ్: పడి మెట్టు నిర్మాణం కోసం రూ. 1,18,000 భారీ విరాళం

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**

ఎల్లారెడ్డి పట్టణంలోని అయ్యప్ప దేవాలయ అభివృద్ధికి బిజెపి నాయకుడు, అయ్యప్ప భక్తుడు సాయిరాం గౌడ్ తన ఉదారతను చాటుకున్నారు. గతంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో మొక్కుకున్న విధంగా, ఆలయ పడి మెట్టు నిర్మాణం కోసం రూ. 1,18,000 విరాళాన్ని అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు పద్మ శ్రీకాంత్ కు సాయిరాం గౌడ్ ఈ విరాళానికి సంబంధించిన చెక్కును స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వామివారి సేవలో భాగస్వామి కావడం తన పూర్వజన్మ సుకృతమని, ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి చంద్రం స్వామి, ఆలయ పూజారి శ్రీనివాస స్వామి, నాగేష్ స్వామి, మాజీ వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్, యాదగిరి స్వామి, సంతు స్వామి మరియు ఇతర భక్తులు పాల్గొని సాయిరాం గౌడ్ సేవానిరతిని అభినందించారు.



# మౌలిక వసతుల కల్పన ద్వారా ప్రజల జీవనప్రమాణాల పెంపు

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 132 – జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లోని వుడ్స్ ఎంక్లేవ్ నందు దాదాపు 90.00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....మౌలిక వసతుల కల్పన, ప్రజల జీవన ప్రమాణాల పెంపు ద్వారానే అభివృద్ధి సాధ్యమని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, రానున్న రోజుల్లో కూడా జీడిమెట్ల డివిజన్ తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, వుడ్స్ ఎంక్లేవ్ ప్రెసిడెంట్ శివరామ కృష్ణ, జనరల్ సెక్రెటరీ తోట భిక్షపతి, ట్రెజరర్ నర్సింహా రెడ్డి, కమిటీ సభ్యులు ఉదయ్, శ్రీహరి రెడ్డి, సురేష్, రాజేందర్ రెడ్డి, పాండురంగ, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, బిఆర్ఎస్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, కాలే గణేశ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నా మీద నమ్మకంతో వార్డ్ మెంబర్ గా గెలిపించిన నా కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు

**- ఎనిమిదో వార్డ్ మెంబర్ పాండురంగం**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**



నవాబుపేట్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికలలో 8వ వార్డు మెంబర్గా నాపై నమ్మకంతో నన్ను గెలిపించిన నా వాడు ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటారని అన్నారు. వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే సాల్వ్ చేసేందుకు కష్టపడి పనిచేస్తానని పేర్కొన్నారు అదేవిధంగా వార్డులో మోరీలు గాని అండర్ డ్రైనేజీలు కానీ విధి దీపాలు కానీ బీసీ రోడ్లు కానీ ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే పరిష్కరించి పూర్తి చేస్తానని అన్నారు. ఎనిమిదవ వార్డుకు సంబంధించి అభివృద్ధి చేసి ఐదు సంవత్సరాలలో చూపిస్తానని సర్పంచ్ సహాయ సహకారాలతో నా వార్డును అభివృద్ధి చేస్తానని వార్డు నెంబర్ పాండురంగం తెలిపారు.

# సర్పంచ్ లకు, వార్డు సభ్యులకు ముఖ్య సూచన - భీమ్ భరత్ గారు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



చేవెళ్ళ నియోజక వర్గంలో నూతనంగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ లకు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు..... సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగి శాయి. కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాల్లో గెలిచింది. అయితే, ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు 45 రోజుల్లోగా అనగా జనవరి 27 వ తేదీ లోపల ఎన్నికల ఖర్చుల వివరాలు ఇవ్వక పోతే పదవులు కోల్పోవడమే కాకుండా, మూడేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదు. కనుక అభ్యర్థులు వెంటనే ఎంపీడీవోలకు ఖర్చుల వివరాలు వెంటనే సమర్పించాలన్నారు.

# నిజాంపేట్ లో దోమల బెడద తో ఇబ్బంది పడుతున్న ప్రజలు

**- కార్పొరేషన్ నుండి మహానగరంలో చేరిన తర్వాత కూడా తీరని ప్రజల కష్టాలు - ప్రతి రెండు రోజులకు ఒకసారి ఫాగింగ్ చేపట్టాలి**

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**



ఒకప్పుడు సాయంత్రమైందంటే దోమల సమస్య ఉండేది కానీ ప్రస్తుతం రోజు మొత్తం కూడా దోమల సమస్యతో వివిధ కాలనీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు గ్రామపంచాయతీ నుండి కార్పొరేషన్ గా కార్పొరేషన్ నుండి జిహెచ్ఎంసి లో విలీనమైన నిజాంపేట ప్రజల కష్టాలు తీరడం లేదు జిహెచ్ఎంసి నిజాంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పారిశుద్ధం మరియు ఫాగింగ్ ను మొత్తం వదిలేసిన అధికారులు ఒకప్పుడు సాయంత్ర సమయంలో ఇంటి నుండి బయటకు రావాలంటేనే దోమల బెడద ఉండేది కానీ ఇప్పుడు రోజు మొత్తం దోమల సమస్య వెంటాడుతుంది ముఖ్యంగా తురకచెరువుకు సమీపంలో ఉండే కాలనీలైన బండారి లేఔట్, జర్నలిస్ట్ కాలనీ, రాజీవ్ గృహకల్ప వంటి ప్రాంతాలలో దోమల సమస్య విపరీతంగా ఉందని దోమ కాటుతో మలేరియా డెంగు వంటి సమస్యలతో హాస్పటల్ పాలై హాస్పిటల్ ఖర్చులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కనీసం దోమల సమస్య నివారించడానికి రెండు రోజులకు ఒకసారి అయినా ఫాగింగ్ చేయలేని దుస్థితిలో అధికారులు ఉండడం సిగ్గుచేటని సాధారణంగా మిగతా సీజన్లతో పోలిస్తే శీతాకాలంలో దోమల బెడద ఎక్కువగా ఉంటుందని అధికారులకు తెలిసి కూడా అధికారులు వాటికి తగిన విధంగా చర్యలు తీసుకోకపోవడం వారి ఉదాశీనతకు నిదర్శనమని ఇప్పటికైనా ప్రతి రెండు రోజులకు ఒకసారి ఫాగిన్ చేసే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ డిమాండ్ చేశారు.

# సిఐటియు 18 వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని షాపూర్ నగర్ ఈఎస్ఐ చౌరస్తాలో జెండా ఆవిష్కరణ

**- సిఐటియు కుతుబుల్లాపూర్ మండల కన్వీనర్ - కీలుకానీ లక్ష్మణ్**

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ఈనెల 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు జాతీయ 18వ మహాసభలను జయప్రదం చేయాలని షాపూర్ నగర్ ఈఎస్ఐ చౌరస్తా ఆటో స్టాండ్ దగ్గర సిఐటియు జెండాను మేడ్చల్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు ఈ దేవదానం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఐటియు అఖిల భారత మహాసభల విజయవంతం కోరుతూ మేడ్చల్ జిల్లా పరిధిలో పారిశ్రామిక ప్రాంతాలు అసంఘటితరంగా కార్మికుల అడ్డాల దగ్గర విస్తృతంగా ప్రచారం చేయడం జరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని అన్నారు.పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల స్థానంలో మోడీ ప్రభుత్వం రూపొందించిన లేబర్ కోడ్‌లపై కార్మికులంతా ఐక్యంగా సమర శంఖం పూరించాని పిలుపునిచ్చారు. పాలకుల వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు కార్మిక వర్గ ఐక్యతను చాటుతూ కార్మికుల సమస్యల పరిష్కారంలో సిఐటియు అగ్రగామిగా ఉందన్నారు. జనవరి 31 నుండి విశాఖపట్నంలో జాతీయ జరిగే మహాసభలలో కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు రూపకల్పన చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు పసుల అంజయ్య ఆటో నాయకులు మహమ్మద్ గని. సాహేత్. సిఐటియు మండల నాయకులు కె.శీను. మల్లారెడ్డి తిమ్మప్ప కనకయ్య. శ్రీశైలం. సునీల్. ముని. సంతోష్. సురేష్. యాదవ రెడ్డి. దుర్గా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# జీవో 252 సవరణకు పట్టుపడుతున్న జర్నలిస్టు సంఘాలు

**- ఐక్య కార్యాచరణకు రంగం సిద్ధం**
**- 27న రౌండ్ టేబుల్ సమావేశం**
**- జర్నలిస్టు సంఘాల అత్యవసర భేటీలో కీలక నిర్ణయాలు**

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

రాష్ట్ర ప్రభుత్వం మీడియా అక్రెడిటేషన్ రూల్స్ ఖరారు చేస్తూ జారీ చేసిన జీవో 252 పై పలు జర్నలిస్టు సంఘాలు బుధవారం హైదరాబాద్ లో అత్యవసర సమావేశమయ్యాయి. అటు జర్నలిస్టులకు, ఇటు ప్రభుత్వానికి మధ్య వారధిలా వ్యవహరించి, తప్పుల తడకగా ఉన్న 252 జీవో సవరణకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆ సంఘాలు నిర్ణయించాయి. ఈ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్), అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఏడబ్ల్యూజేఏ), ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే), తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం (టిజేఎస్ఎస్) ప్రతినిధులు మామిడి సోమయ్య, కే.కోటేశ్వర రావు,పులిపలుపుల ఆనందం, అనంచిన్ని వెంకటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను వారు మీడియాకు వెల్లడించారు. ఈ నెల 27న హైదరాబాద్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని, అందులో అన్ని జర్నలిస్టు సంఘాల ప్రతినిధులను కలుపుకొని ముందుకు సాగాలని నిర్ణయించినట్లు తెలిపారు.

ప్రభుత్వం ఇక నుంచి రెండు రకాలైన కార్డులిస్తామని నిర్ణయం తీసుకోని జర్నలిస్టులను అయోమయానికి గురిచేస్తోందని, ఈ అక్రెడిటేషన్ కార్డు, మీడియా కార్డుల వల్ల వనగూరే ప్రయోజనాలను స్పష్టంగా పేర్కొనలేదని వారు తెలిపారు. అక్రెడిటేషన్ కార్డు ప్రభుత్వ సమాచారాన్ని సేకరించేందుకు రిపోర్టర్లకు గుర్తింపుగా మాత్రమే ఉపయోగపడుతుందని, అయితే డెస్క్ జర్నలిస్టులు మీడియా కార్డును కేవలం సంక్షేమ పథకాలకు మాత్రమే వాడుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొనటం ఏమిటని, ఈ నిబంధన సరికాదని అన్నారు. తొలిసారిగా డిజిటల్ న్యూస్ మీడియాకు అక్రెడిటేషన్ కార్డులివ్వనున్నారు. అది కూడా వెబ్సైట్లకు మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ కొత్త నిబంధనలతో అక్రెడిటేషన్ కార్డులకు భారీగా కోతపడుతుందని వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో 23 వేల అక్రెడిటేషన్ కార్డులివ్వగా, కొత్త జీవోతో అవి 10 వేలకు పైగా కార్డులకు కోత పడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కార్డు పోతే డూప్లికేట్ కార్డు తీసుకోవడానికి రూ. 250 ఫీజు విధించారు. పైగా కార్డు కోల్పోతే పోలీసు ఎఫ్ఐఆర్ తప్పనిసరి చేయటం కూడా సరికాదని వారు పేర్కొన్నారు. గతంలో నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఒక కార్డు ఉండేది. ఇప్పుడు అది రద్దు చేశారని, స్టేట్, జిల్లా, మండలస్థాయిలో మాత్రమే కార్డులిస్తారని, దీనిపై ప్రభుత్వంతో చర్చించాలని వారు తెలిపారు.గతంలో జనరల్, స్పోర్ట్స్, కల్చరల్, ఫిల్మ్, కార్టూనిస్టులకు ప్రత్యేక కోటా ఉండేదని, ఇప్పుడీ కోటాను రద్దు చేసి, ఫ్రీలాన్స్ కోటాలో... అదీ కార్టూనిస్టులకే పరిమితం చేశారని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని వారు కోరారు. రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కు డిగ్రీ విద్యార్హత లేదా ఐదేండ్ల అనుభవం ఉండాలని, జిల్లా, మండలస్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి చేశారని, కానీ వీరి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోలేదని అన్నారు. గతంలో ఆటో డ్రైవర్లకు, సర్పంచ్ లకు, పార్టీ కార్యకర్తలకు ఇచ్చే విధానాలకు ప్రభుత్వం స్వస్తి పలకాలని వారు కోరారు. ఇది వరకు పట్టణ ప్రాంతాలు, మండలాల్లో 50 వేల జనాభాకు ఒక అక్రెడిటేషన్ కార్డు చొప్పున ఇచ్చేవారు. కానీ ఇప్పుడు మండలానికి ఒక కార్డు మాత్రమే ఇస్తారని ఆ జీవోలో పేర్కొనటం సరికాదని అన్నారు.కేబుల్ చానళ్లకు జిల్లా స్థాయిలో ఇచ్చే కార్డులను రద్దు చేశారు. ఇది వరకు జిల్లా స్థాయిలో కార్డులు ఇచ్చే వారని, ఈ కార్డులతో ఎలాంటి ప్రత్యేక హోదా ఉండదని, కేవలం జర్నలిజం కోసం మాత్రమే వాడాలని, విజిటింగ్ కార్డులు, లెటర్ హెడ్స్ పై' అక్రెడిటేటెడ్ టు ది గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ' అన్న పదాలు వాడరాదని, ముద్రించరాదని పేర్కొనటం సరికాదని వారన్నారు. ఈ జీవో ద్వారా చిన్న పత్రికలను చిదిమేస్తుందని, మూలిగే నక్క మీద తాటి కాయ అన్న చందంగా చిన్న పత్రికలపై కక్షసాధింపు ధోరణిగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో కఠినమైన నిబంధనలతో అక్రెడిటేషన్ రూల్స్ ఫ్రేం చేశారని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, ఈ జీవోను సవరిచాంచాలని వారు కోరారు. ఈ నెల 27 తలపెట్టిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలు జర్నలిస్టు సంఘాలు పాల్గొంటాయని,ఇందులో జీవో 252పై చర్చించి కార్యాచరణను రూపొందిస్తామని, అవసరమైతే జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేస్తామని అన్నారు.



# మియాపూర్‌లో "క్రియేటివ్ డిజిటల్స్" ఫ్లెక్స్ స్టూడియో ప్రారంభం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన "క్రియేటివ్ డిజిటల్స్" ఫ్లెక్స్ స్టుడియోను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్టుడియో నిర్వాహకులు రవి కుమార్ గౌడ్, హరి కృష్ణ లకు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే ఇలాంటి డిజిటల్ ఫ్లెక్స్ స్టుడియోలు స్థానిక ఉపాధి అవకాశాలను పెంపొందించడమే కాకుండా ప్రాంత అభివృద్ధికి తోడ్పడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వీరేందర్ గౌడ్, మన్నేపల్లి సాంబశివ రావు, ఓం ప్రకాష్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, బండారు మోహన్ ముదిరాజ్, రాచమల్ల కృష్ణ పటేల్, రామచందర్ గౌడ్, కావూరి ప్రసాద్, కట్ల శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, మహేందర్, పల్లె మురళి, ఆసిఫ్, రవీందర్ రెడ్డి, శిరీష సత్తూర్, సునీల్, గిరి, పట్వారి శశిధర్, తిరుపతి, సత్య రెడ్డి, కృష్ణ గౌడ్, నరేందర్, బాలకృష్ణ, గిరి బాబు, రవీందర్ ముదిరాజ్, మన్నే విజయ్ ముదిరాజ్, శివ, మస్తాన్ రెడ్డి, గురువులు, వంశీ, రత్నాచారి, వినోద్, గోపీ, వాసు, నాని తదితరులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అదేవిధంగా, మియా పూర్ జనప్రియలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి గౌరవనీయులైన శ్రీ సురేష్ స్వామి మరియు వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు యలమంచి ఉదయ్ కిరణ్ హాజరై స్వామివారి దివ్య ఆశీర్వాదాలు పొందారు. భక్తజనుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తి శ్రద్ధలతో సాగిన ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వంశీ, రత్నాచారి, వినోద్, కామినేని వాసు, గోపీ తదితరులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



# పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ను పది సంవత్సరాలనుండి పాతరేసి నేడు బి ఆర్ ఎస్ మొసలి కన్నీళ్లు

**- తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి**
**- ఒకరిపై ఒకరు నెపం మోపుకుంటూ రాజకీయ పబ్బం గడపుకోవడమే తప్ప పాలమూరు - రంగారెడ్డి పట్ల చిత్త శుద్ధి లేదు**

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

బుధవారం ,షాద్‌నగర్ నియోజకవర్గ జాగృతి ఇంచార్జ్ చీమల రమేశ్,జాగృతి సీనియర్ నాయకులు చలసాని విష్ణు మూర్తి,నాగని ప్రకాశ్ తో కలసి నిర్వహించిన విలేఖరుల సమావేశంలో తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ టిఅర్ఎస్ తెలంగాణ ఉద్యమ నినాదంలో నీళ్ళు, నిధులు, నియమకాలు అందులో 'నీళ్లు' మొదటి అంశం. కానీ పదేళ్ల బీఆర్ఎస్ పాలన అనంతరం వెనక్కి తిరిగి చూస్తే దక్షిణ తెలంగాణకు గుండెకాయ వంటి 'పాలమూరు-రంగారెడ్డి' ఎత్తిపోతల పథకం కేవలం ఒక రాజకీయ నినాదంగానే ఉండి పోయిందే తప్ప ఉమ్మడి పాలమూరు రంగారెడ్డి, జిల్లా ప్రజలకు పెద్దగా ఒనగూరింది ఏమి లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టును మూడేళ్లలోనే పూర్తి చేశామని చెప్పుకొనే బిఅర్ఎస్.. పాలమూరు ప్రాజెక్టును మాత్రం పదేళ్లపాటు పాతరేశారని వారు మండి పడ్డారు. ఇప్పుడు నిద్రలేసిన బిఅర్ ఎస్ నాయకులు ఇప్పుడు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పై అవలంబిస్తున్న విధానం వల్ల 90 టీఎంసీల నుంచి 45 టీఎంసీలకు తగ్గించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రల వల్ల జిల్లాల ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుంది అని మొసలి కన్నీరు కారుస్తు రాజకీయ ఉనికికోసం మభ్యపెడుతున్నరని అన్నారు.బిఆర్ఎస్ . బీజేపీతో ఉన్న స్నేహాన్ని కేవలం తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారే తప్ప, తెలంగాణ ప్రాజెక్ట్ కు అనుమతుల కోసం ఒత్తిడి చేయలేదని అన్నారు.కేంద్రం పాలమూరు డీపీఆర్ ను వెనక్కి పంపిందంటే దానికి కారణం బిఅర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాల బాధ్యతారాహిత్యమని వారు మండిపడ్డారు.



# జిల్లా లో మెరుగు పడిన శాంతి భద్రతలు... తగ్గిన నేరాలు

- ప్రశాంతంగా గ్రామ పంచాయతి ఎన్నికల నిర్వహణ
- సూర్యాపేట జిల్లా పోలీస్ వార్షిక నివేదికను వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్.
- జిల్లాలో 42.8 శాతం తగ్గిన తీవ్ర నేరాలు.
- 32 శాతం తగ్గిన దొంగతనాలు..
- జిల్లా వ్యాప్తంగా 12 శాతం తగ్గిన నేరాలు.
- పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం ద్వారా పోలీసు సేవలను ప్రజలకు చేరువ చేశాం.
- పోలీస్ ప్రజా భరోసా ద్వారా సామాజిక అంశాలు, అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, గాంజా నిర్మూలన, రోడ్డు భద్రత, మహిళ వేధింపులపై విస్తృతంగా అవగాహన కల్పించాం.
- ఈ సంవత్సరం లో తీవ్రమైన నేరాలు 42.8 శాతం, దొంగతనాలు 32 శాతం, రోడ్డు ప్రమాదాలు 9 శాతం, రోడ్డు ప్రమాద మరణాలు 26.6 శాతం తగ్గాయి.
- మహిళల సంబంధ నేరాలు 14 శాతం తగ్గాయి.
- పోలీసు పై ప్రజల్లో నమ్మకం కలిగించడం వల్ల 82 శాతం పిర్యాదులు పెరిగాయి.
- ప్రజల భద్రత, రక్షణలో పోలీసు సిబ్బంది రాత్రింబవళ్లు పని చేస్తున్నారు.
- గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్ట భద్రత కల్పించాం.
- రాబోవు రోజుల్లో కూడా ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తాం, పోలీసు ప్రజా భరోసా కొనసాగిస్తాం.
- నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

బుధవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయం నందు సూర్యాపేట జిల్లా పోలీస్ 2025 సంవత్సరం వార్షిక వేడుకను జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ వెల్లడించారు. సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం ద్వారా జిల్లా ప్రజలకు పోలీస్ సేవ మరింత చేరువ చేసామని సాంఘిక కార్యక్రమాలు, అక్రమ రవాణా, చట్టాల అమలు, మహిళల భద్రత, వేధింపుల నిర్మూలన, రోడ్డు భద్రత, సత్ప్రవర్తన పట్ల జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని దీని ద్వారా 320 గ్రామాల్లోను, ఎస్సి, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలకు చెందిన 60 విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం, తద్వారా జిల్లాలో నేరాలు తగ్గుముఖం పట్టాయని ఎస్పి నరసింహ ఐపిఎస్ తెలిపారు. సూర్యాపేట జిల్లాలో 2024 సంవత్సరంతో పోలిస్తే 2025 సంవత్సరంలో మొత్తంగా 12% నేరాలు తగ్గాయని, ఇందులో ముఖ్యంగా తీవ్రమైన నేరాలు 42.8% తగ్గాయి, రోడ్డు ప్రమాదాలు 9 శాతం, 32.8 శాతం దొంగతనాలు తగ్గాయి, నేరాలను తగ్గించడంలో జిల్లా పోలీసు శాఖ ప్రగతి సాధించినదని అన్నారు. ప్రజలకు భద్రత కల్పించడం రక్షణ కల్పించడంలో జిల్లా పోలీస్ శాఖ అనుక్షణం రాత్రింబవళ్లు కృషి చేస్తుందని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను అత్యంత ప్రశాంత వాతావరణంలో నిర్వహించామని, ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లకు ప్రజలకు పోలీస్ శాఖ ప్రతిష్ట భద్రత కల్పించిందని చెప్పారు. పోలీసు సేవలను ప్రజలకు మరింత దగ్గరగా చేయడం ద్వారా పోలీస్ స్టేషన్ లకు ఫిర్యాదుల సంఖ్య బాగా పెరిగిందని తెలిపారు. పోలీసు ప్రజా భరోసా ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించడం వల్ల ప్రజల్లో భయం పోయి పోలీసులపై నమ్మకం పెరిగి నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదులు చేస్తున్నారు. డయల్ 100 కు వచ్చే ప్రతి ఫిర్యాదు పై సగటున 6.6 నిమిషాల్లో పోలీస్ సేవలను అందించామని అన్నారు. పోలీసు దర్యాప్తులో నైపుణ్యం పెరగడం, భద్రత కల్పించడం, తనిఖీలు, నిరంతర పెట్రోలింగ్ వల్ల జిల్లాలో తీవ్రమైన నేరాలు 42.8% తగ్గాయి. 2024 సంవత్సరంలో 161 తీవ్రమైన నేరాలు నమోదు అవ్వగా 2025 సంవత్సరంలో 92 కేసులు మాత్రమే నమోదు అయ్యాయి. ఇందులో ముఖ్యంగా అత్యాచారాల విషంలో 2024లో 84 కేసులు నమోదవగా 2025 సంవత్సరంలో వీటి సంఖ్య 46 శాతం తగ్గింది 45 కేసులు నమోదయ్యాయి,






తీవ్రమైన దొంగతనాలు 2025 సంవత్సరంలో 56% తగ్గాయి, వంచన కేసులు పూర్తిగా నిర్మూలించాము, దేకాయిటీ, రాబరీలను సగం మేర తగ్గించాము అన్నారు. ముందస్తుగా నేరాలు నివారించడంలో భాగంగా గత సంవత్సరం 344 కేసుల్లో 1880 మందిని బైండవర్ చేయగా, 2025 సంవత్సరంలో 4562 బైండోవర్ చేసాము. ఈ సంవత్సరం ప్రజలు వివిధ రూపాల్లో పోగొట్టుకున్న 1104 మొబైల్స్ లలో 111 శాతం 1234 మొబైల్స్ స్వాధీనం చేసుకుని బాధితులకు అందించామని చెప్పారు. గంజాయి అక్రమ రవాణాను నిరోధిస్తూ ఈ సంవత్సరం 36 కేసులు నమోదు చేసి 230 కేజీల గంజాయి చేసి 99 మందిని అరెస్టు చేయడం జరిగింది, అలాగే ప్రభుత్వ పంపిణీ బియ్యాన్ని అక్రమ మార్గంలో అమ్మేవారిని గుర్తించి 50 కేసులు నమోదు చేసి 616 క్వింటాల బియ్యము స్వాధీనం చేసుకొని 94 మందిని అరెస్టు చేయడం జరిగింది. ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టంగా నిర్మూలిస్తూ ఇసుక పాలసీని పటిష్టంగా అమలు చేస్తూ ఈ సంవత్సరం అక్రమ రవాణాకు సంభందించి 426 కేసులు నమోదు చేసి 500 మందిని అరెస్టు చేయడం జరిగింది. ప్రస్తుత సమాజంలో అత్యంత దురలవాటైన పేకాటపై పోలీసు ఉక్కు పాదం మోపి 87 కేసులు నమోదు చేసి 565 మందిని అరెస్టు చేయడం జరిగింది. దీనిలో 9.8 లక్షల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది. పటిష్టమైన పెట్రోలింగ్, నిరంతర తనిఖీలవల్ల జిల్లాలో ఈ సంవత్సరం 32 శాతం దొంగతనాలు తగ్గాయి. గత సంవత్సరం 536 కేసులు నమోదవుగా ఈ సంవత్సరం 360 దొంగతనం కేసులు నమోదయ్యాయి. ఇందులో 192 కేసులను చేదించి 1 కోటి 22 లక్షల రూపాయల సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగింది. దొంగతనాలకు గురైన ఖరీదైన బైకుల్లో ఈ సంవత్సరం 52 బైక్ లను రికవరీ చేయడం జరిగింది మహిళల భద్రత పట్ల జిల్లాలో కోదాడ సూర్యాపేట డివిజన్లో పరిధిలో రెండు షీ టీం బృందాలు పనిచేస్తున్నాయి ఈ బృందాల ఆధ్వర్యంలో ఈ సంవత్సరం 268 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 58 ఫిర్యాదులను స్వీకరించడం జరిగింది 32 కేసులు నమోదు చేసి 8 క్రిమినల్ కేసులను నమోదు చేయడం జరిగింది, అలాగే వేధింపులకు గురైన బాల బాలికలు మహిళలకు ఒకే చోట నైతిక ధైర్యము వైద్య సహాయము న్యాయ సహయము ఆర్థిక సాయం సలహాలు కల్పించడం కోసం జిల్లా కేంద్రంలో పోలీసు మహిళ భరోసా సెంటర్ పనిచేస్తుంది. మహిళల పట్ల బాలికల పట్ల గౌరవంగా ఉండాలని విస్తృతంగా అవగాహన కల్పించడం గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి విద్యాసంస్థల్లో బాల బాలికలకు అవగాహన కల్పిస్తున్నాము.రాబోవు రోజుల్లో కూడా పోలీస్ శాఖ ప్రజలకు పూర్తిస్థాయి భద్రత కల్పిస్తుందని నమ్మకంతో పనిచేస్తామని అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, గంజాయి నిర్మూలన, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ పటిష్టంగా పనిచేస్తుందని తెలిపారు. 2026 సంవత్సరంలో ప్రజలందరికీ శుభం కలగాలని కోరుకుంటున్నాము పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని కొనసాగిస్తాం అని తెలిపారు.కార్యక్రమంలో ఎస్పీ వెంట అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, డిఎస్పీలు ప్రసన్నకుమార్ శ్రీనివాస్ రెడ్డి, సిఐలు వెంకటయ్య, నాగేశ్వరరావు, రాజశేఖర్, చరమంద రాజు, శివశంకర్, బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్ డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసేంతవరకు - ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటం ఆగదు

- ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మునగాల మండల ఇన్చార్జి యర్ర వీరస్వామి మాదిగ
- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో మూడవ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 24**

మునగాల:మునగాల మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావుల, మహనీయుల విగ్రహాలవద్ద,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు మునగాల మండల కేంద్రంలోని,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో మూడవ రోజు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్రనాయకులు మునగాల మండల ఇన్చార్జ్ యర్ర వీరస్వామి మాదిగ, ముఖ్య అతిథిగా హాజరై దీక్షలు ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ,కోదాడ పట్టణం గాంధీనగర్ నివాసి మాదిగ బిడ్డ కర్ల రాజేష్ మృతికి ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసి అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు, హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాట ఫలితంగా రాజేష్ మృతికి కారకులైన కోదాడ రూరల్ సీఐను సస్పెండ్ చేసినప్పటికీ ఈ మృతికి పూర్తి కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్



చేయకుండా సూర్యాపేట ఎస్పీ ఆఫీసుకు అటాచ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ స్థానిక కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి, మరియు చిలుకూరు ఎస్సై రెడ్డి కావడం వలన అతన్ని కాపాడుకుంటున్నారని, ఎమ్మార్పీఎస్ భావిస్తుందన్నారు, దీక్ష కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లాప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాత కోట్ల నాగరాజుమాదిగ, ఎం.ఎస్.పి. మండలఅధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు గంటా సోమన్న మాదిగ, మునగలేటి వెంకటేశ్వర్లు మాదిగ, రాయల సతీష్, పనస లక్ష్మయ్య, జాంబయ్య, గద్దల వీరబాబు, వెంకన్న, రాజు, శ్రీను, వెంకటేశ్వర్లు,తదితరులు దీక్షల్లో కూర్చున్నారు.

# పల్లె గడపకు ఎన్.ఎస్.ఎస్. జాతీయ సేవాపథకం ”ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ని ప్రారంభించిన

## - గ్రామసర్పంచ్ వేమూరి సత్యనారాయణ”

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 24**

మునగాల:కె.ఆర్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలోని ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో మునగాల మండలం నరసింహాపురం గ్రామంలో శీతాకాలపు ప్రత్యేక శిబిరం ప్రారంభించడం జరిగింది. ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ మారంరెడ్డి వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా నరసింహపురం గ్రామసర్పంచ్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాలలో భాగంగా గ్రామాన్ని దత్తత తీసుకొని సేవలందించడంకోసం ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారని, దీని ద్వారా విద్యార్థులకు ఆత్మస్థైర్యం, జీవితంపై అవగాహన, పల్లె జీవితాలపై పట్టు, సంఘటితంగా ఎలా ఉండాలో, మానవీయ విలువలు ఎలా పెంపొందించుకోవాలో తెలుస్తుందని అన్నారు. ఈ వారం రోజులు గ్రామంలో శ్రమదానం, పరిశుభ్రత స్వచ్ఛత కార్యక్రమాలను ఎన్.ఎస్.ఎస్ సేవకులు నిర్వహిస్తారని ఇందులో గ్రామ యువత కూడా భాగస్వామ్యం అయితే మరింత ముందుకు వెళ్ళవచ్చును అన్నారు. గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ, ఒకరికొకరు సహకరించుకోవడం వలన గ్రామఅభివృద్ధి విస్తరిస్తుంది అని అన్నారు.ఆత్మీయ అతిథి కె. ఆర్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్ మాట్లాడుతూ పల్లె గడపకు ఎన్.ఎస్.ఎస్




తరలిరావడం సంతోషమని,సమాజ అవసరాన్ని గుర్తించి విద్యార్థులు ముందుకెళ్లాలని అన్నారు. కె.ఆర్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఆర్. పిచ్చిరెడ్డి మాట్లాడుతూ... ఈ శిబిరాల వల్ల ప్రకృతి వైపరీత్యాలను ఎలా ఎదుర్కోవాలో? సంఘటితంగా కలిసి ఎలా జీవించాలో? విద్యార్థులకు తెలుస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రెడ్డెబోయిన ప్రశాంత్, గ్రామ కార్యదర్శి పచ్చిపాల వెంకటేశ్వర్లు, రంగస్థల కళాకారులు కొట్టు బాబు, వెంకటేశ్వర్లు, నరసింహపురం గ్రామపంచాయతీ వార్డుసభ్యులు, కె.ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామ యువత, గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# క్రైస్తవులకు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రేమ విందు ఏర్పాటుచేసిన అధికారులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 24**

మునగాలమండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం రాత్రి మునగాల,మోతే, నడిగూడెం మండలాల క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం స్థానిక అధికారులు అధికారికంగా క్రిస్మస్ ప్రేమ విందు ఏర్పాటు చేశారు,ఈకార్యక్రమంలో మునగాల ఆర్ఐ రామారావు, నడిగూడెం ఆర్ఐ మన్సూర్ అలీ, మోతే ఆర్ఐ రమేష్, లు పాల్గొని క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలియజేసి ప్రేమ విందు భోజనాలను ప్రారంభించారు, అనంతరం మునగాల గ్రామ ఉపసర్పంచ్ కాసర్ల వెంకట్, గ్రామ పెద్ద నల్లపాటి శ్రీనివాస్, లు క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మునగాల, నడిగూడెం, మోతే మండలాల క్రిస్టియన్ పాస్టర్లు, మత పెద్దలు మరియు క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ కేక్ కట్ చేసిన అనంతరం ప్రేమ విందు భోజనాలు ఆరగించారు, ఈ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు బిషప్ డాక్టర్ జై సుదర్శన్, ఆరు ప్రకాష్, ఎల్ లాజర్, జై జై శామ్యూల్ సన్,సామెల్ పీటర్, సిహెచ్ ఆదామ్, తదితరులు పాల్గొన్నారు.






# గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి: డాక్టర్ గంధం నాగయ్య

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెలు మరియు మేకల నటల నివారణ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున కొండమల్లేపల్లి మండలం చిన్న అడిశర్లపల్లి గ్రామపంచాయతీలో మండల డాక్టర్ గంధం నాగయ్య ఆధ్వర్యంలో గొర్రెలకు మరియు మేకలకు నట్టల నివారణ మందు తాగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ పందుల వెంకటయ్య గౌడ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నేను పదవి స్వీకారం చేసిన మొదటి కార్యక్రమం ఇది నాకు చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రైతుకు అన్ని విధాలుగా తోడుండే ప్రభుత్వం, ప్రజల కోసమే ప్రభుత్వం అని తెలియజేశారు. కార్యక్రమంలో నిర్మల, ఎల్ ఎస్ ఏ గోపాలమిత్ర భూత రాజు సైదులు, వార్డు మెంబెర్ భూతరాజు లక్ష్మయ్య, రైతులు కడారి యాదయ్య, చెట్టుపల్లి ఆకాష్, గడ్డం రాజు, వంగూరి చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి సురక్షిత భీమయోజన జీవనజ్యోతి పథకం ద్వారా

- కొమ్మరాజు నాగ సైదులు కుటుంబానికి
- రెండు లక్షల రూపాయల చెక్కును అందజేసిన కెనరా బ్యాంక్ మేనేజర్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 24**

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలోఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి సురక్షిత భీమా యోజన మరియు ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన మరియు అటల్ పెన్షన్ యోజన పథకాలపై ఈరోజు కలకోవ గ్రామంలో ఆర్బీఐ మేనేజర్ గారు స్థానిక కెనరా బ్యాంక్ మేనేజర్ వచ్చి గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించనైనది. ఈకార్యక్రమంలో భాగంగా ఇటీవల మరణించిన కొమర్రాజు నాగ సైదులు, కుటుంబం ఈ పథకాల కింద లబ్ధి పొందడం జరిగింది కావున వారి కుటుంబ సభ్యులకు బుధవారం 2 లక్ష రూపాయల చెక్కును అందించనైనది.ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి,ఉపసర్పంచ్ అమరగాని వీరభద్రం గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు, మాజీ సర్పంచ్ బత్రి శ్రీరాములు, చిత్ర శ్రీనివాస్, 5వార్డుసభ్యులు సిద్దుల వీరయ్య, రెండో వార్డ్ సభ్యులు పాతకోట్ల రమణ,ఆరోవార్డు తిప్పని నవ్య, ఏడో వార్డ్ సభ్యులు మండవ చంద్రమ్మ,సంఘబంధం అధ్యక్షురాలు పనస లక్ష్మి, పనస రవీణ, వివోఏలు కుంభజడ పద్మ, పనస లక్ష్మయ్య, నాగ సైదులు కుటుంబ సభ్యులు,గ్రామపెద్దలు గ్రామప్రజలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# వరంగల్ కూరగాయల మార్కెట్ లో మెగా ఉచిత వైద్య శిబిరం

**- కురగాయల వ్యాపార వర్తక సంఘం, కేర్ డయాబెటిక్ సెంటర్,శరత్ లేజర్ ఐ క్లినిక్ ఆధ్వర్యంలో.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బుధవారం వరంగల్ ప్రధాన కూరగాయల మార్కెట్లో కూరగాయల వ్యాపార వర్తక సంఘం అధ్యక్షుడు భారతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వ్యాపారులకు, హమాలీలకు గుమస్తాలు, మార్కెట్ సిబ్బంది కి కేర్ డయాబెటిక్ సెంటర్, శరత్ మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి సహకారంతో మేగా ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపులో సుమారు 200 మందికి పైగా పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో కేర్ డయాబెటిస్ సెంటర్ సిబ్బంది డాక్టర్ రమేష్, సృజన, శరత్ మాక్సిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి సిబ్బంది, వరంగల్ కూరగాయల వర్తక సంఘం అధ్యక్షులు జారతి శ్రీనివాస్, కార్యదర్శి గులాం సర్వర్ మున్నా, కోశాధికారి మల్లూరి బాబురావు, వర్తక సంఘం సభ్యులు కర్ర వెంకన్న, కాసర్ల రాజు, పర్ష వీరన్న, రావి చెట్టు శ్రీనివాస్, శాతరాసి నాగరాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.





# 28వ డివిజన్ లో అభివృద్ధి నాణ్యమైన పనులు చేపట్టినందుకు గాను

**- స్థానిక కార్పొరేటర్ గందే కల్పన నవీన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేయించిన డివిజన్ ప్రజలు**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

28 డివిజన్ పీన్నవారి వీధిలో రోడ్డు వేసి సంవత్సరం అవుతున్న సందర్భంగా పిన్న వారి వీధి ప్రజలందరూ 28 డివిజన్ ప్రజలందరూ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ డివిజన్ కార్పొరేటర్కు గందే కల్పనా నవీన్ కు శుభాకాంక్షలు తెలియజేసి ఎంతో చక్కని రోడ్లు వేశారని అభినందిస్తూ బుధవారం పి న్నవారి వీధిలో ప్రజలందరూ కలిసి స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్ తో కేక్ కటింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో చకిలం సతీష్, పిన్న నారాయణ, శ్రీ మాత శ్రీను, సత్యనారాయణ పాండే, పోకల రాము, మహారాజ్ శివకుమార్, కేదాశి కిరణ్, చకిలం ఎకాంబరం, జి సంతోష్, ఆర్ రాజు, కే కళ్యాణ్, భార్గవరామ్, బాదం వెంకటేశ్వర్లు, రాజేశ్వరరావు, తోట కేదారి తదితరులు పాల్గొన్నారు.



# శివనగర్ ఫూలే విగ్రహ స్థాపన కమిటీకి ఫూలే విగ్రహాన్ని అందజేసిన

**- డా.చింతం ప్రవీణ్ కుమార్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శివనగర్ ఫూలే విగ్రహ స్థాపన కమిటీకి ప్రముఖ బీసీ ఆక్టివిస్ట్ డా. చింతం ప్రవీణ్ కుమార్ ఫూలే విగ్రహాన్ని అందేశారు. డా చింతం ప్రవీణ్ కుమార్ శివ నగర్ బిడ్డ. బీసీ ఉద్యమాల్లో తెలంగాణ వ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు చింతం ప్రవీణ్ కుమార్.సమూహం ప్రవాహం బీసీ చౌక్ సోయి ..అనే నాలుగు పుస్తకాలు తను బీసీల కోసం రాశాడు.ఇప్పుడు కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా తెలుగు విభాగాధిపతిగా పని చేస్తున్నారు.ఫూలే ఆశయ సాధన ధ్యేయంగా బీసీ భావజాల వ్యాప్తి కోసం తెలంగాణ వ్యాప్తంగా 50 ఫూలే విగ్రహాలు తన సొంత డబ్బుతో అందజేస్తున్నారు ప్రవీణ్ కుమార్. ఈ సందర్భంగా ఆయనకు శివ నగర్ ఫూలే విగ్రహ స్థాపన కమిటీ బాధ్యులు రాజేష్ ఖన్నా రేణుకుంట్ల శివ మారేడుపాక హరికృష్ణ కాసం రాజు స్థానిక కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ కుమార్ బీజేపీ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ 35 కాంటెస్ట్ మేరుగు అశోక్ తదితరులు అభినందనలు తెలియజేశారు.



# దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలు

**- ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి**

**- జనవరి 18న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి**

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 24:**

దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతుందని ఎన్డీఏ ప్రభుత్వం ప్రశ్నించే వారిని నిర్బంధాలకు గురి చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నిన్నటి వరకు స్వదేశ పౌరులపైనే మావోయిస్టుల పేరుతో యుద్ధం చేసిన బిజెపి ఇప్పుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న వారిని అరెస్టులు చేస్తుందని ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో పగడాల మల్లేష్ -అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ మతం, కులం పేరుతో దేశ ప్రజలను విభజిస్తూ రాముడి పేరుతో ప్రజలను మభ్యపెడుతూ దేశాన్ని ఒక సంక్లిష్ట స్థితికి తీసుకెళ్లేందుకు బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. ఆర్థిక వ్యవస్థను బిజెపి విధానాలు తీవ్రంగా దెబ్బతీశాయని పెరుగుతున్న ఆర్థిక అంతరాలు దేశ భవిష్యత్తుకు పెనుముప్పుగా మారనున్నాయని ఆయన తెలిపారు. దేశ సంపదను ప్రైవేటు వ్యక్తులకు దోచిపెడుతున్న బిజెపి అర్బన్ నక్సల్స్ పేరుతో తనను ప్రశ్నించే వారిని నిర్బంధాలకు గురి చేసి జైళ్లలో పెట్టాలని ప్రయత్నిస్తున్న క్రమంలోనే ఇన్నయ్య అరెస్టు జరిగిందన్నారు. ఇటువంటి అరెస్టులను సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని నిర్బంధాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటం చేస్తామని కూనంనేని హెచ్చరించారు. బిజెపి అనుకూలురైన సంపన్న వర్గాల కోసం కీలక నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. కమ్యూనిస్టుల పట్ల కక్షపూరిత వైఖరిని అవలంభిస్తుందన్నారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాట కార్యాచరణతో ముందుకెళ్తామని కూనంనేని తెలిపారు. పార్టీ 100వ ఆవిర్భావ దినోత్సవం డిసెంబర్ 26న వాడ వాడలా



నిర్వహించాలని ఆయన తెలిపారు. ఉత్సహపూరిత వాతావరణంలో ఆవిర్భావ దినోత్సవాలను జరపడంతో పాటు శతాబ్ది ఉత్సవ సందేశాన్ని ప్రతి ఒక్కరికి చేరవేయాలన్నారు. -జనవరి 18న ఖమ్మంలో జరిగే చారిత్రిక సభకు ఐదు లక్షల మంది హాజరుకానున్నారని కూనంనేని తెలిపారు. వందేళ్ల పోరాట చరిత్రను నేటి తరానికి తెలియజేసే రీతిలో ఊరూవాడ ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామ గ్రామానికి, ఇంటింటికి శతాబ్ది ఉత్సవ ముగింపు సమాచారాన్ని చేరవేయాలని ఆయన పిలుపునిచ్చారు. 40 దేశాల నుంచి ప్రతినిధులు సౌహార్థ సందేశాలు ఇచ్చేందుకు వస్తున్నారని దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తూ అన్ని రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ఈ చారిత్రిక ఉత్సవ బాధ్యతను ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు పార్టీ స్వీకరించడం -అభినందనీయమని అదే రీతిలో ఏర్పాట్లు జరగాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 23.02 ఎకరాల ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాన్ని తక్షణమే అప్పగించాలి

**- ఎంపీజే తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోయబ్ డిమాండ్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 24:**

జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా గత ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం అర్హులైన ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23. 02 ఎకరాల రెండు కుంటల భూమిని ఎలాంటి నిర్లక్ష్యం, కాలయాపన లేకుండా తక్షణమే జర్నలిస్టులకు అప్పగించాలని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోయబ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంపీజే జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం నగరానికి విచ్చేసిన అబ్దుల్ మజీద్ షోయబ్‌ను, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ -2843) జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి నేతృత్వంలో జర్నలిస్టు నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖమ్మం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇళ్ల స్థలాల సమస్యను వినతి పత్రం ద్వారా ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ అంశంపై స్పందించిన అబ్దుల్ మజీద్ షోయబ్ మాట్లాడుతూ, స్టేట్ పాలసీ పేరుతోనూ, సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపుతూ కావాలనే కాలయాపన చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. అర్హులైన జర్నలిస్టులకు న్యాయంగా రావాల్సిన ఇళ్ల స్థలాల అప్పగింత జరిగే వరకు ఎంపీజే జర్నలిస్టుల పోరాటానికి పరోక్ష ఉద్యమ రూపంలో సంపూర్ణ మద్దతు అందిస్తుందని స్పష్టం చేశారు. అనంతరం టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్- 2843) జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ, సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపుతూ సంవత్సరాల తరబడి ఇళ్ల స్థలాలను జాప్యం చేయడం శోచనీయమని తీవ్రంగా విమర్శించారు. ఇళ్ల స్థలాల విషయంలో జరుగుతున్న నిర్లక్ష్యం కారణంగా జర్నలిస్టులు,



వారి కుటుంబాలు తీవ్ర మానసిక, ఆర్థిక వేదనకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. దీనిపై స్పందించిన ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోయబ్, జర్నలిస్టుల డిమాండ్ పూర్తిగా న్యాయమైనదని, ఇళ్ల స్థలాల మంజూరుకు ఎంపీజే సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని మరోసారి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి అరవపల్లి నగేష్, నాయకులు కప్పల మధు, ఎంపీజే రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఖాసిమ్, జిల్లా కార్యదర్శి రజబాలి తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికి

**- డిజిటల్ జస్టిస్ గ్రామీణ స్థాయి నుంచి చైతన్యం అవసరం.**

**- జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి.**

**- కలెక్టరేట్ లో ఘనంగా వినియోగదారుల దినోత్సవం.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వినియోగదారులకు సులభతరమైన సత్వరమైన న్యాయ పరిష్కారాన్ని అందించే దిశగా ప్రభుత్వాలు పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టాయని, దీనిలో భాగంగానే డిజిటల్ జస్టిస్ ద్వారా కేసుల పరిష్కారం చేపడుతున్నారని జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో "డిజిటల్ న్యాయవ్యవస్థ ద్వారా వినియోగదారుల సమస్యల పరిష్కారం" అనే అంశంపై నిర్వహించిన సదస్సులో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ వినియోగదారుల కోర్టులలో దాఖలు చేస్తున్నప్పటికీ చాలాకాలంగా పెండింగ్ లో వివిధ కారణాలతో ఉంటున్నాయన్నారు. అనవసర జాప్యం తగ్గించి సులభతరమైన విధానంలో త్వరితగతిన వినియోగదారుల సమస్యలు, కేసులు పరిష్కరించేందుకు డిజిటల్ న్యాయవ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు . ఇందులో ఉత్పత్తులు, సేవలలో లోపాలను ఎదుర్కొన్న వారు మోసపోయిన, నష్టపోయిన వినియోగదారులు తమ ఇంటి నుంచే ఆన్లైన్లో డిజిటల్ ప్లాట్ ఫారం ద్వారా కేసు నమోదు చేయవచ్చున్నారు నోటీసులు జారీ, విచారణ ప్రక్రియ, తీర్పుల వెల్లడి అంతా కూడా ఆన్లైన్లో జరుగుతుందన్నారు దీని ద్వారా కేసుల పురోగతి పెరుగుతుందన్నారు. వినియోగదారుల చైతన్యం నగరాలు, పట్టణాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు కళాశాలలు పాఠశాలల్లో వినియోగదారుల క్లబ్బులను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు.జిల్లా పౌరసఫరాల అధికారి కిష్టయ్య మాట్లాడుతూ వినియోగదారుల సంఘాల ప్రతినిధులు అందించినటువంటి సమాచారాన్ని ఆధారంగా చేసుకుని జిల్లాలో వినియోగదారుల సత్వర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.క్యాట్కో రాష్ట్ర అధ్యక్షులు శంకర్ లాల్ చౌరాసియా, డిసిఐసి అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, సీసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ లు మాట్లాడుతూ వినియోగదారుల సమస్యల పరిష్కారంలో జిల్లా యంత్రాంగం సహకరిస్తున్న తీరును కొనియాడారు. మహిళా సంఘాలకు ప్రత్యేకంగా వినియోగదారుల హక్కులు చట్టాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. వినియోగదారుల క్లబ్బుల ఏర్పాటుకు అధికార యంత్రాంగం సహకరించా లన్నారు. వినియోగదారుల హక్కులు బాధ్యతలను గుర్తించి ప్రతి ఒక్కరు ముందుకు సాగడం ద్వారా మార్కెట్లో జరుగుతున్న నష్టాలను నివారించుకో వచ్చున్నారు.
కార్యక్రమంలో సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ మేనేజర్



సంధ్యారాణి, జిల్లా లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్, ఫుడ్ సేఫ్టీ అధికారి కృష్ణమూర్తి, ఉద్యానవన శాఖ, పరిశ్రమల శాఖ అధికారులు, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు సత్యనారాయణ, తోట పూర్ణచంద్రరావు , సారంగం, వసంత, వెంకటస్వామి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, చౌకధరల దుకాణాల డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను అడిషనల్ కలెక్టర్ మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.

# ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కు వరుసగా నాలుగు రోజులు సెలవులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కు 25 నుండి 28 వరకు వరుసగా నాలుగు రోజులు సెలవు దినాలుగా వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఒక ప్రకటన విడుదల చేశారు. 25 క్రిస్మస్ పండుగ, 26న బాక్సింగ్ డే ప్రభుత్వ సెలవు,27 వారాంతపు సెలవు, 28 ఆదివారం అయినందున సెలవులు ఇస్తున్నట్లు తెలియజేశారు కావున రైతులు ఈ విషయాన్ని గమనించి మార్కెట్ కు ఎవరు సరుకులు తీసుకురావద్దని 29 నుండి యధా విధంగా మార్కెట్కు నడుస్తుంది తెలిపారు.

# విలేకరులతో మాట్లాడుతున్న ఏటుకూరి రామారావు

- పాలేరు డివిజన్ పెన్షనర్ల ఆరవ మహాసభను జయప్రదం చేయండి టిఎపిఆర్పిఏ పాలేరు
- డివిజన్ అధ్యక్షులు ఏటుకూరి రామారావు పిలుపు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం ఈనెల 27న రాజేశ్వరపురం గ్రామంలో జరిగే ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ పాలేరు డివిజన్ ఆరవ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం డివిజన్ అధ్యక్షులు ఏటుకూరి రామారావు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న అసమర్ధ విధానాల ఫలితంగా అనేక ఏళ్ల తరబడి ఈపీఎస్ 95 పెన్షన్ దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అనేక పోరాటాల ఫలితంగా కొన్ని సమస్యలు పరిష్కరించుకో గలిగిన అనేక సమస్యలు పెన్షనర్లను తీవ్రంగా వేధిస్తున్నాయన్నారు. పెండింగ్ సమస్యలు పరిష్కారం కావాలంటే అన్ని సంఘాలు, రంగాలకు చెందిన పెన్షనర్లు ఐక్యం కావాలన్నారు. ఐక్య ఉద్యమాల ద్వారానే ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవచ్చున్నారు. ఈ మహాసభలకు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చా రంగయ్య, నేలకొండపల్లి సబ్ ట్రెజరీ ఆఫీసర్ మోదుగు వేలాద్రి, అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎల్ గోపీచంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు వాసిరెడ్డి వీరభద్రం, వల్లంచెట్ల భాస్కరరావు హాజరవుతారన్నారు. ఈ మహాసభలో గత కార్యక్రమాలపై సమీక్షించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. పెన్షన్ దారులు ఉదయం 10 గంటలకు సకాలంలో హాజరై మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి సిహెచ్ భాస్కర్ రెడ్డి, కోశాధికారి దాసరి స్వామినాథం తదితరులు పాల్గొన్నారు...



# ఓసీల సింహగర్జనకు భారీగా తరలిరండి

- వినాయక కాలనీ అధ్యక్షులు పోలుసాని సుభాష్ రావు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**




హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో వచ్చే నెల జనవరి 11వ తేదీన నిర్వహించే ఓసీల సింహగర్జనకు వెలమ కులస్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని వినాయక కాలనీ అధ్యక్షుడు పోలుసాని సుభాష్ రావు పిలుపునిచ్చారు. బుధవారం రంగశాయిపేటలో ఓసిల సింహగర్జన బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఓసీ ల హక్కుల సాధనకు కలిసికట్టుగా పోరాటం చేయాలని అన్నారు. బహిరంగ సభ ద్వారా ఓసి ల ఐక్యతను చాటాలని తెలిపారు. అందుచే జనవరి11న జరగబోయే సభలో జిల్లాలోని వెలమ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనవిజయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సుభాష్ రావు వెంట శ్రీనివాస్ గుప్త తదితరులు ఉన్నారు.

# శ్రీ భద్రకాళి దేవస్థానంలో మాడవీధుల్లో అమ్మవారి ఊరేగింపుకు పెద్ద రథం తయారు చేయుటకు

- రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థపతి వల్లినాయగం నేతృత్వం లో.
- చైర్మన్, ధర్మకర్తల మండలి కార్యనిర్వాక అధికారి అర్చకులతో సమావేశం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న మాడవీధులలో శ్రీ భద్రకాళి అమ్మవారి ఊరేగింపు నిమిత్తం ఒక పెద్ద రథం తయారు చేయుటకు వరంగల్ పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశానుసారంగా తెలంగాణా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థపతి వల్లినాయగం 'నేతృత్వంలో దేవాలయ చైర్మన్ ధర్మకర్తల మండలి, కార్యనిర్వహణాధికారి, అర్చకులతో సమావేశం ఏర్పాటు చేసి రథమునకు సంబందించిన నమూనాలను పరిశీలించారు. దేవాలయ రథమునకు సంబందించిన 30 ఫీట్లు, 40 ఫీట్లు 50 ఫీట్ల ఎత్తుగలవి భవిష్యత్తును దృష్టిలో యుంచుకొని శాశ్వతంగా ఉండే విధంగా భక్తుల సౌకరార్ధం తరు నూచనలు, సలహాలు అందజేశారు. వీటికి సంబందించిన ప్లాన్లు ఎస్టిమేట్లు త్వరలోనే తయారు చేసి ఇవ్వగలనని శ్రీవల్లి నాయగం తెలిపారు. ఈ ప్లాన్లు వచ్చిన తదుపరి : ఎం.ఎల్.ఏ అధ్యక్షతన ఒక సమావేశం ఏర్పాటు చేసి తుది నిర్ణయం



తీసుకుంటామని ఆలయ చైర్మన్ ధర్మకర్తల మండలి తెలిపారు. ఈ సందర్భంగా స్థపతి వల్లి నాయగం కి చైర్మన్, ధర్మకర్తల మండలి దుశ్శాలువతో సత్కరించి అమ్మ వారి ప్రసాదములు అందజేశారు. ఈ సమావేశంలో చైర్మన్ డా? బి. శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, ఓరుగంటి పూర్ణచందర్, మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, అనంతుల శ్రీనివాస్, ఈఓ రామల సునీత, భద్రకాళి శేషు అయ్యగారు, అరకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు మా అధినేతకు కల్వకుంట్ల కవితక్క ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నూకల రాణి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు చేయడం జరిగింది ప్రపంచంలో కెల్లా శాంతి స్వరూపుడైన ఏసుప్రభు పుట్టినరోజు సందర్భంగా ప్రపంచంలో కేక్ కటింగ్ చేసి జీసస్ పుట్టినరోజు వేడుకలు జరుపుకునే పండుగ క్రిస్మస్ వేడుక చేసుకుంటారు కావున ప్రజలందరి సమక్షంలో ఏసుప్రభు వేడుకలు చర్చిలలో వేడుకలు జరుపుకుంటారు ఈ సందర్భంగా వరంగల్ జిల్లా %చీ.చీ% నగర్ కాలనీవాసులు అందరి సమక్షంలో చర్చిలో వేడుకలు చేయడం జరిగింది పండుగ సందర్భంగా నూతన వస్త్రాలు మహిళలందరికీ సుమారు వందకు పైగా చీరలు పంపిణీ చేయడం జరిగింది జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు కుచన రాహుల్ జి కల్పన మానస తదితరులు మహిళలు పాల్గొనడం జరిగింది.



# ప్రజల చైతన్యం తో వినియోగదారుల మోసాలకు చెక్/ అడ్డుకట్ట

- కోడిమాల శ్రీనివాసరావు, కోఆర్డినేటర్, కాలేజ్ కన్స్యూమర్ క్లబ్స్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కాలేజ్ కన్స్యూమర్ క్లబ్స్ కోఆర్డినేటర్ కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులు పరిరక్షణ పై చైతన్య కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 2019" ప్రజల చేతిలో ఒక బ్రహ్మాస్త్రం లాంటిదని ఈ చట్టం గురించి అవగాహన కలిగి చైతన్యంతో ఉత్పత్తిదారుల పంపిన దారుల నుండి రక్షించుకోవచ్చని ముఖ్యంగా నాణ్యతక ,తూనికలు కల్తీ పదార్థాలను నుండి రక్షించుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ప్రతి ఉత్పత్తికి భారత ప్రామాణిక సంస్థ బీస్ ఒక లోగోను ఏర్పాటు చేయడం జరిగినదని ఆ మార్కు గల ఉత్పత్తులను తీసుకొని రక్షణ పొందాలని ఉదాహరణకు బంగారహాభరణాలు అయితే హాల్ మార్క్ ,ఆహార పదార్థాలు పానీయాలు అయితే ఏజీ మార్క్ , ఎఫ్ ఎస్ ఎస్ ఐ . సిల్కు వస్త్రములు అయితే సిల్క్ మార్క్ ఫ్రిజ్జులు ఏసీలు అయితే ఏకో మార్క్ మిగతా అన్నిటికీ మార్కుగల వస్తువులనే వాడి తగిన రసీదు పొంది నాణ్యత లోపాలు, తూకంలో గాని, కల్తీ జరిగిన సందర్భంలో సంబంధిత అధికారులకు సమాచారం అందించి వారిపై తగును చర్యలు తీసుకునేందుకు సహకరించాలని, వినియోదారులు ప్రశ్నించే తత్వము అలపర్చుకున్నప్పుడే ఈ మోసాల నుండి రక్షించబడతామని ఫిర్యాదుల కొరకు 1915 గల టోల్ ఫ్రీ నెంబర్ లేదా ఆన్లైన్ ద్వారా కూడా ఫిర్యాదు చేసి నష్ట పరిహారం పొందచ్చని ఈ విషయాన్ని ముఖ్యంగా విద్యార్థులకు యువత అవగాహన కలిగించే కార్యక్రమంలో భాగంగా వరంగల్ పట్టణం లోని




హైస్కూల్ ,కళాశాల విద్యార్థులకు వ్యాసరచన మరియు వకృత్వ పోటీలు నిర్వహించి గౌరవ అడిషనల్ కలెక్టర్ చే పథకాలు ప్రశంస పత్రాలు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా కోడి మాల శ్రీనివాసరావు రూపొందించిన గోడ పత్రికను గౌరవ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మేడం, ఫుడ్ ఇన్స్పెక్టర్ ,లీగల్ అండ్ మెట్రాలజీ డిపార్ట్మెంట్ ఆఫీసర్, డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కృష్ణయ్య , క్యాట్కో రాష్ట్ర అధ్యక్షులు శంకర్ లాల్ చౌరాసియా, వరంగల్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సెంటర్ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, ఇండస్ట్రియల్ మేనేజర్ నరసింహమూర్తి , తదితరులు ఈ గోడపై పత్రికను ఆవిష్కరించి దీనిలోని సమాచార్ణాన్ని హాజరైన ప్రతినిధులకు వివరించారు.

# ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో

- ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ సెలెక్షన్ గ్రేట్
- కార్యదర్శి మల్లేశం ను శాలువాతో సత్కారం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ హాఫీజ్ ఆధ్వర్యంలో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి మల్లేశం ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ హాజరై మాట్లాడుతూ అర్హులైన హమాలి కార్మికులందరికీ లైసెన్సులు ఇన్సూరెన్సులు ఇవ్వాలని అన్నారు.అలాగే గుమస్తా,ధాడ్వాయి సంఘాలకు విశ్రాంతి గదులు ఉన్నట్లుగా మార్కెట్ యార్డులో పనిచేస్తున్న హమాలీ కార్మికులకులందరికి విశ్రాంతి గదులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కృష్ణ ,స్థానిక యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గాజర్ల శ్రీను, .కమలాకర్ గంధం కుమారస్వామి,జి. మనోహర్,ఎండి శంషుద్దీన్,సదానందం,కంప శ్రీకాంత్,రమేష్, దాసు తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , ఈ పండుగ ప్రేమ, శాంతి, కరుణ, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. క్రైస్తవ సోదర సోదరీమణులు మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలు హృదయపూర్వకంగా క్రిస్మస్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.క్రిస్మస్ పండుగ ద్వారా ప్రపంచానికి శాంతి సందేశం అందిందని, మానవత్వం, సహనం, పరస్పర గౌరవం వంటి విలువలను అందరికీ గుర్తు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన పేర్కొన్నారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని రెండు ప్రధాన చర్చిలకు ఒక్కొక్కటికి రూ. 1,00,000 చొప్పున మొత్తం రూ. 2 లక్షల నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ నిధులు క్రిస్మస్ వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేందుకు దోహదపడతాయని తెలిపారు.అదేవిధంగా నియోజకవర్గంలోని 50 చర్చిలకు సుందరీకరణ, అలంకరణ పనుల నిమిత్తం ఒక్కొక్క చర్చికి రూ. 30,000 చొప్పున నిధులు కేటాయించినట్లు చెప్పారు. ఈ చర్యలతో చర్చిల పరిసరాలు పండుగ శోభతో మరింత ఆహ్లాదకరంగా మారనున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవిస్తూ, అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతుందని నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. మతాల మధ్య ఐక్యత, సామరస్యమే




తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపని, ప్రజలంతా కలిసికట్టుగా పండుగలను జరుపుకోవడమే నిజమైన అభివృద్ధికి సంకేతమని అన్నారు.ఈ క్రిస్మస్ సందర్భంగా వరంగల్ పశ్చిమ ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, ఆరోగ్యం, సమృద్ధి నిండాలని కోరుకుంటూ, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.

# నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక నిక్రృష్టపు మాటలు

- రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా చలనం లేని సిఎం
- ఎక్స్ వేదికగా మండిపడ్డ కెటిఆర్

**హైదరాబాద్,డిసెంబర్24 నీలగిరి వార్త**

2028లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కోస్గి సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ మండిపడ్డారు. నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక నిక్రృష్టపు మాటలు మాట్లాడుతున్నారని 'ఎక్స్' వేదికగా ధ్వజమెత్తారు. 'జల హక్కులను కాపాడటం రేవంత్‌రెడ్డికి చేతకాదు. పాలమూరు ప్రాజెక్టు గొంతుకోసి.. సొంత జిల్లానే దగా చేస్తున్నారు. తెలంగాణ సోయిలేని.. రాష్ట్ర ప్రయోజనాలు రక్షించలేని వ్యక్తి రేవంత్‌రెడ్డి. శాసన సభలో.. జనసభలో ప్రతిచోటా కాంగ్రెస్ జలద్రోహాన్ని ఎండగడతాం. జనం అన్నీ గమనిస్తున్నారు.. సందర్భం వచ్చినప్పుడు తొక్కి నారతీస్తారు' అని కేటీఆర్ అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో 750 మందికి పైగా రైతులు మరణించినా సీఎం రేవంత్ రెడ్డికి కనీసం చీమ కుట్టినట్టు కూడా లేదని కేటీఆర్ విమర్శించారు. పంట కొనే దిక్కులేక కొనుగోలు కేంద్రం వద్దే జమ్మన్న అనే రైతు గుండెపోటుతో కుప్పకూలి మరణించడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. గద్వాల జిల్లా మానవపాడు మండలంలోని కలుకుంట్ల మొక్కజొన్న కేంద్రం వద్ద జరిగిన ఈ ఘటనకు పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిదే అని చెప్పారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చొద్దు

**- గీత దాటితే వేటు తప్పదు.- డీజీపీ శివధర్ రెడ్డి**

నీలగిరి వార్త హైదరాబాద్.




తెలంగాణ రాష్ట్ర పోలీసులకు డీజీపీ శివధర్ రెడ్డి, పోలీసు సిబ్బందిని అంతర్గత లేఖ ద్వారా హెచ్చరించారు. సివిల్ వివాదాల్లో (కుటుంబ సంబంధాలు, ఆస్తి విభజన, భూమి వివాదాలు మొదలైనవి) పోలీసులు తలదూర్చకూడదని, అటువంటి విషయాల్లో జోక్యం చేసుకుంటే తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గీత దాటితే వేటు తప్పదు"అనే సూక్తి గుర్తుచేస్తూ, పోలీసు స్టేషన్లను పంచాయితీ అడ్డాలుగా మార్చి సివిల్ తగాదాలు సెటిల్ చేస్తే ఎవరైనా (హోం గార్డు నుంచి ఐపీఎస్ అధికారి వరకూ) బాధ్యుడవుతారని హెచ్చరించారు. సివిల్ వివాదాలు సివిల్ కోర్టుల పరిధిలోకి వస్తాయి. ప్రతి పోలీసుకూ ఇది తెలుసు. అయినా వాటిపై దృష్టి సారించి, పోలీసు స్టేషన్‌లను సెటిల్మెంట్ సెంటర్లుగా మార్చడం తప్పు. ఇలాంటి ఫిర్యాదులు వస్తే, పార్టీలు/ పంచాయితీలకు మళ్లించాలి" అని పేర్కొన్నారు.ప్రస్తుతం వివాదాలను పరిష్కరించిన స్టేషన్లు, అధికారులపై తక్షణమే వేటు (కఠిన చర్యలు) పడుతుంది. ఎస్పీలు, సీపీలు, హోం గార్డులు ఎవరూ మినహాయింపు లేదు." అని తెలిపారు. పోలీసు యూనిఫామ్, అవినీతి కలిసి ఉండకూడదు. అక్రమాలు, నీతి లోపాలపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ముందు నిలబెట్టాల్సిన పోలీసులే అవినీతికి పాల్పడితే ప్రజల్లో నమ్మకం పోతుంది. మన ప్రవర్తన యూనిఫామ్‌కు గౌరవాన్ని, ప్రభుత్వానికి ప్రతిష్టను, సమాజంలో శాంతిని కల్పించాలి" అని కోరారు.

# కొక్కొండ గ్రామ అభివృద్ధికి కృషిచెయ్యండి - మాజీ మున్సిపల్ చైర్మన్ కురుమల సత్యనారాయణ

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.

ఎల్లారెడ్డి మండలం కొక్కొండ గ్రామ అభివృద్ధికి ఇటీవల నూతనంగా గెలిచిన గ్రామపంచాయతీ పాలకవర్గం కృషి చేయాలని ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆకాంక్షించారు. బుధవారం నూతన సర్పంచ్ ఎరుకల ఎంకమ్మ, ఉప సర్పంచ్ చాకలి ప్రణీత్ కుమార్, వార్డ్ మెంబర్లు నారాయణ, బాలయ్య తదితరులను శాలువా పూలమలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన కొక్కొండ గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు సమగ్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. మనస్ఫూర్తి మండల్ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.



# శ్రీధర్ గౌడ్ మార్గదర్శకంలో ప్రగతి పథం

**- ఆదర్శ గ్రామాలే లక్ష్యంగా నూతన సర్పంచుల సంకల్పం.**

నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి

గ్రామ పరిపాలనలో నూతన అధ్యాయం మొదలైంది. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ దిశానిర్దేశంలో నూతన సర్పంచులు అభివృద్ధి బాట పడుతున్నారు.అంకితభావంతో పనిచేయాలి: శ్రీధర్ గౌడ్ పిలుపునాగిరెడ్డిపేట్ మండల పరిధిలోని 18 గ్రామాల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ గౌడ్ సర్పంచులకు దిశానిర్దేశం చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు: లి ప్రజాపాలనలో భాగస్వామ్యం: అహంకారానికి తావులేకుండా ప్రజలతో కలిసి మెలిసి పనిచేస్తూ గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేయాలి. లి త్వరితగతిన సమస్యల పరిష్కారం: గ్రామాల్లో ఎదురయ్యే సమస్యలను తక్షణమే గుర్తించి పరిష్కరించడంలో సర్పంచులు చురుకైన పాత్ర పోషించాలి. లి సంక్షేమ పథకాల అమలు: ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్క అర్హుడికి అందేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.ఈ సన్మాన వేడుకలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిదివిటి కిష్టయ్య, రామచంద్రారెడ్డి, విట్టల్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ అకిరి గంగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మరియు పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ జిల్లాస్థాయి కమిటీలో సభ్యుడిగా పెద్ది రాజన్న

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :



మంచిర్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ పర్యవేక్షణ కమిటీ సభ్యుడిగా పెద్ది రాజు ఎంపిక చేస్తు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఉత్తర్వుల పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పెద్ది రాజన్న బుధవారం ప్రకటన ద్వారా కృత్ఞతలు తెలిపారు. మంచిర్యాల జిల్లా స్థాయి కమిటీలో సభ్యుడిగా నియమించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, రాష్ట్ర ఉపాధి కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిలకు కృతజ్ఞతలు తెలిపారు. తన పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో న్యాయపరమైన నిర్ణయాలు తీసుకుంటానని పేర్కొన్నారు.

# 27న వరంగల్ లో కే కన్వెన్షన్ హాల్లో పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

**- వరంగల్ అభివృద్ధిలో పద్మశాలీల పాత్ర సదస్సుకు ముఖ్య అతిథిగా.**

**- మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ ఐఏఎస్ డాక్టర్ పరికిపండ్ల నరహరి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం వరంగల్ చౌరస్తా లోని ఒక ప్రయివేట్ ఫంక్షన్ హల్ లో విశ్వ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ ప్రెస్ మీట్ లో సంఘ ప్రతినిధి కుసుమ సతీష్ మాట్లాడుతూ 27- 12- 2025 శనివారం రోజున సాయంత్రం ఐదు గంటలకు వరంగల్ చౌరస్తాలోని కే కన్వెన్షన్ హాల్ లో పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వరంగల్ అభివృద్ధిలో పద్మశాలీల పాత్ర అనే అంశంపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ ఐఏఎస్ డాక్టర్ పరికిపండ్ల నరహరి పాల్గొంటున్నారని కావున పద్మశాలి కులానికి చెందిన వివిధ రంగాల ప్రముఖులు, విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు,రిటైర్డ్ ఎంప్లాయిస్, వరంగల్ అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ ఈ సమావేశంలో భాగస్వామ్యమై విజయ



వంతం చేయగలరని పత్రికా ప్రకటన ద్వారా పద్మశాలి సంక్షేమ సంఘం ప్రతినిధి కుసుమ సతీష్ కోరనైనది. ఈ సమావేశంలో సంఘ ప్రతినిధులు తాళ్ల సమ్మన్న ,బేతి అశోక్ బాబు, బైరి మురళీ కృష్ణ, బాలెనే. స్మరక్ ,చిప్ప వెంకటేశ్వర్లు, బైరి శ్యాంసుందర్, కూచన క్రాంతి కుమార్, మెరుగు అశోక్, చిలువేరు రాజేందర్ ,చెన్నూరి దేవేందర్,ఆడెపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్ది మేడారం జాతర ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష

## - కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

నల్లబెల్లి మండలంలోని మద్ది మేడారంలో జనవరి 28, 29, 30 తేదీల్లో జరగనున్న జాతర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సత్య శారద బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీ లించి సమగ్రంగా సమీక్షించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాతరను సజావుగా నిర్వహించేందుకు అధికారులకు తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా రోడ్ల అభివృద్ధి, లైటింగ్ ఏర్పాటు, ఆలయ పరిసరాల కలరింగ్ పనులు, అత్యవసర సేవల కోసం మెడికల్ క్యాంపుల ఏర్పాటు, భక్తులకు అవసరమైన త్రాగునీటి వసతులు, వాహన రద్దీని నియంత్రించేందుకు పార్కింగ్ స్థలాల కేటాయింపు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో విస్తృతంగా చర్చించారు.అలాగే మద్ది మేడారం ప్రధాన పూజారి దురిశెట్టి నాగరాజు తో మాట్లాడి జాతర నిర్వహణకు కావలసిన అవసరాలను తెలుసుకున్నారు.గత జాతర నిర్వహణ చేసిన ఏర్పాటును పరిశీలించి, ఈ జాతరకు చేసే ఏర్పాట్ల నివేదికలు సమర్పించాలని నల్లబెల్లి తహసిల్దార్ ను ఆదేశించారు.అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన జాతర నిర్వహణ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఇజ్జగిరి, నాగ



రాజుపల్లి సర్పంచ్ ఎరుకలి లలిత, నల్లబెల్లి ఎమ్మార్వో ముప్పు కృష్ణ, ఎంపీడీవో శుభం నివాస్, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ కలెక్టరేట్లో మేడారం, మద్ది మేడారం జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించిన

## - కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జనవరి 28 నుండి 31 వరకు ములుగు జిల్లా మేడారం లో నిర్వహించనున్న శ్రీ సమ్మక్క సాలమ్మ జాతర నేపథ్యంలో జిల్లాలో భక్తుల సౌకర్యార్థం పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర, నల్లబెల్లి మద్ది మేడారం జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ముందస్తు ప్రణాళికతో సమర్ధవంతంగా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. గత మేడారం అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం మేడారం జాతర సందర్భంగా భక్తుల రాకపోకలకు అనువుగా తాత్కాలిక ఆర్‌టీసీ బస్టాండ్ ఏర్పాటు కోసం క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన చేపట్టారు. లక్ష్మీపురం పరిధిలోని ఎస్‌ఎన్‌ఎం క్లబ్ ఓ సిటీ గ్రౌండ్‌లను సందర్శించి, బస్టాండ్ ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను సంబంధిత



అధికారులతో కలిసి పరిశీలిం చారు.ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యా రాణి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి రాజేందర్, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివ రావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ సునీత, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఇజ్జగిరి, ఆర్డీఓ సుమా, డిపిఓ కల్పన,జిల్లా ఫైర్ అధికారి రెడ్డి, ఆర్‌టీసీ డిఎం ధరమ్ సింగ్ కుడా పిఓ అజిత్ రెడ్డి, పోలీస్, రెవెన్యూ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచులు ప్రలోభాలకు తలొగ్గి పార్టీ మారవద్దు

## - మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచులు అధికార పార్టీ ప్రలోభాలకు తలొగ్గి.. పార్టీ మారవద్దని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని వెలమ కన్వెన్షన్ హాల్?లో బుధవారం బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో గ్రామ పంచాయతీలకు నయా పైసా మంజూరు చేయలేదని విమర్శించారు. వచ్చే రెండేళ్లు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి నిధులు విడుదల చేయబోదని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వమే పంచాయతీలకు నేరుగా నిధులు విడుదల చేస్తుందన్నారు. ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని సర్పంచులుగా గెలిపించారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆదర్శంగా నిలవాలని సూచించారు. కేసీఆర్ చూపిన బాటలో నడిచి పల్లెల అభివృద్ధికి కట్టుబడి ఉండాలన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అప్పుడు గడిచిన రెండు సంవత్సరాల నిధులను విడుదల చేసి గ్రామాల రూపురేఖలను మార్చడానికి పని చేస్తామని భరోసా ఇచ్చారు. అధికార పార్టీ ఏమైనా ఇబ్బందులు పెడితే జిల్లాలో లీగల్ టీంను సంప్రదించాలని సూచించారు. ఎలాంటి ఖర్చు లేకుండా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్




ప్రేంకుమార్, మాజీ జెడ్పీటీసీలు గోపి గౌడ్, రాంరెడ్డి, నల్లవెల్లి అశోక్, పార్టీ మండలాధ్యక్షుడు బాలచంద్రం, రాజాగౌడ్, ప్రభాకర్ రెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి బలవంత్ రావు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# క్రెడా ఆధ్వర్యంలో సర్పంచులకు ఘనంగా సన్మానం

**- చండీ మంత్రాలయంలో క్రెడా సభ్యులు అయి ఉండి నూతనంగా గెలుపొందిన ప్రజాప్రతినిధులకు..**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

గ్రామాలు కలలుగన్న స్వరాజ్యం సిద్ధించాలంటే గ్రామ ప్రజలు ఎంతో నమ్మకంతో మిమ్మల్ని సర్పంచ్లుగా ప్రజా సేవకులుగా గ్రామ ప్రథమ పౌరులుగా ఎన్నుకోవడం జరిగింది గ్రామపంచాయతీ అనంగానే నేనే పెద్ద అన్ని నేను చెప్పిందే నడవాలి. ఎవరు నాకు ఎదురులేరు అన్ని నేనే అనుకుంటే పొరపాటే మీ భుజస? ఒడాల పైన గ్రామ ప్రజలు బరువు బాధ్యతలు గౌరవం మర్యాద అధికారం కట్టబెట్టడం జరిగింది వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ ప్రథమ పౌరులు అనగానే నేనే పెద్ద అని కాకుండా గ్రామానికి మొదటి సేవకునిగా ఉంటానని , గ్రామంలో అందరూ నా కుటుంబ సభ్యులేనని అందరూ నాకు సమానమేనని నేను అందర్నీ కలుపుకొని కలిసి ముందుకు నడుస్తానని గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తానని ఎవరైతే అనుకొని ముందుకు వెళ్తారో...వారు ముందు ముందుకు భవిష్యత్తులో మంచి స్థానంలో ఉంటారని అందరి మన్ననలు పొందుతారని కామారెడ్డి రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అండ్ ఏజెంట్స్ అసోసియేషన్ క్రెడా సన్మాన కార్యక్రమంలో నూతన సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులకు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్రెడా కార్యవర్గం గౌరవ సభ్యులు అందరూ ప్రేమతోని హృదయ పూర్వకంగా నూతనంగా ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులను సన్మానం చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు , ఈ కార్యక్రమంలో సర్పంచులు రవి తేజ గౌడ్, సంజీవరెడ్డి , సదర్ నాయక్, కృష్ణాజి రావు, నరేష్, శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్



శ్రావణ్ గౌడ్ , వార్డు సభ్యులు ఎల్లారెడ్డి , విట్టల్ శ్రీనివాస్, నరేష్ రెడ్డి ,బాలు నాయక్ లింగా రెడ్డి, దశరథ నాయక్, నూతన ప్రజాప్రతినిధులకు..క్రెడా అధ్యక్షులు నర్సాగౌడ్ ఉపాధ్యక్షులు దేవదాస్ కార్యదర్శి రామచంద్రనాయక్ కోశాధికారి రాజలింగం, రాజ్ కుమార్, మాజీ అధ్యక్షులు గంజి సతీష్, బద్దం రాజు, మాజీ ఉపాధ్యక్షులు దేవసేన పటేల్, ప్రేమ్ నాయక్ , దశరథ్ రెడ్డి, శంకర్ గౌడ్, జగదీష్ యాదవ్, భూమేష్ యాదవ్, సంజీవరెడ్డి, మచ్చ రాజయ్య, లింగం యాదవ్, బోడ రాములు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజన్న భీమేశ్వర స్వామి ఆలయంలో 15 రోజుల హుండీ లెక్కింపు





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడశ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడకు అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో 15 రోజుల హుండీ లెక్కింపు నిర్వహించారు

**హుండీ ఆదాయం:**

నగదు: ? 71,80,529(డెబ్బై ఒక లక్షల ఎనభై వేల ఐదు వందల ఇరవై తొమ్మిది రూపాయలు)బంగారం: 35 గ్రాముల 200 మిల్లీగ్రాములువెండి: 3 కిలోల 100 గ్రాములుఈ హుండీ లెక్కింపునుఆలయ ఈఓ ఎల్. రమాదేవి కరీంనగర్ ఏసీ ఆఫీస్ ఇన్స్పెక్టర్ రాజమౌళి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలోఆలయ సహాయక కార్యనిర్వాహణ అధికారులు, పర్యవేక్షకులు,ఎస్పీఎఫ్ సిబ్బంది,హోమ్ గార్డ్స్, ఔట్సోర్సింగ్ సిబ్బంది,శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

**మరో ముఖ్య సమాచారం**

శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దత్తత దేవాలయమైన శ్రీ నాంపల్లి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో

**9 నెలల హుండీ ఆదాయం:**

నగదు: ? 15,47,828(పదిహేను లక్షల నలభై ఏడు వేల ఎనిమిది వందల ఇరవై ఎనిమిది రూపాయలు) అని ఈఓ రమాదేవి తెలిపారు.

# వైభవంగా మాసశివరాత్రి పూజామహోత్సవము

- ,బ్ర.శ్రీ గంగవరం ఆంజనేయ శర్మ గురువు ఆశీస్సులతో..

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త....**



కామారెడ్డి పట్టణ కేంద్రంలో శ్రీ సంకష్టహర మహా గణపతి దేవాలయం బుధవారం రోజు తెలంగాణ కాణిపాక వరసిద్ధి వినాయకుడిగా భక్తులందరిచేత కొలువబడుతున్న మన కామారెడ్డి పట్టణము పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ(శివపురము)లో కొలువైన శ్రీ సంకష్టహరమహాగణపతి క్షేత్రములో ప్రపంచములోనే మొట్టమొదటిసారిగా నవగ్రహాల చిహ్నాములతో కూడిన దివ్యస్ఫటిక మహాశివలింగము(శ్రీ భవానీ సమేత గ్రహమండలేశ్వర స్వామి వారికి )నకు మాసశివరాత్రిని పురస్కరించుకొని ఈరోజు సాయంకాలము 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు భక్తులందరిచేత సామూహిక రుద్రాభిషేక విశేషపూజా కార్యక్రమము,తీర్థప్రసాద వితరణ జరిగాయి. ఇట్టి కార్యక్రమములో ఆలయకమిటి సభ్యులు,భవానీ మహిళా సభ్యులు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ భవానీ గ్రహమండలేశ్వర స్వామి వారి కృపకు పాత్రులైనారు. పురోహితులు....బ్ర.శ్రీ యజ్ఞం సంపత్కుమార శర్మ,(ప్రధానార్చకులు)సెల్ -8885299917.ఆలయ కమిటి :1సుతారి అంజయ్య (అధ్యక్షులు)సెల్:94419544942.బొంబోతుల రవీందర్ గౌడ్ (ప్రధాన కార్యదర్శి)సెల్:9951053183.బెల్దె విశ్వనాథం (కోశాధికారి) సెల్:9848 149611మరియు కార్యవర్గ సభ్యులుశ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రము,పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ(శివపురము),కామారెడ్డి (జిల్లా మం),తెలంగాణ.

# మల్యాలపల్లిలో ప్రజల ఊపిరికి ముప్పు..!!






గ్రామస్తుడు ముష్కే సంతోష్ యాదవ్

- ఇళ్లలోకి ప్లాస్టిక్ విష పొగతో నిండుతున్న గాలులు
- పిల్లలు, వృద్ధుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:**

**డిసెంబర్ 24:**

గ్రామం అంచున, ప్రజలు నివసించే ఇళ్లకు అతి సమీపంలో రాజీవ్ రహదారి వెంట మున్సిపల్ వేస్టేజ్‌ను అక్రమంగా డంప్ చేయడం మల్యాలపల్లి ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తోంది. రోజురోజుకూ పెరుగుతున్న చెత్త కుప్పలు, వాటిని తరచూ కాల్చడం వల్ల గ్రామం మొత్తం విషవాయువులతో నిండిపోతోంది. దీంతో గ్రామం మొత్తం ఉక్కిరిబిక్కిరి అవుతోందని స్థానికులు వాపోతున్నారు. డంపింగ్ యార్డ్ నుంచి వ్యాపిస్తున్న ఈగలు, దోమలు ఇళ్లలోకి చొరబడడంతో చిన్నారులు జ్వరాలు, దగ్గు, చర్మవ్యాధులతో బాధపడుతున్నారు. మహిళలు, వృద్ధులు ఇంట్లో ఉండలేని దుస్థితి నెలకొంది. మరోవైపు ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం వల్ల వెలువడుతున్న భయంకరమైన దుర్వాసనతో కూడిన విషపూరిత పొగ గ్రామాన్ని కమ్మేస్తోంది. పొగ తట్టుకోలేక ప్రజలు కిటికీలు, తలుపులు మూసుకుని జీవించాల్సి వస్తోందని వాపోతున్నారు. ప్రత్యేకంగా గుండె, ఊపిరితిత్తుల సమస్యలు ఉన్న వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళ పొగ మరింతగా వ్యాపించడంతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని గ్రామస్తులు చెబుతున్నారు.

“ఇది చెత్త కాదు మాకు మృత్యు మంటలు. రోజూ విషవాయువు పీల్చుకుంటూ బతకాలా?” అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల ఆవేదన :**

ఈ సందర్భంగా గ్రామస్థుడు,మాజీ కార్పొరేటర్ కోదాటి ప్రవీణ్ మాట్లాడుతూ, “నివాస ప్రాంతాల్లో చెత్తను డంప్ చేయడం, కాల్చడం ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు-2016కు పూర్తిగా విరుద్ధం. ఇది స్పష్టమైన పర్యావరణ నేరం. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి” అని డిమాండ్ చేశారు. ముష్కే సంతోష్ యాదవ్ మాట్లాడుతూ,“రోజూ విషపూరిత పొగ పీల్చుకుంటూ జీవించాల్సి వస్తోంది. రాత్రిళ్లు నిద్ర కూడా రావడం లేదు. అధికారులు వచ్చి ఒక్కసారి పరిస్థితి చూస్తే మా బాధ అర్థమవుతుంది” అని ఆవేదన వ్యక్తం చేశారు. పుణుల హెచ్చరిక నివాస ప్రాంతాల్లో చెత్త డంపింగ్ చేయడం, కాల్చడం పర్యావరణ కాలుష్య నియంత్రణ చట్టాలకు విరుద్ధమని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల ప్రజల ఆరోగ్యంపై



గ్రామస్తుడు మాజీ కార్పొరేటర్ కోదాటి ప్రవీణ్

దీర్ఘకాలిక ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్, అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ తక్షణమే స్పందించి మల్యాలపల్లి పక్కన జరుగుతున్న మున్సిపల్ వేస్టేజ్ డంపింగ్‌ను వెంటనే నిలిపివేయాలని, గ్రామ ప్రజల ప్రాణాలు కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల కలలు సాకారం అవుతున్నయని అన్నారు ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు ఇందిరమ్మ ఇళ్లు పథకం వల్ల ప్రజల జీవితాల్లో వెలుగులు పూస్తున్నాయని,ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.



# అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఫైర్ సిబ్బంది అవగాహన

- అగ్నిమాపక శాఖ సీఐ అనిల్ కుమార్ అవగాహన
- రాజన్న లడ్డు తయారీ విభాగంలో అవగాహన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లడ్డు తయారీ విభాగంలో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వేములవాడ అగ్నిమాపక శాఖ సీఐ అనిల్ కుమార్ అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో భయాందోళనలకు లోనుకాకుండా సమయోచితంగా తగిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన వివరించారు ఈ అవగాహన కార్యక్రమం ఆలయ ఈఓ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించబడగా అగ్నిమాపక సిబ్బంది దేవాలయ అధికారులు పాల్గొన్నారు.




# బీజేపీలో చేరిన బూరుగుపల్లి సర్పంచ్ పెంచాల సౌమ్య మహేష్

- బీజేపీ నాయకులు సూదుల సాయి అక్షిత్ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం బూరుగుపల్లి లో సూదుల సాయి అక్షిత్ అధ్యక్షతన బీజేపీ లో చేరిన బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య మహేష్ తదితరులు ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ బిజెపి సర్పంచ్, ఉప సర్పంచులు అధికారపక్షం, ప్రతిపక్షం.. మన పార్టీ, ప్రత్యర్థి పార్టీ అన్న భావనను తీసెయ్యాలి. ఎక్కడా ఘర్షణ వాతావరణం ఉండొద్దు. గ్రామంలో ప్రతి ఒక్కరినీ కలుపుకొనిపోతూ, అన్ని పార్టీల నాయకులతో కలిసి గ్రామాలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగాలి అని తెలిపారు.




# బిఆర్ఎస్ యూత్ నాయకుడిని పరామర్శించిన చల్మెడ నాయకులు

- బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి
- చల్మెడ లక్ష్మీనరసింహారావు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన మంత సందీప్ తండ్రి మంత కనకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం వారి స్వగ్రామమైన బెజ్జంకి మండలం కల్లేపల్లికి గ్రామానికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు స్వయంగా వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు పట్టణ కార్యదర్శి కందుల క్రాంతికుమార్ మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్ నిమ్మశెట్టి విజయ్ జోగిని శంకర్ తదితరులు ఉన్నారు.




# ప్రజా సమస్యలపై పోరాటమే ఎన్‌సీపీ లక్ష్యం

- ఎన్‌సీపీ పార్టీ కేంద్ర కార్యదర్శి బిజ్జు మోహన్ శ్రీవాత్సవ్

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 24 :**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలే ఎన్‌సీపీ ప్రధాన లక్ష్యమని పార్టీ కేంద్ర కార్యదర్శి బిజ్జు మోహన్ శ్రీవాత్సవ్ పేర్కొన్నారు. బుధవారం ఎఫ్సీఐలోని ఆర్ఆర్ గార్డెన్‌లో జరిగిన ఎన్‌సీపీ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి ముందుగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో బీ పవర్ హౌజ్ నుంచి మెయిన్ చౌరస్తా వరకు నిర్వహించిన భారీ ర్యాలీతో కేంద్ర నాయకులకు ఘన స్వాగతం పలికారు.సమావేశంలో బిజ్జు మోహన్ శ్రీవాత్సవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందాలంటే ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎన్‌సీపీ ఎదగాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి సమస్యలను గుర్తించి పోరాటాలు చేయాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీని విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీగా పాల్గొన్నారు.



# సబ్దాల్పూర్ అభివృద్ధి పథంలో సర్పంచ్ స్వప్న సాయిలు

- జీవాల ఆరోగ్యమే లక్ష్యంగా నట్టల నివారణ మందుల పంపిణీ - సబ్దాల్పూర్,

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

గ్రామ ప్రజల సంక్షేమమే కాకుండా, గ్రామంలోని పాడి పంటలు, జీవాల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ సర్పంచ్ స్వప్న సాయిలు ఆదర్శంగా నిలుస్తున్నారు. సబ్దాల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో పశుసంవర్ధక శాఖ సహకారంతో మేకలకు, గొర్రెలకు ఉచితంగా నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

**అభినందనీయమైన సర్పంచ్ చొరవ:**

గ్రామ సర్పంచ్ స్వప్న సాయిలు పదవిని చేపట్టిన నాటి నుండి గ్రామాన్ని అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలపడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. ముఖ్యంగా రైతులకు, పశుపోషకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆమె ముందుంటున్నారు. ఈ రోజు జరిగిన మందుల పంపిణీ కార్యక్రమంలో ఆమె స్వయంగా పాల్గొని, జీవాల ప్రాముఖ్యతను, వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల పశుపోషకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గ్రామస్తులు ఆమె అంకితభావాన్ని చూసి “మా సర్పంచ్ గారు ప్రజల మనిషి” అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు:**

ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటుగా:
లి ఉప సర్పంచ్: శకుంతల పర్వయ్య



లి వార్డ్ మెంబర్లు మరియు గ్రామ పెద్దలు వీరందరూ కలిసి పశుపోషకులకు మందుల వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ మేకలకు తప్పనిసరిగా నట్టల నివారణ మందు వేయించి, ఆర్థిక నష్టాల నుండి బయట పడాలని సూచించారు.

# అన్నసాగర్ ప్రగతి ప్రస్థానం షురూ: ఎల్లారెడ్డి ఎంపీడీవోతో నూతన సర్పంచ్ పాలపర్తి స్రవంతి - సాయగౌడ్ భేటీ

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**

అన్నసాగర్ గ్రామ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా నూతన పాలకవర్గం కార్యాచరణ ప్రారంభించింది. బుధవారం ఎల్లారెడ్డి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ని అన్నసాగర్ నూతన సర్పంచ్ పాలపర్తి స్రవంతి - సాయగౌడ్, ఉపసర్పంచ్ జి. నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు.

**అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి:**

పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం అధికారికంగా మండల స్థాయి అధికారులతో సమన్వయం పెంచుకునే దిశగా ఈ భేటీ జరిగింది. గ్రామంలోని మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై ఎంపీడీఓతో చర్చించారు. గ్రామ సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తామని, అన్నసాగర్‌ను మండలంలోనే మేటి గ్రామంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ స్రవంతి సాయగౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

**ఉత్సాహంగా పాల్గొన్న యువత - పెద్దలు:**

నూతన సర్పంచ్, ఉపసర్పంచ్‌ల వెన్నంటి ఉండి గ్రామాభివృద్ధిలో భాగస్వాములవుతామని ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు స్పష్టం చేశారు.



# 27వ వార్డులో వాటర్ ప్లాంట్ సమస్య పరిష్కరించాలి

- మున్సిపల్ కమిషనర్ కు బీజేపీ నేత రేగుల శ్రీకాంత్ వినతి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని భగవంతరావు నగర్ 27వ వార్డు నిరుపయోగంగా ఉన్న ఉచిత వాటర్ ప్లాంట్‌పునరుద్ధరించాలని మున్సిపల్ కమిషనర్ జి అన్వేష్ కు భారతీయ జనతా పార్టీ నాయకులు రేగుల శ్రీకాంత్ బుధవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రేగుల శ్రీకాంత్ మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా గత కొద్ది రోజులుగా వాటర్‌ప్లాంటులో మోటార్ సమస్య, కరెంట్ బిల్లు బాకీలు, ప్యూరిఫైడ్ మిషన్ పనిచేయకపోవడంతో మూతపడిందని తెలిపారు. దీంతో స్థానిక ప్రజలకు త్రాగునీటి సమస్య ఏర్పడిందని అన్నారు. త్రాగునీటి కొరకు సుదూర ప్రాంతాలలోఉన్న ఇతర ప్రైవేట్ వాటర్ ప్లాంట్లకు వెళ్ళాల్సి వస్తుందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులకుపడాల్సి వస్తుందన్నారు. వార్డులో నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్లాంటులో సమస్యలను పరిష్కరించి, వినియోగంలోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లక్ష్మీరాజం స్థానిక ప్రజలు వెంకటస్వామి, ఆకాష్ తదితరులు ఉన్నారు.



# సేవా భావమే క్రిస్మస్ సారాంశం సర్పంచ్ అంబోతు రవి కుమార్

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 24 :**

టిటిఎస్ అంతర్గాం గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద క్రిస్మస్ వేడుకలు సర్పంచ్ అంబోతు రవి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు వరం, జైకుమార్, దాస్, ప్రసన్నకుమార్, ఇషాక్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సర్పంచ్ అంబోతు రవి కుమార్ మాట్లాడుతూ, జీసస్ క్రీస్తు జీవితం సేవా భావానికి ప్రతీక అని అన్నారు. పేదల పట్ల కరుణ, బాధితుల పట్ల సహానుభూతి చూపడమే జీసస్ బోధనల సారమని పేర్కొన్నారు. గ్రామంలో ఐక్యత, సోదరభావం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో ఎంపీడీఓ తిరుపతి, డిప్యూటీ ఎంపీడీఓ కర్ణాకర్, ఎంపీవో వేణు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# అధికారుల సమన్వయంతోనే గ్రామ ప్రగతి

- ఎల్లారెడ్డి పోలీసు అధికారులతో మత్తమాల సర్పంచ్ విజయ్ కుమార్ భేటీ

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:**

మత్తమాల గ్రామ నూతన సర్పంచ్ బి.విజయ్ కుమార్, గ్రామ పెద్దలతో కలిసి ఎల్లారెడ్డి సిఐ దొరవారి రాజారెడ్డి, మరియు ఎస్సై బొజ్జ మహేష్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధికారులకు శుభాకాంక్షలు తెలిపి, గ్రామ అభివృద్ధి మరియు శాంతిభద్రతల అంశాలపై చర్చించారు.?గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు పోలీసు యంత్రాంగం సహకారం కావాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఉషా గౌడ్ మరియు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని అధికారులకు పుష్పగుచ్ఛాలు అందజేశారు.





# ఏడాదిలో జిల్లాలో గణనీయంగా తగ్గిన నేరాలు-ఘోరాలు”

## - ఎస్పీ రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో ఈ ఏడాది పూర్తయ్యే వరకు నేరాలు-ఘోరాల సంఖ్య గణనీయంగా తగ్గినట్లు ఎస్పీ రాజేష్ చంద్ర మీడియాకు వెల్లడించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఆయన క్రైమ్ అన్యువల్ బుక్ లెట్ ను విడుదల చేశారు. 2024, 2025 సంవత్సరంలో 698 ఆస్తి సంబంధిత నేరాలు, 34 హత్యలు, 43 కిడ్నాప్, 67 రేప్ కేసులు, 470 రోడ్డు ప్రమాద కేసులు, 1315 ఇతర కేసులు, 550 స్పెషల్ లోకల్ చట్టాల కేసులు కాగా 492 మిస్సింగ్ కేసులు నమోదైనట్లు వివరించారు. ఈ ఏడాది గత ఏడాది కంటే హత్య కేసులు తగ్గినట్లు చెప్పారు. ఈ కేసులలో నిందితులందరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ఆస్తి సంబందిత నేరాలు కూడా తగ్గడంతో పాటు 47% కేసులను ఛేదించి నేరస్తులను అరెస్ట్ చేసి 40% సొత్తు ఇప్పటికే స్వాదీనం చేసుకొని బాధితులకు అంధించడం జరిగిందన్నారు. మహిళలకు సంబంధిత నేరాలు కూడా తగ్గాయన్నారు. డీఎస్పీ కార్యాలయాల్లో ఫ్యామిలీ కౌన్సిలింగ్ కూడా నిర్వహిస్తూ సమస్యలు పరిష్కరించేలా ప్రయత్నిస్తున్నామన్నారు. షీ టీమ్ లు ప్రతి సబ్ డివిజన్ లో చురుకుగా పని చేస్తున్నాయని వివరించారు. తగ్గిన రోడ్డు ప్రమాదాలు జిల్లాలో రోడ్డుప్రమాదాల నివారణకు తీసుకున్న భద్రతా చర్యలు, కట్టుదిట్టమైన నిబంధనల అమలు ఫలితంగా ఈ సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలు, మరణాల సంఖ్య గత సంవత్సరంతో పోల్చితే గణనీయంగా తగ్గినట్లు ఎస్పీ వివరించారు. 2024లో 525 రోడ్డు ప్రమాదాలు జరుగగా 2025 లో 442 కి తగ్గించగలిగామన్నారు. మరణాల కేసులు 262 నుండి 200 కి తగ్గాయాని తెలిపారు. గత యేడు 275 మంది మరణించగా ఈ యేడు 211 మంది మరణించారన్నారు. మరణాలలో కూడా 24% తగ్గుదల ఉన్నదన్నారు. ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ లు రోడ్డు ప్రమాదాలను తగ్గించి వెలకట్టలేని విలువైన ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశముతో ప్రతీరోజు వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్, లైసెన్స్ లేని వారిని, అతివేగంగా ప్రయాణించే వారిని గుర్తించి చలానాలు వేయడం, హాట్ స్పాట్స్ వద్ద ప్రత్యేక చర్యలు తీసుకోవడం చేస్తున్నామని చెప్పారు. అలాగే సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు, లోక్ అదాలత్ లో నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నామన్నారు. మత్తు పదార్థాల నివారణ ఈ ఏడాది 23 ఎన్డీపీఎస్ /గంజాయి/నిషేదిత మత్తు పదార్థాలు కలిగిఉన్న, అమ్మిన, రవాణా, వ్యాపారం చేసిన వారిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. సుమారు రూ.8,59,750విలువ గల (6.67) కిలోల గంజాయి/నిషేదిత మత్తు పదార్థాలు, 43 గంజాయిమొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు నిందితులకు పలు రకాల శిక్షలు విధించడం జరిగిందన్నారు. 4169 మొబైల్ ఫోన్ల రికవరీ మొబైల్ ఫోన్ పోయినా లేదా దోపిడీకి గురైన బాధితులకు సత్వర న్యాయం అందిస్తున్నామరు. ఈ ఏడాది సీఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా 1,722 మొబైల్ ఫోన్లు (సుమారు ?2.75 కోట్ల విలువ) రికవరీ చేసి బాధితులకు అందజేశారు. సీఈ ఐ ఆర్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు మొత్తం 4,169 ఫోన్లు (సుమారు ?6.67 కోట్ల విలువ) తిరిగి పొందినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఫోన్ పోయిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి, సిమ్ బ్లాక్ చేయాలని ప్రజలకు సూచించారు. డయల్-100 కు 41745 కాల్స్ డయల్ -100కు ఈ సంవత్సరంలో 41745 కాల్స్ రాగా వీటిలో 253 కేసులు నమోదు చేయగా మిగితావి వివిధ విధాలుగా అటెండ్ చేయడం జరిగిందన్నారు. ఆపరేషన్ స్మైల్/ముష్కాన్ ఆపరేషన్ స్మైల్/ముష్కాన్ లో భాగంగా ఈ సంవత్సరం 18 సం.లోపు బాల కార్మికులుగా పనిచేస్తున్న 108 మందిని గుర్తించి వారి తల్లి తండ్రులకు అప్పగించి తిరిగి వారిని బడిలో చేర్పించినట్లు ఎస్పీ తెలిపారు. అలాగే 14 కేసులు కూడా నమోదు చేశామన్నారు. అలాగే ఆపరేషన్ కవాచ్, పోలీస్ విత్ కిడ్స్ తదితర కార్యక్రమాలు చేపట్టామన్నారు. వరద సహాయం లో



పోలీసులు.. జిల్లాలో భారీ వర్షాలు కురిసి పలు ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనగా వెంటనే స్పందించిన పోలీస్ శాఖ సహాయక చర్యలు చేపట్టి 1251 మందిని రక్షించి, 2478 మందిని సురక్షిత ప్రాంతాలు/రిలీఫ్ క్యాంపులకు తరలించడం జరిగిందన్నారు. భారీ వర్షాల కారణంగా ఎన్‌హెచ్%-%44 దెబ్బతిని తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడగా అన్ని జాగ్రత్తలు, చర్యలు తీసుకొని వాహనాలను సురక్షిత, క్రమబద్ధమైన రాకపోకలను సాగించినట్లు చెప్పారు. అంతరాష్ట్ర గ్యాంగ్ ల పట్టివేత జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో అంతర్రాష్ట్ర నకిలీ కరెన్సీ రాకెట్‌ను ఛేదిస్తూ దేశవ్యాప్తంగా విస్తరించిన ముఠాపై కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందని ఎస్పీ చెప్పారు. ఈ కేసులో ఇప్పటివరకు 8 రాష్ట్రాలలో 13 మందిని అరెస్ట్ చేసి, వారిలో 8 మందిపై పీడీ యాక్ట్ అమలు చేయడంతో పాటు భారీగా నకిలీ కరెన్సీ, నగదు, నేరానికి ఉపయోగించిన పరికరాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. నేరస్తులు సోషల్ మీడియా వేదికగా అమాయకులను మోసం చేస్తూ తక్కువ సమయములో ఎక్కువ మొత్తములో సంపాదించాలనే దురుద్దేశంతో ఈ నేరాలకు పాల్పడ్డట్లు దర్యాప్తులో తేలిందన్నారు. నకిలీ కరెన్సీ వంటి ఆర్థిక నేరాలపై కామారెడ్డి పోలీసులు ఉక్కుపాదంతో చర్యలు కొనసాగిస్తారని స్పష్టం చేశారు. పార్ధి గ్యాంగ్-1 : దేవన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మొత్తం 9 రాబరీ కేసులను సమగ్రంగా దర్యాప్తు చేసి మొత్తం ఏడుగురు నిందితులను గుర్తించి అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వారిలో తరచూ నేరాలకు పాల్పడుతూ సమాజములో భయం నెలకొల్పుతున్న నలుగురుపై పీడీ యాక్ట్ అమలు చేయడం జరిగిందన్నారు. పార్ధి గ్యాంగ్- 2: గత కొంత కాలంగా జాతీయ రహదారులపై ఆగిఉన్న వాహనదారులపై దాడులు చేసి దారి దోపిడీలు, అలాగే గ్రామాల్లో ఇండ్ల దోపిడీలకు పాల్పడుతున్న పార్ధి అంతర్రాష్ట్ర దారి దోపిడి ముఠాకు చెందిన నలుగురు నిందితులను గాంధారి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారన్నారు. కంజర్ భట్ గ్యాంగ్ : భిక్నూర్ మండలం అంతంపల్లి, తలమడ్ల గ్రామ శివార్లలో రాబరీ, దొంగతనాలకు పాల్పడిన కంజర్ భట్ అంతర్రాష్ట్ర దొంగల ముఠాలోని ఐదుగురు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేసి నిందితుల నుంచి సుమారు ?15.45 లక్షల విలువైన దొంగిలించిన ఆస్తి, వాహనాలు మరియు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నమన్నారు. గడ్డపార గ్యాంగ్ : గత 5-6 నెలలుగా తాడ్వాయి, గాంధారి, లింగంపేట్, రాజంపేట్, బాన్సువాడ పరిధిలో ఇళ్లలో దోపిడీ చేసి ప్రజల భద్రతను భంగం చేసిన గడ్డపార గ్యాంగ్ ఐదుగురు సభ్యులను చాకచక్యంగా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అలాగే గే గ్యాంగ్/ సోషల్ మీడియా యాప్‌ల ద్వారా అమాయకులను మోసపూరితంగా బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఐదుగురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేయగా వీరు కామారెడ్డి, సిద్ధిపేట, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో తొమ్మిది నేరాలు చేశారన్నారు. వారి వద్ద రూ. 96,350 నగదు, 6 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. రానున్న 2026 సంవత్సరంలో మరిన్ని ఆర్థిక నేరాలు, ఇతర నేరాలు జరగకుండా తగు జాగ్రత్త చర్యలు చేపడతామని ఎస్పీ రాజేష్ చంద్ర చెప్పారు. సమావేశంలో ఏ ఎస్ పి, అదనపు ఎస్పీ, ఇతర పోలీస్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ వెళ్తేనే బతుకా? మా ఊర్లోనే సామ్రాజ్యం కడతాం!

## పేరుపల్లి సోదరుల స్ఫూర్తిదాయక ప్రస్థానం

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి (నాగిరెడ్డిపేట్)**

చదువు పూర్తి కాగానే యువత ఆలోచనలన్నీ హైదరాబాద్ వంటి మహానగరాల చుట్టూనే తిరుగుతాయి. బతుకుదెరువు కోసం వలస వెళ్లడం నాగిరెడ్డిపేట్ వంటి వెనుకబడిన మండలాల్లో ఒక అనివార్యమైన ఆచారంగా మారింది. కానీ, ఆ మూస ధోరణిని సవాల్ చేస్తూ.. "పుట్టిన గడ్డపైనే గెలిచి చూపిస్తాం" అని నడుం బిగించారు కన్నారెడ్డి గ్రామానికి చెందిన అన్నదమ్ములు పేరుపల్లి రాజేష్ కుమార్, శివకృష్ణ.పట్టుదలకు పట్టాభిషేకం రాజేష్, శివకృష్ణలు ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యను పూర్తి చేశారు. డిగ్రీ పట్టా చేతిలో ఉన్నా, పరాయి చోట ఉద్యోగం కోసం పాకులాడకుండా.. తమ సొంత గ్రామం కన్నారెడ్డి గేటు వద్దే స్వయం ఉపాధి బాట పట్టారు. అక్కడ ఒక హొటల్‌ను ఏర్పాటు చేసి, కష్టాన్నే పెట్టుబడిగా మలిచి వ్యాపారంలో అద్భుతాలు సృష్టిస్తున్నారు.వలసలకు చెక్.. పది మందికి పని! సాధారణంగా గ్రామాల నుంచి యువత పని కోసం పట్టణాలకు వెళ్తారు. కానీ, ఈ సోదరులు తమ హోటల్ ద్వారా పదిమంది స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తూ యజమానులుగా ఎదిగారు. వెనుకబడిన ప్రాంతం అని నిందలు వేయడం కంటే, ఉన్న వనరులతోనే ఎలా ఎదగవచ్చో వీరు ఆచరణలో చూపిస్తున్నారు. వీరి హొటల్ ఇప్పుడు నాణ్యతకు, రుచికి మారుపేరుగా నిలుస్తూ దినదినాభివృద్ధి చెందుతోంది.యువతకు మేలుకొలుపుఉద్యోగాలు లేవని నిరాశ చెందే యువతకు రాజేష్, శివకృష్ణల విజయం ఒక దిక్సూచి. "అవకాశం రానప్పుడు ఆ అవకాశం మనమే సృష్టించుకోవాలి" అనే సూత్రాన్ని నమ్మిన ఈ అన్నదమ్ములు, ఇప్పుడు మండలంలోనే అత్యంత ఆదర్శ ప్రాయమైన యువ వ్యాపారవేత్తలుగా గుర్తింపు పొందారు.

**- మొండి ధైర్యం:**

వలస వెళ్లే సంస్కృతికి స్వస్తి పలికి సొంత ఊర్లోనే వ్యాపారం. - డిగ్రీ విజేతలు: ఉన్నత విద్యను కేవలం ఉద్యోగం కోసమే కాకుండా, వ్యాపార నైపుణ్యంగా మలిచిన



తీరు.

-ఉపాధి ప్రదాతలు: పదిమందికి ఉపాధి కల్పిస్తూ సామాజిక బాధ్యతలో అగ్రస్థానం.

-ఆదర్శం: వ్యాపారంలో తిరుగులేని ప్రగతి సాధిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. వీరికి ప్రముఖ వ్యాపారవేత్త ప్రముఖ సేవా తత్పరులు పేరుపల్లి సాయిబాబా ప్రతి అంశంలో సహాయ సహకారాలు అందిస్తున్నారు.స్ఫూర్తినిస్తున్న అన్నదమ్ముల అంశాలు "పట్టణాల వైపు పరుగులు తీసే యువతకు కన్నారెడ్డి గేటు సాక్షిగా ఈ అన్నదమ్ములు పంపుతున్న సందేశం ఒక్కటే.. నీలో సంకల్పం ఉంటే, నీ గడ్డపైనే నువ్వు రాజుగా బతకవచ్చు!" బిబిపేరుపల్లి బ్రదర్స్.

# సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 24 :**

అంతర్గాం మండలం గోలివాడలోని ప్రసిద్ధ సమ్మక్క%-%సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కోటి రూపాయల వ్యయంతో సోమవారం కొబ్బరికాయ కొట్టి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జరుగుతున్న పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. ప్రజల విశ్వాసాలు, సంప్రదాయాలకు అనుగుణంగా నాణ్యమైన నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గద్దెల పరిసర ప్రాంతాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, నిర్వహణ అంశాలను పరిశీలించి, భవిష్యత్‌లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమ్మక్క%-%సారలమ్మ జాతరను దృష్టిలో ఉంచుకుని పనులు వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారక్క జాతర కమిటీ చైర్మన్ గిట్ల శంకర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.




# నూతన పంచాయతీ సర్పంచులు మీరు మీ పెద్ద బాధ్యతలు నిర్వర్తించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

గ్రామాన్ని పునర్నిర్మించే బృహత్తర బాధ్యతను గ్రామ ప్రజలు కొత్త సర్పంచ్‌లకు ఇచ్చారు. ఇది చాలా గురుతరమైన కర్తవ్యం. సర్పంచ్ ఈ కర్తవ్యానికి తనకున్న అధికారాలకు తోడుగా సంకల్ప బలాన్ని జోడిస్తే గ్రామ స్వరాజ్యం కలలు నెరవేరుతాయి.ఏ పనికైనా అధికారాలు మాత్రమే ఉంటే సరిపోవు. దాంతో పాటుగా ప్రజలందర్నీ ఐక్యం చేసి నడిపించే నాయకత్వం ఎంతో అవసరం. సర్పంచ్‌లు గ్రామానికి ఆమోదయోగ్యమైన పనులు చేస్తూనే ప్రభుత్వం చేసే మంచి పనులకు కూడా అండదండగా నిలబడాలి. గెలిచిన సర్పంచ్‌లలో అధికారపక్షం, ప్రతిపక్షం అన్న తేడాల్లేకుండా ప్రభుత్వం కూడా పెద్దమనసుతో గ్రామాభివృద్ధికి సంపూర్ణంగా సహకరించాలి.తెలంగాణ రాష్ట్రంలో 12,719 గ్రామరాజ్యాలను తీర్చిదిద్దే బాధ్యత గ్రామసర్పంచ్‌లకు వచ్చింది. కొత్త సర్పంచ్‌లు గ్రామరాజ్యాలను ఎట్లా పాలిస్తారో, గ్రామాల పునర్నిర్మాణంలో ఏ రకమైన పాత్ర పోషిస్తారోనని కోట్లాది మంది ఎదురుచూస్తున్నారు. కొత్తగా వచ్చినవారు చేసే కృషితో గ్రామాల అభివృద్ధి ఆధారపడి ఉంటుంది. గ్రామరాజ్యాల అభివృద్ధి దేశాభివృద్ధికి ముడిపడి ఉంది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధులు సరిపోతున్నాయా? అసలు గ్రామానికి నిధులను ఏ మేరకు కేటాయిస్తున్నారన్న విషయం కీలకమైనది. తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత గ్రామాల పునర్నిర్మాణం వేగవంతంగా జరుగుతూ ఉంది. ఈ పనిని మరింత ముందుకు తీసుకుపోయే బాధ్యతను సర్పంచ్ తమ భుజస్కందాలపై వేసుకోవాలి.ఊరిని తీర్చిదిద్దుకునేటప్పుడు ఐదేండ్లలో చేయవలసిన పనులు దానికి సంబంధించిన ప్రణాళికలను ఏ గ్రామానికి ఆ గ్రామం రూపొందించుకోవాలి. గ్రామ సమావేశాలలో అందరి అభిప్రాయాలు తీసుకుని ప్రణాళిక రచించుకోవాలి. గ్రామ సభ ఇచ్చిన అభిప్రాయలను, సలహాలను, సూచనలను గ్రామపంచాయితీ సమావేశాల్లో సావధానంగా చర్చించుకుని అడుగులు వేయాలి. కొన్ని ఆర్థిక అంశాలతో ముడిపడి ఉండవచ్చును. ఆర్థిక అంశాలు కానివీ ఉంటాయి. ఆర్థిక అంశాల విషయంలో ప్రభుత్వాల నుంచి వచ్చేవి ఏ మేరకు సరిపోతాయి? మిగిలిన నిధుల లేమిని ఏ విధంగా సమకూర్చుకోవాలో మార్గాలను వెతుక్కోవాలి. గ్రామ పరిసరాలు ఆనుకొని ఏవైనా పరిశ్రమలు ఉంటే వాటి సాయాన్ని తీసుకోవచ్చును. సొంత ఊళ్ళపై ప్రేమ ఉన్నవాళ్ళ దాతృత్వాన్ని తట్టిలేపితే కొన్ని నిధులు వస్తాయి? ముందుగా ఆ ఊరు నుంచి ఎదిగివచ్చిన దేశ విదేశాలలో ఉన్నవారు ఆ ఊరు నుంచి వచ్చినవారు ఏ ఏ రంగాల్లో ఉన్నారో వారందరి పేర్లను రికార్డు చేయాలి. ఇందుకు గ్రామ కార్యదర్శి ఊర్లో చదువుకున్న యువత సాయం తీసుకోవచ్చును. కొత్తగా ఎన్నికైన పాలకవర్గాలు తమ ఊరు నుంచి బైటకు వెళ్లి స్థిరపడ్డ వారితో ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసుకుని వాళ్ల సలహాలు, సూచనలే గాకుండా ఆర్థిక సాయాలు కూడా పొందే అవకాశం ఉంటుంది.నేటికినీ కులవృత్తులపై ఆధారపడి జీవించేవాళ్లు లక్షలాది మంది ఉన్నారు. గ్రామస్థాయిలో నేటి సమాజ అవసరాలకు అవసరమైన పనిముట్లను చేసేవారి వృత్తులను ఆధునీకరించే పని పల్లెలు పునాదిగా జరగాలి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానానికి వృత్తికళల నైపుణ్యాన్ని బోధిస్తే అవి మంచి ఫలితాలను పొందవచ్చు. గ్రామీణ పరిశ్రమలకు చేతివృత్తుల సమూహాలకు ప్రధానంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందినవారిని నిలబెట్టే పనిని చేపట్టాలి. కింది కులాల వారికి సాయం చేస్తూ వారిని సొంతకాళ్లపై నిలిపేందుకు కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు అనేక పథకాలను తెచ్చాయి. అనేక రాయితీలను ఇస్తాయి. వాటిపై గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామశాఖ కార్యదర్శి లోతుగా అధ్యయనం చేయాలి. జిల్లా పరిశ్రమల అధికారుల దగ్గరకు వెళ్లి తమ గ్రామ స్థితిగతులు, గ్రామంలో ఉన్న మానవ వనరులు తెలియజేసి గ్రామాభివృద్ధి ప్రాజెక్టులను తెప్పించే కృషి చేస్తే గ్రామాలకు ఆధునికత సమకూరుతుంది.గ్రామంలో పార్టీల మధ్య, గుంపుల మధ్య, వర్గాల మధ్య ఉండే వైరుధ్యాలను సున్నితంగా జయించాలి. తాను సర్పంచ్‌గా ప్రమాణస్వీకారం చేసిన దగ్గర్నుంచి ఊరంతటినీ ఒకే దృష్టితో చూడాలి. తన ఊర్లో పంటలు, చెరువుల నుంచి వచ్చే జలసంపద పలు రాయితీలకు సంబంధించిన పనుల ద్వారా గ్రామ ఆదాయాన్ని పెంచడంపై దృష్టి పెట్టాలి. ఊర్లో నీటి సంరక్షణ, వన సంరక్షణలో అందరినీ భాగస్వాములను చెయ్యాలి. రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన అన్ని పథకాల పనితీరు సక్రమంగా అమలు జరిగే విధంగా చూసే కార్యక్షేత్రంగా గ్రామాన్ని తీర్చిదిద్దాలి. గుడి, బడి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, పశువుల ఆసుపత్రి సంరక్షణలు చూడాలి. గ్రామానికి సంబంధించిన అన్ని పనులను ఊరంతటి కళ్ళు చేసుకుని చూడాలి. గ్రామాన్ని గంజాయి నుంచి అన్ని విషసంస్కృతుల కాటు నుంచి సంరక్షించాలి. గ్రామాభివృద్ధిలో మహిళల, యువకుల పాత్రను పెంచాలి. అసాంఘిక శక్తులను ఎండగట్టాలి. ప్రజాస్వామ్య సంస్కృతిని పెంచి పోషించే కేంద్రంగా గ్రామాన్ని తీర్చిదిద్దుకోవాలి..

# లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినచో బీసీ పెనిమిటి ఆక్ట్ ప్రకారం కఠినమైన చర్యలు

**- డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విద్య**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా వైద్యాధికారి కార్యాలయము లో జిల్లాస్థాయి అడ్వైజరి పిసిపి ఎండిటి సమావేశమ డిఎం అండ్ హెచ్ ఓ ఛాంబర్ లో నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో డాక్టర్ విద్య మాట్లాడుతూ ప్రతినెల స్కానింగ్ సెంటర్లను పిఓ మరియు డిప్యూటీ డిఎం హెచ్ ఓ అధికారులు తప్పనిసరిగా సందర్శించి వారి వారి స్కానింగ్ సెంటర్లలో పామ్ ఎఫ్ లను మరియు రిజిస్టర్స్ ను తనిఖీ చేస్తూ వారికి తగిన సూచనలు చేయవలసిందిగా కోరడమైనది అదేవిధంగా పిసిపిని టాక్ ను అతిక్రమిస్తే షోకాజ్ నోటీసులను జారీ చేయవలసిందిగా ఆదేశించడం అయినది మరియు జిల్లా అంతట పాఠశాలలో కళాశాలలో మరియు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సమావేశాలలో భేటీ బచావో బేటి పడావో అనే అంశంపై అవగాహన కల్పించవలసిందిగా ఆదేశించడమైనది.ఈ సమావేశంలో నాలుగు స్కానింగ్ సెంటర్ల పర్మిషన్ గురించి చర్చించి పర్మిషన్ కొరకు డిస్ట్రిక్ట్ అప్రోప్రైట్ అథారిటీ అథారిటీ కమిటీకి అప్రూవల్ కొరకు పంపించవలసిందిగా ఆదేశించడం అయినది మరియు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినచో బీసీ పెనిమిటి ఆక్ట్ ప్రకారము కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడమైనది అవసరమైనచో ఆ స్కానింగ్ సెంటర్ను సీజ్ చేయడం కూడా చేయడం కూడా జరుగుతుంది.ఈ కార్యక్రమంలో పిఓ డాక్టర్,హేమీమా గైనకాలజిస్ట్ డాక్టర్ దివ్య డాక్టర్ శిరీష ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీధర్ సఖి కోఆర్డినేటర్ కవిత డెమో వేణుగోపాల్ స్టాటిస్టికల్ ఆఫీసర్ శ్రీధర్ హెచ్ ఓ చలపతి మరియు జూనియర్ అసిస్టెంట్ యాదగిరి పాల్గొన్నారు.



# తెలంగాణ వ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ కోర్సులకు ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:(హైదరాబాద్ )**

భారతదేశం మరియు విదేశాలలో పెరుగుతున్న డిమాండ్‌ను ఎదుర్కొంటున్న సైబర్ సెక్యూరిటీ మరియు ఎథికల్ హ్యాకింగ్ కోర్సులలో ఆన్‌లైన్ శిక్షణ కోసం నేషనల్ అకాడమీ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ తెలంగాణ వ్యాప్తంగా అర్హులైన అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానించింది.ఇంటర్మీడియట్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్, పాలిటెక్నిక్ డిప్లొమా మరియు ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌లలో ఉత్తీర్ణులైన లేదా చదువుతున్న అభ్యర్థులకు ఈ కోర్సులు తెరిచి ఉన్నాయి. సాఫ్ట్‌వేర్, ఐటీ, బ్యాంకింగ్, ఫైనాన్స్, హెల్త్‌కేర్, డిఫెన్స్, పోలీస్ డిపార్ట్‌మెంట్, రిటైల్, ఈ-కామర్స్ మరియు విద్య వంటి రంగాల నుండి పనిచేసే నిపుణులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఎన్ ఎ సి ఎస్ సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్, డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ ఎథికల్ హ్యాకింగ్, పీజీ డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ ఎథికల్ హ్యాకింగ్ మరియు మాస్టర్ ప్రోగ్రామ్ ఇన్ సైబర్ సెక్యూరిటీ ఎథికల్ హ్యాకింగ్ వంటి కోర్సులను అందిస్తోంది. శిక్షణ వ్యవధి ఐదు నుండి పది నెలల వరకు ఉంటుంది. అకాడమీ ప్రకారం, కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉన్న సంస్థ కింద సర్టిఫికెట్లు ప్రదానం చేయబడతాయి. శిక్షణ పొందిన అభ్యర్థులకు భారతదేశం మరియు విదేశాలలో సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్, ఇన్ఫర్మేషన్ అనలిస్ట్, పెనెట్రేషన్ టెస్టర్, సెక్యూరిటీ ఆర్కిటెక్ట్, ఐటీ సెక్యూరిటీ



ఇంజనీర్, సెక్యూరిటీ సిస్టమ్స్ అడ్మినిస్ట్రేటర్ మరియు ట్రైనర్ వంటి వివిధ రంగాలలో విస్తృత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ఆసక్తిగల అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు లేదా 7893141797 నంబర్‌ను సంప్రదించవచ్చు.నేషనల్ అకాడమీ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ డైరెక్టర్ విమల రెడ్డి మాట్లాడుతూ.. యువత మరియు పని చేసే నిపుణులను పరిశ్రమకు సంబంధించిన సైబర్ భద్రతా నైపుణ్యాలతో సన్నద్ధం చేయడమే ఈ చొరవ లక్ష్యం అని అన్నారు.

# ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ లో ఉచితంగా స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిరుద్యోగులకు ఉపయోగకరమైనటువంటి ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ లో ఉచితంగా స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ను ప్రారంభించినట్లు చెప్పారు. దేశంలో నిరుద్యోగ సమస్య పెరుగుతుందని, తగినంత చదువు, నైపుణ్యం లేక చాలామంది ఉద్యోగం పొందలేకపోతున్నారని తెలిపారు. అలాంటి వారి కోసం రెసిడెన్షియల్ ఒకేషనల్ స్కిల్ లో శిక్షణ ఇవ్వడానికి ఈ కేంద్రాలను ప్రారంభించినట్లు చెప్పారు. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయసు ఉన్న యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని సూచించారు. ఈ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా 60 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ ఫౌండేషన్ లో విద్యార్థులకు ప్రత్యేక వసతి సౌకర్యంతో పాటు శిక్షణ సమయంలో భోజనం సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ అనంతరం గుర్తింపు పొందిన సర్టిఫికెట్ జారీ చేయడమే కాకుండా ఉద్యోగం ఇప్పించుటలో మద్దతు తెలపడం జరుగుతుందని పేర్కొన్నారు.



# పదవి అంటే అలంకారం కాదు.. ప్రజల కోసం చేసే పోరాటం!

## రోడ్లపై నడుం బిగించిన చినూరు సర్పంచ్ మురళి గౌడ్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

పదవి అనేది కేవలం హోదా మాత్రమే కాదు, అది ప్రజలకు సేవ చేసే ఒక గొప్ప బాధ్యత అని చినూరు గ్రామ సర్పంచ్ మురళి గౌడ్ మరోసారి నిరూపించారు. గ్రామ అభివృద్ధి కోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లిన ఆయన, రహదారుల నిర్వహణ పనుల్లో స్వయంగా పాల్గొంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.ముమ్మరంగా క్లీనింగ్ పనులు - విశాలమైన బాటలు చినూరు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా పిచ్చి చెట్లు, పొదలు దట్టంగా పెరిగి వాహనదారులకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయి. దీని వల్ల మార్గం ఇరుకుగా మారి ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో, సర్పంచ్ మురళి గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. రహదారికి ఇరువైపులా ఉన్న పొదలను తొలగించి, రోడ్డును పూర్తిగా క్లీన్ చేయించారు. ఈ పనుల వల్ల రహదారి విశాలంగా మారి, గ్రామస్తులకు సురక్షితమైన ప్రయాణం అందుబాటులోకి వచ్చింది.హంగూ ఆర్భాటాలకు తావులేదు: మురళి గౌడ్ఈ సందర్భంగా సర్పంచ్ మురళి గౌడ్ మాట్లాడుతూ.. తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. "ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయను. నేను అనవసరమైన హంగూ ఆర్భాటాలకు, అంగుహార బాటలకు వెళ్లను. ప్రజలిచ్చిన ఈ అవకాశాన్ని గ్రామాభివృద్ధి కోసం అద్భుతంగా వినియోగించుకుంటాను. అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ, వారి సంక్షేమం కోసమే పని చేస్తాను."౧ ు మురళి గౌడ్, చినూరుసర్పంచ్



ప్రజా ప్రతినిధులకు ఆదర్శం సాధారణంగా ప్రజాప్రతినిధులు కార్యాలయాలకే పరిమితం అవుతారనే భావనను చెరిపివేస్తూ, మురళి గౌడ్ గారు స్వయంగా క్షేత్రస్థాయిలోకి వచ్చి రహదారులను క్లీన్ చేయించడం చూసి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మాటల కంటే చేతలే ముఖ్యమని నిరూపిస్తున్న ఆయన పనితీరుపై ప్రశంసల జల్లు కురుస్తోంది. "ప్రజల మనిషి.. ప్రగతి సారధి.. చినూరు రహదారుల క్లీనింగ్ పనులతో ప్రజా సేవలో తనదైన ముద్ర వేస్తున్న మురళి గౌడ్!"

## గౌరీ సమేత ఓంకారాలేశ్వరం ఆలయం దర్శించుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

గౌరీ సమేత ఓంకారాలేశ్వరం దర్శించుకున్న కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో జయశంకర్ కాలనీలో గౌరీ సమేత ఓంకారాలేశ్వరం ఆలయమును దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఆలయ కమిటీ జిల్లా అధ్యక్షులకు ఘనంగా స్వాగతం అనంతరం ఏలే మల్లికార్జున్ స్వామి వారి కి పూజలు నిర్వహించడం జరిగింది. ఆలయ కమిటీ ప్రెసిడెంట్ కపిల ప్రభాకర్ అధ్యక్షులు మల్లికార్జున్ సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## రుద్రారంలో విషాద కుటుంబాలకు అండగా మాజీ మున్సిపల్ చైర్మన్ - కుడుముల సత్యనారాయణ

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:**

రుద్రారం గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న విషాద ఘటనలపై మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మానవీయ స్పందన చూపారు. ఉపసర్పంచ్ పెద్ద బోయిన విఠల్ సతీమణి సావిత్రి, అలాగే సాల్మన్ కూతురు అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను బుధవారం ఆయన స్వయంగా పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెబుతూ, ఈ కష్ట సమయంలో తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతోపాటు గ్రామ సర్పంచ్ సాందీప భగవత్ రెడ్డి, ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో– కోఆర్డినేటర్ రాము తదితరులు గ్రామస్తులున్నారు.



## సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

**కొవ్వూరు నీలగిరి వార్త, ప్రతినిధి**

కొవ్వూరు : ప్రజల అవసరాలు దృష్టిలో ఉంచుకుని అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు కొవ్వూరు మండలం ధర్మవరం గ్రామంలో పిఎంజెఎవై పథకంలో రూ. 20 లక్షల నిధులతో మంజూరైన సీసీ రోడ్ కి బుధవారం కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రవాణా మౌలిక సదుపాయాల కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు ఈ కార్యక్రమంలో , సర్పంచ్ నేరేడుమిల్లి నాగమణి తెలుగుదేశం పార్టీ కొవ్వూరు మండల వైస్ ప్రెసిడెంట్ ఏరు బండి వెంకట్రావు కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు బిజెపి కొవ్వూరు మండల అధ్యక్షుడు డేగల సునీత గారపాటి వెంకటకృష్ణ కుందుల మోహన సురేంద్ర జనసేన కొవ్వూరు మండల సంయుక్త కార్యదర్శి కాపకాయల సతీష్ రోహిణి కోమలి సోమలక్ష్మి కూటమి నాయకులు పాల్గొన్నారు.



## క్రైస్తవ సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన వెన్న హనుమాన్ రెడ్డి

**డిసెంబర్ 24 మార్కాపురం**
**నీలగిరి వార్తా ప్రతినిధి**



నియోజకవర్గంలోని క్రైస్తవ సోదర, సోదరీ మణులకు వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వెన్నా హనుమారెడ్డి క్రిస్టమస్ పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రిస్టమస్ పండుగ శాంతి, ప్రేమ, సోదర భావాన్ని బోధించే పర్వదినం అని అన్నారు. ఏసుక్రీస్తు సందేశాలు ప్రతి ఒక్కరి జీవితంలో సద్భావన, మానవత్వాన్ని పెంపొందించాలన్నారు. ప్రజలంతా పరస్పర గౌరవంతో, ఐక్యతతో ముందుకు సాగాలని కోరుకుంటూ, ఈ పండుగ ప్రతి కుటుంబానికి ఆనందం, శాంతి తీసుకురావాలని ఆకాంక్షించారు.

# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఐజి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మహిళలకు బాలికలకు మరింత రక్షణ చేకూర్చే దిశగా గా పోలీస్ శాఖ కృషి చేస్తున్నట్లు ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ పేర్కొన్నారు. వార్షిక తనిఖీల్లో కొవ్వూరు రూరల్ పోలీస్ స్టేషన్ ను బుధవారం ఏలూరు రేంజి ఐజి జి అశోక్ కుమార్ సందర్శించారు ఆయనకు ఎస్పి నరసింహ కిషోర్ తో పాటు డీఎస్పీ దేవకుమార్ ఘన స్వాగతం పలికారు. సీఐ విజయబాబు పుష్పగుచ్ఛం అందజేశారు. సిబ్బంది ప్రత్యేక కవాతు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. స్టేషన్ రికార్డులు కేసులు ఫైలు తనిఖీ చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఐజి అశోక్ కుమార్ మాట్లాడుతూ రానున్న పుష్కరాలు నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. పోలీసు స్టేషన్ పరిధిలో హైవే రోడ్డు ఉందని, దీని కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, వాటి నియంత్రణకు అన్ని నివారణ చర్యలు చేపట్టి, ముందుగానే బ్లాక్ స్పాట్ లను గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సామాజిక మాధ్యమాల్లో హద్దు మీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి అమ్మకాలు, రవాణా పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, నూతన సంవత్సర సెలబ్రేషన్ ఫ్రెండ్లీగా చేసుకోవాలని ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది అని డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని లైసెన్స్ లేకుండా ప్రయాణిస్తే కేసులు నమోదు చేస్తామని



తెలియజేశారు. లారీలకు మెలోడీ హారన్ ఉంటే చర్యలు తీసుకుంటామని త్రీ వీలర్స్ ప్రయాణికులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్రైవేట్ ఏజెన్సీ బస్సులను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నామని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తెలియజేసారు. సబ్ డివిజన్ పరిధిలో సిబ్బంది కొరతను అధిగమించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో మరింత ప్రజలకు రక్షణ కవచం ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. కొవ్వూరు పట్టణ పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కావలసిన నిధులు మంజూరుకు కొవ్వూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కృషి చేస్తున్నారని నిధులు మంజూరు కాగానే నిర్మాణాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ కె విశ్వం ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు గోపాలకృష్ణ కు ఘన నివాళి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి అందరి నోట ఒకటే మాట, గోపాలకృష్ణ లాటి పాత్రికేయులు కనబడరని, అందర్నీ చిరునవ్వుతో పలకరించుతూ తన వృత్తి చేసుకునే వ్యక్తిత్వం గల గోపాలకృష్ణ ఆత్మకు శాంతి కలగాలనిఆకాంక్షించారు. తాళ్లపూడి మండలం లో పలు పత్రికల్లో పని చేస్తూ ఇటీవల ఆకస్మిక మృతి చెందిన నందూరి గోపాలకృష్ణ కు పలువురు అధికారులు, పాత్రికేయులు నివాళులు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి సహకారం తో తాళ్లపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రమోద్, డిప్యూటీ ఎంపీడీఓ వీరన్న అధ్యక్షతన గోపాలకృష్ణ కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఏ.పి.ఓ రమాదేవి రిటైర్డ్ ఎం.ఈ.ఓ సి.ఎచ్. ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి ప్రజలంతా దైవం పట్ల విశ్వాసం తో భక్తి భావం తో మెలగాలని పాస్టర్లు మైకేల్ బ్రౌన్ పేర్కొన్నారు. ఏటా మాదిరిగానే తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో ఆదర్శ యూత్ సభ్యులు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కేకును కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు పాస్టర్లు ఏసుప్రభు బోధనలను తెలియజేశారు పలువురు పాటలు ఆలపించారు . వృద్ధులకు చీరలు పిల్లలకు గిఫ్టు అందజేశారు ఈ క్రిస్మస్ వేడుకల్లో కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తాళ్లపూడి మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సిద్ధా దుర్గరావు, మద్దిపాటి ప్రకాశం రామారావు పెద్దేవం గ్రామ కమిటీ అధ్యక్షులు కోడె శంకరం బోడపాటి గంగరాజు కొప్పాక జవహర్ నామన బుర్రయ్య బూత్ ఇన్చార్జి ముప్పిడి రాజేష్ తిగిరిపల్లి పండు మరియు ఆదర్శ యూత్ సబ్యులు పాస్టర్లు మైకేల్ బ్రౌన్ బాలరాజు భాస్కర్ పాల్గొన్నారు.



## బాలాజీ స్వీట్స్ ప్రారంభోత్సవం ముఖ్య అతిథిగా వెన్న హనుమాన్ రెడ్డి

**మార్కాపురం డిసెంబర్ 24 నీలగిరి వార్తా ప్రతినిధి.**

పట్టణం లోని నూతనంగా ఏర్పాటుచేసిన స్వీట్ హౌస్. కరెంట్ ఆఫీస్ సెంటర్ లోని హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ ప్రక్కన బాలాజీ స్వీట్స్ అండ్ బేకరి నూతన బ్రాంచ్ ప్రారంభించారు. ఈప్రారంభోత్సవ కార్యక్రమంలో వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వెన్నా హనుమారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలాజీ స్వీట్స్ అంటే ఈ ప్రాంతంలో మంచి గుర్తింపు ఉందని అన్నారు. వ్యాపారభివృద్ధి చెందాలని యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఇటువంటి బ్రాంచ్ లను మరెన్నో ఏర్పాటు చేసేలా భగవంతుడు వారిని ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. స్వీట్ హౌస్ యాజమాన్యం మాట్లాడుతూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ నాణ్యమైన మిఠాయిలను వినియోగదారులకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య విజయవంతంగా ముగిసినది.



## శ్రీ విజేతలో క్రిస్మస్ సందడి

**కొవ్వూరు నీలాగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి లోక రక్షకునిగా అవతరించి సర్వలోక ప్రజల పాప పరిహార్థం సిలువ త్యాగం చేసిన ఏసు క్రీస్తు బోధనలు ఆచరనీయం అని శ్రీ విజేత స్కూల్ ప్రధానోపాధ్యాయులు డా ప్రమోద్ తెలిపారు. బుధవారం స్కూల్ లో సెమీ క్రిస్మస్ నిర్వహించారు. క్రిస్మస్ కేక్ ని కట్ చేసి విద్యార్థులకు అందచేశారు. స్కూల్ విద్యార్థులు రంగురంగుల బెలూన్ లు, స్టార్స్, క్రిస్మస్ ట్రీ తో స్కూల్ ఆవరణను అలకరించారు. పాఠశాల ఉపాధ్యాయుడు వర్ధన్ రాజు క్రిస్మస్ సందేశాన్ని విద్యార్థులకు అందించారు. పిల్లలు క్రిస్మస్ పాటలు, బైబిల్ వాక్యాలు చదివి వినిపించారు. క్రిస్మస్ తాత గా విద్యార్థి వర్షిత్ అలరించాడు. టీచర్ సలోమి ప్రత్యేక క్రిస్మస్ గీతాన్ని ఆలపించింది. కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ ఇంచార్జ్ కె కరుణ, చంద్రిక, ఉపాధ్యాయులు వెంకట్, ఆలీ, సాయి, కిరణ్మయి, చంద్రమాలిక పాల్గొన్నారు.



## శ్రీ రాఘవేంద్ర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న కాంతార హీరో రిషబ్ శెట్టి

**మంత్రాలయం డిసెంబర్ 24 (నీలగిరి వార్త)**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై కన్నడ హీరో రిషబ్ శెట్టికుటుంబ సభ్యులతో కలిసి మంత్రాలయంకు విచ్చేశారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మ, శ్రీ రాఘవేంద్ర స్వామి మూలబృందావనంకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. వారికి శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్రతీర్థ స్వామి శాలువ కప్పి ఫల మాంత్రక్షితులు ఇచ్చి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వాదించారు. హీరో రిషబ్ శెట్టి తో సెల్ఫీ ఫోటోలు దిగేందుకు టెంపుల్లో ఉన్న భక్తులు, అభిమానులు భారీగా ఎగబడ్డారు.



## చిలకలడోన గ్రామంలో ఇనాం భూములను కబ్జాకు ప్రయత్నం చేస్తున్న ఓ వ్యక్తి

**మంత్రాలయం డిసెంబర్ 24**
**(నీలగిరి వార్త)**



మంత్రాలయం మండలం చిలకలడోన గ్రామంలో ఒక్క వ్యక్తి సర్వే నంబర్ %ూ% 65 లక్ష్మమ్మ అవ్వ, శ్రీ ఆంజనేయ స్వామి భూములను కబ్జాకు పాల్పడుతున్నారని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ, మండల అధికారులు అక్రమ దారుల దగ్గర ముడుపులు తీసుకోని ఫేక్ మరణ ధ్రువీకరణ పత్రాలను మరియు ఫేక్ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లను పెట్టి అక్రమంగా ఇనాం భూములను కబ్జా కోరుల చేతుల్లో పెడుతున్నారాని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ముడుపులు ఇచ్చి అక్రమంగా పనులు చేసుకొని వారి అబ్బా సంపాదించినా సొమ్ము లాగా ఎగరేసుకు పోతున్నారని, ఇలాంటి వారిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. ఇలాంటి వారిపై ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోని, అలాగే ఇనాం భూములను కాపాడాలని లేకపోతే జిల్లా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు.

# పరిపాలనా సౌలభ్యం కోసం దొనకొండ. కురిచేడు మండలాలు మార్కాపురం జిల్లాలో విలీనం కోరుతున్న సి.పి.ఐ.ఎం

**మార్కాపురం డిసెంబర్ 24 నీలగిరి వార్తా ప్రతినిధి.**

రాష్ట్ర ప్రభుత్వం జిల్లా సరిహద్దు మార్పులు చేస్తూ నవంబర్ 25న మార్కాపురం జిల్లా గా ప్రకటన చేస్తూ విడుదల చేసిన ప్రిలిమినరీ నోటిఫికేషన్ లో దర్శి నియోజక వర్గం లో ఉన్న దొనకొండ,కురిచేడు మండలాలు మార్కాపురానికి అత్యంత చేరువుగా ఉన్న కూడా మార్కాపురం జిల్లాలో చేర్చకపోవటాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి సోమయ్య తప్పు పట్టారు. దర్శి నియోజకవర్గం లోని దొనకొండ,కురిచేడు మండలాలను మార్కాపురం జిల్లాలో కలపాలని కోరుతూ స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి సబ్ కలెక్టర్ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ అధికారి రవీంద్రారెడ్డికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం, ఎర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి, దర్శి నియోజకవర్గాలతో మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తామని ప్రచారం చేసి ప్రజలకు హామీలు ఇచ్చి, మాట తప్పిందని అన్నారు.కూటమి ప్రభుత్వం తమ రాజకీయ ప్రయోజనాల కోసం దర్శి నియోజకవర్గాన్ని మార్కాపురం జిల్లాలో చేర్చలేదని అన్నారు. మార్కాపురం ప్రాంతానికి దర్శి నియోజకవర్గంలోని దొనకొండ, కురిచేడు మండలాలు మార్కాపురం జిల్లా కేంద్రానికి అతి చేరువలో ఉన్నాయని, దొనకొండ, కురిచేడు ప్రజలు నిత్యం మార్కాపురం కేంద్రంగా నిత్యం రాకపోకలు, వ్యాపార సంబంధాలు, విద్య కోసం మార్కాపురం తో రాకపోకలు ఉన్నాయని అన్నారు. రెండు మండలాలకు మార్కాపురం తో అవినాభావ సంబందాలు ఉన్నాయని అన్నారు.దొనకొండ నుంచి మార్కాపురం కు 25 కిలోమీటర్లు మాత్రమేనని, అదే ఒంగోలుకు వెళ్లాలంటే 86 కిలోమీటర్లు దూరం రెండు గంటల పైగా ప్రయాణం పడుతుందని అన్నారు. కురిచేడు నుండి ప్రజలు ఒంగోలుకు వెళ్లాలంటే 90 కిలోమీటర్లు వెళ్లాలని, అదే మార్కాపురం రావాలంటే కేవలం 35 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉన్నదని అన్నారు.రెండు మండలాల ప్రజలు మార్కాపురం ప్రాంతానికి కేవలం గంట సమయంలో



చేరుకుంటారని, అత్యంత సమీపంలో ఉన్న మార్కాపురం జిల్లా కాకుండా సుదూరంగా ఉన్నటువంటి ఒంగోలులో కలపటంతో దొనకొండ, కురిచేడు ప్రాంత ప్రజలు అనేక అవస్థలకు గురవుతారని, పాలన సౌలభ్యం దూరమవుతుందని అన్నారు. జిల్లాల విభజనలో గత ప్రభుత్వం అవలంబించిన విధానాన్ని కూటమి ప్రభుత్వం అదే దారిలో నడుస్తున్నదని, తమ రాజకీయ ప్రయోజనాలకు అనుకూలంగా , ప్రజల అభిప్రాయం, ప్రజల సౌకర్యాలతో సంబంధం లేకుండా ఒంగోలులో కలపటాన్ని వారు వ్యతిరేకించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మాట నిలబెట్టుకొని మార్కాపురం జిల్లాలో దొనకొండ, కురిచేడు మండలాలను మార్కాపురం జిల్లాలో కలపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డీకేఎం రఫీ మండల కార్యదర్శి గుమ్మ బాలనాగయ్య, సిపిఎం నాయకులు పి రూబెన్, జి రాజశేఖర్ రెడ్డి,వై సురేష్ కుమార్,జె నాగయ్య, కట్టా సుబ్బారావు, చెన్నకేశవులు, కే విజయ్ కుమార్, వై జడేజా, కె భాస్కర్, తదితరులు పాల్గొన్నారులి

# శ్రీ వివేకానంద విద్యాపీఠం విద్యార్థి (ఎస్. జి.ఎఫ్ ) కరాటే పోటీలలో మూడో స్థానం సాధించి ఘనవిజయం

**డిసెంబర్ 24 మార్కాపురం నీలగిరి వార్తా ప్రతినిధి.**

ఆరవ తరగతి చదువుతున్న షేక్ జోయ సిద్ధిక్ ఆని విద్యార్థి జాతీయ స్థాయిలో జరిగిన ఎస్ జి ఎఫ్ (స్కూల్ గేమ్స్ పెడరేషన్) లో కరాటె బ్లాక్ బెల్టో తృతీయ బహుమతి సాదించటం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయిలు నగదు బహుమతి ప్రకటించారు . విద్యార్థి యొక్క విఖయానికి వివేకానంద విద్యా పీఠం అధ్యక్షులు పి. సత్యనారాయణ, కార్యధర్శి వై. ప్రసాద్ , కోశాధికారి ఎం. ప్రసాద్ ప్రధానోపాధ్యాయులు ఆర్. మల్లిఖార్జున, ఉపాధ్యాయులు అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. బహుమతి ప్రధానం చేయటం జరిగింది. విద్యార్థిని స్పూర్తిగా తీ సుకోని ప్రతి ఒక్కరు విజయాలు సాధించాలని తెలిపారు.




# నూతన సంవత్సర క్యాలెండర్ ప్రారంభించిన - ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్

**నర్సాపురం డిసెంబర్ 24 నీలగిరి వార్తా ప్రతినిధి**

కాళీపట్నం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ (నెం. 467 ఎఫ్), కాళీపట్నం వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం సంఘం చైర్మన్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సంఘ సభ్యులు, డైరెక్టర్లు పాల్గొనగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మెడిది ప్రభాకర్, తణుకుల నరసింహస్వామి, రేవు వెంకటేశ్వర్లు, రేవు అచ్యుత, రంగిశెట్టి శ్రీను, రాధాకృష్ణ తణుకుల, గుండాబత్తుల పుల్లారావు, అర్జున్ రావు, నాగరాజు, కోటిపల్లి వెంకటేశ్వరరావు, నిప్పులేటి తారక రామారావు, బల్ల హనుమంతు, కుమార్ కె, శ్రీరాములు, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# బాల్యవివాహాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**రాయవరం డిసెంబర్ 24 నీలగిరి వార్తా ప్రతినిధి**

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు బాల్య వివాహాలు లేని సమాజం నిర్మించడానికి 100 రోజుల అవగాహన సదస్సులో భాగంగా బుధ వారం రోజున అనపర్తి న్యాయ సేవాధికార సంఘం పరిగెవేక్షణలో మండల కేంద్ర మైన రాయవరం జూనియర్ కళాశాలలో, లోక్ అదాలత్ పేరా లీగల్ వాలంటీర్ షేక్ శుభాని బిబి ఆధ్వర్యంలో నిర్వహించిన బాల్య వివాహరహిత ఆంధ్రప్రదేశ్ న్యాయ అవగాహన సదస్సు కార్యక్రమం రాయ వరం మండల మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ సౌజన్యంతో బాల్య వివాహాలపై అవగాహన, న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. రాయవరం గ్రామ సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమానికి అనపర్తి బార్ అసోసియేషన్ సెక్రెటరీ టివివి రమణమూర్తి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ తెదేపా సీనియర్ నాయకులు వుండవిల్లి రాంబాబు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...బాల్య వివాహాలు లేని సమాజాన్ని నిర్మించడం మనందరి బాధ్యత అన్నారు. (అవైర్నెస్, సపోర్ట్, హెల్ప్ అండ్ యాక్షన్)-2025 కొత్త కార్యాచరణను రూపొందించిందని తెలిపారు. ఈపథకం ప్రకారం బాల్య వివాహాలను నిరోధించడంలో ఒకే విధమైన, సమర్థత, చట్టబద్ధమైన స్పందనను అందించడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మండల స్థాయిలో ఒక యూనిట్ ను ఏర్పాటు చేసిఈ యూనిట్ ద్వారా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్, పోలీసులు, న్యాయసేవాధికార సంస్థలు కలిసికట్టుగా పని చేస్తాయని తెలిపారు. మనరాజ్యాంగం, లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ సెక్షన్ - 12సి ప్రకారం 18ఏళ్ల లోపు పిల్లలందరికీ వారి ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా ఉచిత న్యాయ సహాయం పొందే హక్కు ఉందన్నారు. బాల్య వివాహ బాధితులకు, వేధింపులకు గురైన పిల్లలకు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా ప్యానెల్ లాయర్స్ ను నియమిస్తామని తెలిపారు. అయినా బాల్యవివాహాలు మహిళలపై వేధింపులు చిన్న పిల్లలపై వేధింపులు జరిగినప్పుడు వెంటనే టోల్ ఫ్రీ నెంబరు 1098కు కాల్ తెలియజేయాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారని పేర్కొన్నారు. అలాగే పిల్లల హక్కుల రక్షణ కోసం చైల్డ్ ఫ్రెండ్లీ వాతావరణంలో న్యాయం జరిగేలా చూడటం మన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో రాయవరం మండలం అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్స్ వి.విష్ణుకుమారి, బి.ఈశ్వరి, జూనియర్ కళాశాల అధ్యాపకులు ఎం రామారావు, అంగన్వాడి కార్యకర్తలు ,ఆశా వర్కర్లు, జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, జూనియర్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.




# ట్రాఫిక్ ఎస్ఐగా మన్మధరావు బాధ్యతలు స్వీకరణ

**విశాఖ/మధురవాడ నీలగిరి వార్తా ప్రతినిధి డిసెంబర్ 24:**

గ్రేటర్ విశాఖ కమీషనరేట్ పరిధి పీఎం పాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా అంపోలు మన్మధరావు బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన విశాఖ సిటీ పరిధిలోని టూ-టౌన్, ఆనం దపురం, గాజువాక పోలీస్ స్టేషన్లలో లా అండ్ ఆర్డర్, క్రైమ్ విభాగాల్లో పనిచేసి మంచి గుర్తింపు పొందారు.ప్రస్తుతం గాజువాక క్రైమ్ విభాగం నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధుర వాడ ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమ స్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. వాహనాల క్రమబద్ధీకరణకు, సాఫీగా ట్రాఫిక్ సాగేందుకు తన వంతు కృషి చేస్తానని మన్మధరావు పేర్కొన్నారు.



# విజ్ఞాన్ లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**రాయవరం డిసెంబర్ 24 నీలగిరి వార్తా ప్రతినిధి**

ఏసుక్రీస్తు పుట్టినరోజుకు గుర్తుగా భక్తిభావంతో కోట్లాదిమంది జరుపుకునే పండుగ క్రిస్మస్ అని డాక్టర్ మల్లిడి అమ్మిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన రాయవరం మండలంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ప్రేమ, శాంతి, త్యాగం వంటి మానవీయ విలువలను విద్యార్థుల్లో నాటే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లిడి అమ్మిరెడ్డి మాట్లాడుతూ.. క్రిస్మస్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాకుండా ప్రేమకు ప్రతీక, శాంతికి సంకేతం, త్యాగానికి గొప్ప ఉదాహరణ అని అన్నారు. యేసుక్రీస్తు బోధనలు మానవ జీవితానికి మార్గదర్శకమని, వాటిని విద్యార్థులు తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ చైర్పర్సన్ డాక్టర్ మల్లిడి.శేషవేణి మాట్లాడుతూ... క్రిస్మస్ పండుగ ద్వారా యేసుక్రీస్తు చూపిన ప్రేమ, త్యాగం, క్షమాభావం మానవాళికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఇలాంటి పండుగలు విద్యార్థుల్లో ఐక్యత, సౌభ్రాతృత్వం, మానవత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.హెడ్‌మిస్ట్రెస్ ఎం. త్రివేణి మాట్లాడుతూ... విద్యతో పాటు మంచి ఆలోచనలు, మంచి నడవడిక విద్యార్థుల సర్వాంగీణ అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పాఠ్యాంశాలతో పాటు నైతిక విలువలు కూడా విద్యార్థులకు అవసరమని ఆమె పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన క్రిస్మస్ గీతాలు, నృత్యాలు, నాటికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్కూల్ ప్రాంగణం క్రిస్మస్ అలంకరణలతో పండుగ శోభను సంతరించుకుంది.



# అండర్ గ్రౌండ్ కేబుల్‌పై పిల్ కొట్టివేసిన హైకోర్టు

**అమరావతి,డిసెంబర్24 నీలగిరి వార్తా ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు కోసం ఖరారు అయిన టెండర్ పై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఆ పిల్‌ను విచారించిన హైకోర్టు కొట్టేసింది. నోటిఫికేషన్ జారీ చేసిన ఏడాది తరువాత అందులోని నిబంధనలను సవాల్ చేయడం ఏమిటని పిటిషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. ఎల్ 1గా నిలిచిన బీఎస్సార్ సంస్థతో పాటు మొత్తం మూడు సంస్థలు బిడ్డింగ్‌లో పాల్గొన్నాయని ధర్మాసనం గుర్తుచేసింది ఎల్ 1గా నిలిచిన బీఎస్సార్ ఇన్‌ఫ్రాటెక్‌కు టెండర్ కేటాయిస్తే తప్పేముందని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వం తరుపున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. పిటిషనర్ తరుపున న్యాయవాది మెట్ల చంద్రశేఖర్ వాదించారు. నచ్చిన వారిని ఎంపిక చేసుకునే విధంగా టెండర్ నోటిఫికేషన్‌లో నిబంధనలు పెట్టారని పిటిషనర్ తరుపు న్యాయవాది మెట్ల చంద్రశేఖర్ పేర్కొన్నారు పిల్ దాఖలు చేసే ముందు పిటిషనర్ కనీసం అధ్యయనం చేయలేదని అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. టెండర్ నిబంధనలపై అభ్యంతరం ఉంటే పాల్గొన్న సంస్థలు కోర్టును ఆశ్రయించాలి కాని, అడ్వకేట్ ముసుగులో పిల్ వేయడానికి వీలులేదని దమ్మాలపాటి వాదించారు.

# ప్రభుత్వ అధికారికి కృతజ్ఞత తెలియజేసిన పెద్దలు

**జగ్గయ్యపేట, డిసెంబర్24 నీలగిరి వార్తా ప్రతినిధి**

మండలంలోని షేర్ మొహమ్మద్ పేట్ క్రాస్ రోడ్,మారుతి నగర్,థర్డ్ లైన్ లో నీవసిస్తున్న గండికోట మోహన్ రావు వారి వీధిలో బాగా చీకటిగా ఉంటుందని అందరు ఇబ్బంది పడుతున్నారని కరెంటు స్తంభం మరియు లైట్ వేయమని దరఖాస్తు పెట్టగా. షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన పంచాయతీ సెక్రెటరీ కంభంపాటి నాగేశ్వరరావు శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆదేశాల మేరకు. మోహన్ రావు పెట్టిన దరఖాస్తును ఎన్ని ఇబ్బందులు వచ్చినా దానికి సంబంధించిన డిపార్ట్ మెంట్ అధికారులతో పంచాయతీ సెక్రెటరీ కంభంపాటి నాగేశ్వరరావు మాట్లాడి దగ్గరుండి కరెంట్ పోల్ , వైరింగ్ మరియు లైట్లు వేయించారు. ఈ సందర్భంగా గండికోట మోహన్ రావు పంచాయతీ సెక్రెటరీ నాగేశ్వరావు కి అభినందనలు తెలియజేస్తూ స్వీట్ బాక్స్ అందించారు. ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ పంచాయతి సెక్రటరీ కంభంపాటి నాగేశ్వరరావు మంచి మానవతావాదని, పని కోసం వెళ్లిన ప్రతి ఒక్కరిని ముసలివారి నుంచి చిన్న పిల్లలు దాకా స్త్రీ పురుష భేదం లేకుండా గౌరవించి మాట్లాడతారని ఏ పనైనా ఓపిగ్గా చేస్తారని తెలియజేశారు, సెక్రెటరీ నాగేశ్వరరావు నేను కేవలం నా డ్యూటీ చేస్తున్న అని అంటూ స్వీట్ బాక్స్ తీసుకోవడానికి వారు ముందుగా నిరాకరించా అని తెలియజేశారు. ఇటువంటి సిన్సియర్ మంచి మనసు ఉన్న గవర్నమెంట్ అధికారి తన గ్రామానికి సెక్రెటరీగా ఉండడం ఎంతో హర్షదాయకమని వ్యక్తపరిచారు.

